ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 151, పేజీలు : 10+6 వెల : 6.50


**తమిళమంత్రి డిస్మిస్ ఉత్తర్వులు పెండింగ్** 5లో

**కేంద్రం 27వ విడత ఎన్నికల బాండ్లు జారీ**



శుక్రవారం ఢిల్లీ మెట్రోలో విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రయాణించిన ప్రధాని మోడీ

## మెట్రోలో ప్రధాని మోడీ

**ఢిల్లీ వర్సిటీ శతాబ్ది వేడుకలకు రైల్లో ప్రయాణించి వెళ్లిన ప్రధాని**

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మెట్రో రైలులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులతో ముచ్చటించి సందడి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ప్రధాని మోడీ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లేందుకు ప్రధాని ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఓ సామాన్యుడిలా ఆయన మిగిలిన ప్రయాణికులతోపాటు మెట్రో రైలులో కూర్చుని ప్రయాణించారు. విద్యార్థులు, తోటి ప్రయాణికులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ప్రధాని మోడీ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. బిజెపి కూడా మోడీ మెట్రో రైలులో ఉన్న ఫోటోలు, విడియోలను ≫2

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు
# భారీ ప్రోత్సాహకాలు



**ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, అగ్రవర్ణ పేద యువతకు ప్రభుత్వం అండ**

**రూ. కోటి వరకు ఇన్సెంటివ్**

**ఎపిఐఐసి భూకేటాయింపులో 16.2% ఎస్టీ, ఎస్సీలకే: సిఎం జగన్**

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంల ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీవర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ క్రమంలోనే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక ఆసక్తి కలిగిన యువతకు ప్రభుత్వం అండగా నిలస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం పరిపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. ఏ అంశంలోనైనా ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఆ దిశలో పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తోందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఏపీఐఐసీ భూకేటాయింపుల్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే దిశలో కార్యాచరణ చేపట్టింది. ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 16.2 శాతం, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 6శాతం కచ్చితంగా భూకేటా యింపు చేయాలని నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రద్దు, విద్యుత్తు చార్జీల్లో రాయితీ, రుణాలపై వడ్డీసబ్సిడీ రద్దుచేస్తామన్నారు. "జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం" పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ పారిశ్రామివేత్తలకు భారీగా ప్రోత్సహకాలు లభించే విధంగా చర్యలు తీసు కుంది. 25శాతం చెల్లింపుపై ఇండిస్ట్రీయల్ పార్కులో 25శాతం చెల్లింపుపై భూములను అప్పగిస్తారు. 75శాతాన్ని 8శాతం నామ మాత్రం వడ్డీతో 8యేళ్ళ కాలంలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం అందజేస్తోంది. ఆ విధంగా నికరపెట్టుబడిలో 45శాతం వరకు, గరిష్టంగా రూ.10లక్షలవరకు రాయితీ ఇస్తారు. మరి కొన్ని ప్రయో జనాలకు కల్పించే బడుగు వికాసం పథాకాన్ని తీర్చిదిద్దాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఎస్సీ,ఎస్టీలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే, ఎలా చేయాలి, ఎవరిని కలవాలి అనే అంశాలపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ పథకం ద్వారా సాధించిన ప్రగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదికను ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోవాలన్నారు. ఎవ్వరికి తీసిపోని విధంగా పారిశ్రామిక వేత్తలుగా, పెద్దపెద్ద ఇండ్రస్టీలను స్దాపించి విజయవంతంగా నిర్వహించాలని మనసారా కోరుతున్నానన్నారు. ఇన్సెంటివ్‌తో పాటు ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడె, ఎక్కడా జరగని విధంగా రూ.కోటీ వరకు ప్రోత్సాహ మొత్తం ఇస్తున్నామన్నారు. ఇంకా ఎస్సీ,ఎస్టీలలో పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా కొత్త,కొత్త కార్యక్రమాలు తీసుకుని వస్తున్నా మన్నారు. ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెల్స్ కుడా ఏర్పాటు, వారిలో నైపుణ్యం పెంచేలా స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమం అమలు చేస్తామన్నారు, నవరత్నాలు ద్వారా పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలందరికి మంచి జర గాలన్నారు. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. వారి జీవితాలు సంపూర్ణంగా మార్చాలి అన్న ఉద్దేశంతో అడుగులు వేయాలన్నారు. పేద ≫2



**చంద్రబాబు నివాస గృహం**

## జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లోని ఉండల్లి కంకట్టపై మాజీ సీఎం చంద్రబాబు నివాసముంటున్న ఇంటిని జప్తు చేయడానికి ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు చెందిన గెస్ట్ హౌస్‌లో చంద్రబాబు నివాసముంటున్నారు. విజయవాడ నుంచి సచివాలయ ప్రాంతానికి సాధారణంగా కీలకమైన వ్యక్తులు ఇతరులు కృష్ణా నది ఒడ్డున కట్టిన కరకట్టమీదుగా వెళ్తుంటారు. ఈ కరకట్టకు పక్కగా వ్యాపారవేత్త లింగమనే రమేష్ గెస్ట్ హౌస్ కట్టుకున్నారు. ఈ గెస్ట్ హౌస్‌కు సంబంధించి పలు వివాదాలున్నాయి. ఈ క్రమంలో ఏపీ సీఐడీ ఈ ఇంటిని ఇన్నర్ రింగ్‌రోడ్డు వ్యవహారాల్లో చంద్రబాబుకు లింగమనేని రమేష్‌కు ఇంటిని ఇచ్చారని ఆరోపించింది. ఈ వ్యవహారంలో టీడీపీ హయాం నాటి మంత్రి పి.నారాయణ బంధువుల పేరిట ఆస్తులు రమేష్ సమకూర్చారని ఆరోపించింది. ఈ విషయంలో సదరు అక్రమ ఆస్తుల జప్తుకు అనుమతిని ఇవ్వాలని సీఐడీ ఏసీబీ కోర్టునులో సీఐబీ పిటిషన్ వేసింది. విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు నడుస్తుండగానే లింగమనేని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈకేసువి చారణకు నిరాకరించింది. దరిమిళా ≫2

## రైతు బజారులో రూ.50కే టమోటా



ప్రభుత్వం చర్యలు 2లో

## మణిపూర్ హింసలో బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ

**పునరావాస శిబిరాలలోని బాలల దురవస్థలను చూసి చలించిన కాంగ్రెస్ అగ్రనేత** 5లో

**రాష్ట్రంలో తిరిగి శాంతియుత పరిస్థితి రప్పించాలని గవర్నర్‌కు వినతి**



## గ్రామ, వార్డు సచివాలయాల వద్ద
# నేటి నుంచి ప్రత్యేక క్యాంప్‌లు

**ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా 1360 క్యాంపుల నిర్వహణ**

**11 సేవలు,ధ్రువీకరణ పత్రాలు అందజేత: సిఎం జగన్**

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న "జగనన్న సురక్ష" కార్యక్ర మం విజయవంతంగా కొనసాగుతుంది. వచ్చే నెల 23వ వరకు ఈ కార్య క్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా పలు సమస్యలను తక్షణ పరిష్క రించడంతో పాటుగా ప్రతి రోజు గ్రామ/వార్డు సచివాలయాల దగ్గర ప్రత్యే కంగా క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపు శనివారం నుంచి అంటే జూలై 1వ తేదీ నుంచి ఈ జరు గుతున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మో హనరెడ్డి వెల్లడించారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు. ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూ డదని నిర్ణయం తీసుకున్నామన్నారు. నాలుగువారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అను సరణగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్ధాయిలో పరిష్క రించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్ర మాన్ని వివరిస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల ఆరీకి వినతులను కూడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్ట్ డెస్కులను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. అలాగే ఆయా డెస్కుల్లో మండల స్ధాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కుడా పొందుపరిచినట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు(కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో భూవివరాలు నమో దులో మార్పులు, చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొను గోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్దాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమంటున్నారు. ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయనుందన్నారు. ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిస్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు ≫2



శుక్రవారం ఫార్మాపరిశ్రమలోని రియాక్టర్లు పేలడంతో ఎగిసి పడుతున్న మంటలు

## ఫార్మా పరిశ్రమలో పేలిన రియాక్టర్లు

**ఇద్దరు మృతి, మరికొందరికి గాయాలు**

**భారీ శబ్దాలు రావడంతో పరుగులు తీసిన జనం**

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు**

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్‌ఇజెడ్‌లోని ఫార్మా పరిశ్రమలో శుక్రవారం రెండు రియాక్టర్లు పేలిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరికొంతమందికి తీవ్ర గాయాలైన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఫార్మా పరిశ్రమలోని రియాక్టర్లు పేలి భారీ శబ్దంతో కూడిన మంటలు వ్యాపించడంతో పరిశ్రమలోని కార్మికులు స్థానికులు భయంతో పరు ≫2



**ఇక 'స్విమ్స్' ఆస్పత్రి**

## మరింత అభివృద్ధి!

**జెఇఒ సదాభార్గవికి స్విమ్స్ఇన్‌ఛార్జి డైరక్టర్‌గా అదనపు బాధ్యతలు**

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో విద్య,వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో తిరుపతిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యసేవలం దిస్తున్న శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ(స్విమ్స్)ను పూర్తిస్థాయిలో మరింత అభివృద్ధి చేసే దిశగాఅడుగులు పడుతున్నాయి. ఇప్పటికే రాయలసీమ జిల్లాలతోబాటు ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాలనుంచి కూడా ≫2



శుక్రవారం టిడిపి కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన కృష్ణాజిల్లా వైఎస్సార్సీ ప్రధానకార్యదర్శి సుభాస్ చంద్రబోస్ తదితరులు. చిత్రంలో మండలి బుద్ధప్రసాద్.

## ఈ ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి

**మద్య నిషేధం అని చెప్పి రూ.లక్ష కోట్ల మద్యం అమ్మిన జగన్: టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు**

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలని, అపుడే ప్రజలకు మంచి జరుగుతుందని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ≫2

## కేన్సర్ రోగులకు ఆధునిక వైద్యసేవలు

**8.23 లక్షల మందికి రూ.1706 కోట్లతో వైద్యచికిత్సలు**

**2030 నాటికి కేన్సర్ సహా అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందించాలనేదే సిఎం జగన్ లక్ష్యం**

**నేషనల్ కేన్సర్ గ్రిడ్ (ఎన్‌సిజీ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటి వార్షిక సమావేశంలో మంత్రి రజనీ**



శుక్రవారం గుంటూరులోని నాట్కో కేన్సర్ కేర్ సెంటర్‌లో ఎన్‌సీజీ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటివార్షిక సమావేశానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి రజనీ

**గుంటూరు, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో క్యాన్సర్ రోగులు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన అత్యాధునిక వైద్య చికిత్సలు పూర్తి ఉచితంగా అందించిన వారిలో భరోసాను, ధైర్యాన్ని కల్పించే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజనీ అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ కేర్ సెంటర్‌లో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ (ఎన్‌సిజీ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటి వార్షికం సందర్భంగా రెండురోజులపాటు జరిగే సమావేశాలను శుక్రవారంమంత్రి రజనీ, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ ఎంఎన్ హరేంద్రప్రసాద్, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, వైద్యవిద్యా డైరెక్టర్ డాక్టర్ ఎస్‌ఎల్‌వీ నరసింహా, హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంతి శెట్టితో కలిసి ప్రారంభించారు. సమావేశంలో మంత్రి రజనీ మాట్లాడుతూ, ఎన్‌సిజీ చాప్టర్‌ప్రారంభించిన ఏడాది పూర్తిఅయ్యిందని, దీని ద్వారా ఏడాది కాలంగా క్యాన్సర్ రోగులకు ఎంతో విలువైన సేవలు అందించామన్నారు. మారుతున్న జీవనశైలి నేపథ్యంలో దురదృష్టవశాత్తూ రోజు రోజుకీ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోందని , భవిష్యత్తులో మానవాళికి క్యాన్సర్ రోగం పెనుసవాలుగా మారనున్నదని అన్నారు. అత్యంత ఖర్చుతో కూడుకున్న క్యాన్సర్ వైద్యాన్ని ప్రజలకు పూర్తి ఉచితంగా ≫2

01-07Pg2exHMNWJQE:Layout 1 7/1/23 12:21 AM Page 1






శుక్రవారం ఢిల్లీ విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# నేటి నుంచి ప్రత్యేక క్యాంప్‌లు

ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారు. రాష్ట్రంలోని 1,6కోట్ల కుటుం బాల వద్దకే అధికారులు వెళ్ళనున్నారు. ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ముందుగా గుర్తింపబడిన పత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికా రులు, 26 మంది ప్రత్యేక అధికారులు పాలొ ్గంటారు. వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు. 2.6లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, 1.6 కోట్లు కుటుంబాలను కలువనున్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు. 75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. వారానికి ఒక రోజు సీఎంవో, చీఫ్ సెక్రటరీల మానిటరింగ్ చేస్తారు. ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నది లేని జగనన్న సురక్ష ద్వారా వెల్లడవుతుందన్నారు. ఆ వెంటనే వారికి సంబంధిత లబ్ది అందుతుందన్నారు. ఏ కారణం చేతనైనా వస్తున్న లబ్ది ఆగిపోయిన అర్హులను గుర్తించి ఆ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతానికిపైగా పరిష్క రించామన్నారు. మిగిలిన సమస్యలు పరిష్కారం కావాల న్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో కచ్చితంగా ప్రతి ఇంటికి వెళ్ళాలన్నారు. ఎక్కడా ఈ విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం ఉండకూడదన్నారు,

# మెట్రోలో ప్రధాని మోడీ

సోషల్ మీడియాలో పోస్టు చేసింది. దీంతో ఆ ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా 1922లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ చట్టం ప్రకారం ఢిల్లీ యూనివర్సిటీని స్థాపించారు. దీన్ని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్‌గా గుర్తించింది. 2022 నాటికి ఈ విశ్వవిద్యాలయానికి వందేళ్లు పూర్తవడంతో గత యేడాది మే 1వ తేదీన శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. యేడాది పాటు జరిగిన ఈ వేడుకలు శుక్రవారంతో ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవాలకు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతో యూనివర్సిటీ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా మోడీ తన ట్విట్టర్ ప్రొఫైల్‌లో తన ప్రయాణ ఫోటోలను కూడా పంచుకున్నారు. యువత తన తోటి ప్రయాణికులుగా ఉన్నందుకు తన ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈవెంట్‌లో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ అనుభవం గురించి చెప్పాడు. డీయూలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ, మెట్రోలో ప్రయాణించిన అనుభవాన్ని పంచుకున్నారు. 'మీరు సహోద్యోగులతో కలిసి ప్రయాణిస్తున్నప్పుడు క్యాంపస్‌కి రావడం మరింత ఆనందంగా ఉంటుంది. ఇద్దరు స్నేహితులు కలిసి సూర్యుని కింద ఉన్న ప్రతిదాని గురించి, ఇజ్రాయెల్ నుంచి చంద్రుని వరకు కబుర్లు చెప్పుకుంటున్నారు. కౌన్సి ఫిల్మ్ దేఖీ? (మీరు ఏ సినిమా చూశారు) ఒటిటి పర్ వో సిరీస్ అచీ హై? (ఇది ఒటిటిలో చూడదగ్గ సిరీస్) వో వాలీ రీల్ దేఖీ యా నహీ దేఖీ? '(ఇన్‌స్టాగ్రామ్ రీల్ ట్రెండ్‌ని మీరు చూశారా) కాబట్టి ఈ రోజు నేను నా యువ స్నేహితులతో చాట్ చేయడానికి ఢిల్లీ మెట్రోను ఆశ్రయించాను' అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

# భారీ ప్రోత్సాహకాలు

లకు అమ్మఒడి పథకం తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా పథకం, ఆరోగ్య, పెన్షన్ల పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రగతి కోసమన్నారు. 30లక్షల ఇళ్ళ స్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజి స్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు. గ్రామ, వార్డు వాలం టీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కుడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు. పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కుడా అప్పులు పాలు కాకపోవడం జరుగుతోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కుడా ఎవ్వరికి మిస్‌కాకుండా, అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలు జరుగుతోందన్నారు. చివరకు నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో, ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ, వార్డు, వాలంటీరుల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. అక్కణున్నించి చేయూత పథకం, ఏ పథకమైనా పేదలు కుడా పారిశ్రామికంగా వారి కాళ్ళమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్ని చేపట్టామన్నారు. అవన్ని కుడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు. ఇందు కోసం మార్కెటింగ్‌లో ఇబ్బందులు పడకూడదని అమూల్‌ను, పీఅండ్‌జీ, రిలయన్స్, హిందుస్థాన్‌లీవరు, ఐటీసీ వంటి పెద్ద. పెద్ద సంస్థలను తీసుకుని వచ్చామన్నారు. చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్, హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయెన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు. ఏటా రూ. 18,750లు చొప్పున మహిళలకు మొత్తంరూ. 75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్ళవారికి ఆర్థిక చేయూ తను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసా మన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచిందన్నారు. ఈ ఎంఎస్ఎంఈ రంగానికి పెండింగ్‌లో వున్న పారిశ్రామిక రాయితీ రూ. 1100 కోట్లు ఇచ్చామన్నారు. ఈ రంగంలోను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యతను అందజేస్తోంది.

# పేలిన రియాక్టర్లు

గులు తీశారు. పెద్దఎత్తున వ్యాపించిన మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక వాహానాల సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఇద్దరు మృతి చెందగా మరికొంతమందికి గాయాలు కావడంతో విశాఖ కెజిహెచ్‌కు సమీప ఆసుపత్రులకు తరలించారు. సుమారు మూడు గంటలకు పైగా మంటలు ఎగిసిపడుతున్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ రెవెన్యూ అధికారులు మంటలను అదుపు చేసేందుకు సమిష్టి కృషి చేశారు. ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, స్థానిక ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు సందర్శించారు. ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి పరిశీలన జరుపుతున్నామని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్సీజెడ్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం ఉదయం అక్కడ సాహితీ ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. దట్టమైన పొగలో చెలరేగుతూ ఆ ప్రాంతంలో చీకట్లో అలుముకున్నాయి. దీంతో కార్మికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. ప్రమాదం జరిగినప్పుడు సుమారు 35 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని ఇందులో 28మంది కార్మికులకు మంటలు వ్యాపించడంతో బయటకు పరుగులు తీశారని అగ్నిప్రమాదంలో ఏడుగురు గాయపడినట్టు అధికారులు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఫార్మా సిటీ కంపెనీలు పెట్టడానికి అనుమతులు లేవని పరవాడ దగ్గర పరిసర ప్రాంతాల్లో ఫార్మాసిటీ పరిశ్రమలకు అనుమతులు ఉన్నాయని ఇక్కడ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని గతంలోనే ప్రమాదం జరిగినప్పుడు నేను అధికారులకు హెచ్చరించానని కానీ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని అధికారులు చర్యలు తీసుకుంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని అన్నారు. చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసేటప్పుడు పొల్యూషన్ జాగ్రత్తలు తీసుకోవాలని కానీ అలా తీసుకోకుండా ఇలా ఏర్పాటు చేయడం వల్లే అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఏడుగురు గాయపడ్డారని అందులో ఇద్దరు మరణించినట్టు సమాచారం. సంఘటన స్థలానికి ఎస్పీ మురళీకృష్ణ, డిఎస్పీ యలమంచిలి సిఐ అచ్యుతాపురం పోలీస్ సిబ్బంది చేరుకొని ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు భువనేశ్వర్‌కు చెందిన రమేష్ రాంబిల్లి మండలం జనగాల పాలానికి చెందిన సత్తిబాబు అప్పారాయుడు పాలెం వాసి నూకి నాయుడు విజయనగరానికి చెందిన తిరుపతి, నక్కపల్లికి చెందిన అప్పారావు, రేటాకకు చెందిన రాజబాబు, అనకాపల్లి జిల్లా కొండకొప్పాక చెందిన పిల్ల సంతోష్‌కుమార్ గాయపడినట్టు అధికారులు తెలియజేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:30/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 825824
2nd Prize Rs.7000/- 35275
3rd Prize Rs.3500/-
21961 23768 28531 42456 45575
47606 56621 73700 87023 98767
4th Prize Rs.200/-
1237 2867 4897 6848 7125 7350 8173
8395 9492 9673
5th Prize Rs.100/-
0118 0795 0961 4309 7503 7515 7825
8493 9503 9805
6th Prize Rs.50/-
0160 1518 2880 5004 6148 7246 8835
0307 1620 3229 5037 6179 7286 9018
0383 1637 3268 5083 6434 7303 9086
0444 1645 3272 5115 6533 7516 9253
0445 1700 3324 5188 6576 7705 9298
0450 1851 3330 5254 6735 7839 9572
0466 2073 3472 5457 6811 7902 9666
0482 2224 3739 5513 6957 7984 9712
0531 2325 3836 5529 7044 8068 9749
0553 2413 4181 5739 7139 8221 9946
0582 2695 4353 5963 7147 8224
0820 2762 4529 6039 7213 8322
1195 2812 4694 6100 7228 8365
1213 2813 4767 6128 7233 8697
1388 2820 4868 6137 7240 8806

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 615556
2nd Prize Rs.7000/- 69861
3rd Prize Rs.3500/-
06817 07643 10879 33823 40061
45025 49049 61909 65029 72228
4th Prize Rs.200/-
0826 1157 1435 3944 4671 8533 8597
8609 8614 9253
5th Prize Rs.100/-
0546 1287 2008 2613 4798 5679 6244
7817 9328 9615
6th Prize Rs.50/-
0160 1565 3057 4767 6210 8207 9116
0168 1734 3142 4809 6257 8211 9133
0180 1761 3771 4969 6264 8224 9151
0401 1835 3864 5086 6269 8238 9176
0448 1921 3979 5111 6345 8271 9390
0553 1958 4101 5167 6666 8493 9497
0555 2132 4241 5205 6803 8494 9571
0674 2163 4321 5227 6892 8598 9632
0842 2231 4337 5242 7309 8628 9670
0965 2241 4418 5765 7515 8662 9965
1220 2344 4456 5939 7918 8668
1231 2478 4486 5950 8029 8710
1280 2945 4515 5963 8073 8716
1408 2978 4711 5995 8138 8780
1474 2998 4737 6109 8198 9040

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:30/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 248749
2nd Prize Rs.7000/- 77585
3rd Prize Rs.3500/-
03181 08070 09993 12220 18070
51529 61197 73334 95022 98765
4th Prize Rs.200/-
0295 0737 2318 2644 3266 4753 7336
7996 9440 9567
5th Prize Rs.100/-
0658 1788 3647 5840 5858 5971 5993
7355 7520 8058
6th Prize Rs.50/-
0064 1251 3131 4310 5883 7134 8743
0230 1273 3259 4326 5910 7149 8784
0236 1278 3477 4594 6006 7274 8787
0354 1373 3493 4615 6100 7326 8801
0465 1392 3566 4772 6202 7707 8834
0625 1551 3813 4996 6207 7711 9192
0713 1651 3835 5260 6252 7744 9331
0771 1892 3919 5375 6330 7891 9602
0838 2388 3987 5426 6496 7898 9700
0876 2481 4104 5474 6530 7946 9909
0991 2664 4118 5560 6803 8047
1031 2859 4201 5574 6894 8523
1186 2863 4214 5594 6967 8572
1212 2868 4247 5653 7106 8684
1232 2877 4260 5776 7126 8738

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 172936
2nd Prize Rs.7000/- 88329
3rd Prize Rs.3500/-
02737 43530 46832 60988 74138
86616 89618 91622 92559 96927
4th Prize Rs.200/-
1118 1617 1808 3184 3456 3890 4499
5340 6782 7458
5th Prize Rs.100/-
0159 0177 0837 2200 2756 3299 4078
6143 6551 8580
6th Prize Rs.50/-
0151 0744 2567 4348 5652 7131 8555
0182 0842 2597 4363 5793 7208 8640
0185 0983 2680 4482 5917 7212 8813
0205 1030 2681 4708 5946 7302 8847
0228 1049 2810 4754 5980 7336 9029
0249 1116 3002 4790 6035 7473 9398
0274 1157 3311 4921 6041 7709 9697
0284 1393 3420 5077 6074 7751 9876
0348 1422 3533 5152 6234 7995 9894
0366 1438 3668 5353 6268 8001 9918
0437 1994 3709 5409 6528 8181
0440 2045 3714 5503 6692 8288
0459 2176 3878 5522 6705 8336
0556 2242 4308 5560 6889 8394
0589 2377 4335 5616 7096 8400

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:30/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 591867
2nd Prize Rs.7000/- 87270
3rd Prize Rs.3500/-
18741 27312 36916 40084 41516
58825 63794 83242 87783 92192
4th Prize Rs.200/-
0594 1256 1295 2921 4784 6185 6394
6686 7549 8859
5th Prize Rs.100/-
0039 3398 3678 6490 6754 6900 7705
7989 8120 9079
6th Prize Rs.50/-
0327 1694 3462 4971 6160 7710 9234
0515 1707 3537 5028 6403 7809 9257
0572 1855 3605 5178 6456 7814 9347
0588 2122 3703 5256 6513 7973 9396
0639 2241 3763 5402 6592 8100 9424
0692 2413 3947 5570 6629 8157 9713
0822 2495 3982 5629 6832 8221 9741
0979 2632 4192 5772 6892 8240 9798
1292 2641 4310 5896 6928 8246 9824
1370 2649 4336 5901 6950 8298 9908
1568 2992 4731 5917 7266 8301
1621 3026 4734 5918 7301 8595
1637 3039 4751 5988 7321 8676
1638 3196 4787 6108 7389 8800
1673 3391 4935 6149 7515 8921

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 457132
2nd Prize Rs.7000/- 60006
3rd Prize Rs.3500/-
05522 16954 41808 43278 43921
46062 67261 72432 78418 87272
4th Prize Rs.200/-
0375 1620 1925 2466 3736 4206 6236
6423 6533 8730
5th Prize Rs.100/-
0854 1432 2673 3382 3535 4349 5542
6119 6742 8542
6th Prize Rs.50/-
0047 1606 2618 4158 5547 7851 8918
0141 1659 2619 4204 5808 8144 9155
0718 1687 2731 4631 5896 8258 9232
0950 1695 2887 4672 6028 8310 9350
1001 1898 2939 4701 6263 8327 9536
1069 1904 2992 4721 6395 8412 9684
1111 2068 3027 4774 6416 8421 9699
1141 2123 3071 4791 6587 8459 9855
1152 2161 3460 4838 6701 8478 9862
1286 2198 3568 4859 6720 8479 9960
1298 2314 3723 4934 6882 8526
1319 2356 3855 5075 7003 8574
1363 2383 3985 5159 7051 8604
1430 2442 4090 5380 7478 8799
1477 2487 4111 5415 7840 8878

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:30/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 189107
2nd Prize Rs.7000/- 95803
3rd Prize Rs.3500/-
08994 20432 29696 39914 49711
55566 60497 66148 77953 98615
4th Prize Rs.200/-
1179 2070 2807 4546 4563 5217 5220
5619 7439 9581
5th Prize Rs.100/-
2277 2369 2831 2952 3612 5017 6481
7915 9293 9986
6th Prize Rs.50/-
0012 1011 3313 5041 6283 7701 9335
0068 1234 3426 5140 6321 7742 9342
0083 1269 3496 5181 6432 7762 9412
0231 1617 3499 5232 6810 7778 9444
0275 1839 3525 5245 6996 8055 9456
0371 1920 3583 5284 7073 8161 9494
0457 2113 3714 5389 7108 8190 9576
0579 2227 4124 5473 7113 8269 9608
0655 2476 4212 5542 7157 8555 9670
0712 2494 4313 5738 7314 8709 9998
0799 2740 4389 5907 7325 8732
0872 2741 4711 5917 7408 8879
0877 2830 4758 6035 7482 8956
0887 3065 4922 6114 7668 9194
0976 3186 5021 6281 7685 9245

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 588558
2nd Prize Rs.7000/- 19465
3rd Prize Rs.3500/-
12070 13094 20095 56084 68608
77852 78528 90067 92902 94559
4th Prize Rs.200/-
0045 1693 3638 3961 3966 4521 4998
5905 6246 9372
5th Prize Rs.100/-
3259 4015 4154 5078 5202 6601 7048
7416 8922 9742
6th Prize Rs.50/-
0026 1394 2973 4927 6310 7301 8871
0041 1423 3083 5175 6414 7329 9164
0088 1608 3203 5330 6445 7377 9183
0445 1655 3297 5443 6448 7579 9335
0556 1934 3362 5449 6534 7652 9474
0558 2120 3729 5463 6544 7750 9546
0644 2175 4052 5519 6600 7817 9594
0646 2204 4106 5688 6758 8007 9785
0768 2212 4129 5781 6763 8178 9807
0837 2474 4341 5807 6785 8239 9850
1106 2625 4471 5956 6907 8304
1117 2634 4609 5981 7071 8386
1148 2909 4683 6048 7102 8440
1234 2929 4874 6167 7178 8521
1340 2964 4880 6227 7185 8662

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:30/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 472802
2nd Prize Rs.7000/- 63610
3rd Prize Rs.3500/-
01687 38066 42300 60678 62196
64282 69605 81831 84980 95280
4th Prize Rs.200/-
0308 1505 2959 3653 4417 4962 5415
5903 8686 8789
5th Prize Rs.100/-
1359 3639 3975 4879 5093 5292 6272
8175 9230 9687
6th Prize Rs.50/-
0081 1843 3191 5317 7138 7743 8886
0083 1970 3235 5353 7170 7807 9011
0258 2045 3293 5398 7238 7812 9084
0557 2078 3306 5426 7248 7838 9115
0661 2202 3435 5475 7295 7958 9194
0905 2302 3645 5564 7320 8012 9284
0969 2345 3657 5859 7323 8025 9364
0984 2600 3824 5951 7340 8028 9609
1232 2671 3874 6032 7383 8141 9834
1260 2855 4107 6160 7477 8188 9978
1317 2862 4170 6350 7490 8405
1350 2934 4493 6398 7538 8546
1409 2935 4628 6559 7550 8547
1669 2946 4683 6594 7604 8573
1761 3080 4836 6709 7721 8754

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 743603
2nd Prize Rs.7000/- 52397
3rd Prize Rs.3500/-
00464 09092 11690 29837 37695
54513 63363 74104 75796 83711
4th Prize Rs.200/-
0609 1137 1273 3174 5420 6623 7597
8625 8986 9152
5th Prize Rs.100/-
0374 0424 1453 4048 4531 6081 6538
6724 7024 8683
6th Prize Rs.50/-
0206 1941 2958 5088 6588 8102 9178
0287 2142 3020 5098 6650 8139 9386
0333 2267 3453 5230 6897 8156 9455
0422 2367 3477 5239 7044 8203 9589
0534 2381 3487 5429 7164 8244 9660
0633 2420 3511 5563 7172 8283 9736
0652 2459 3678 5568 7209 8360 9777
0696 2515 3982 5570 7248 8429 9842
0880 2525 4012 5753 7383 8461 9851
0907 2536 4450 5912 7473 8559 9966
1020 2552 4501 5914 7523 8591
1052 2633 4505 6158 7627 8874
1286 2682 4693 6411 7646 8945
1519 2720 4762 6493 7770 9144
1549 2778 5035 6509 7985 9154

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:30/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 449986
2nd Prize Rs.7000/- 84413
3rd Prize Rs.3500/-
16710 27351 38236 49440 51506
62339 62958 73557 84994 95462
4th Prize Rs.200/-
0039 0815 4390 4419 4942 7655 7973
8635 8639 8697
5th Prize Rs.100/-
0140 1602 2977 3538 6016 6614 7228
7299 8895 9138
6th Prize Rs.50/-
0053 2098 3455 4779 6252 7822 9045
0070 2263 3458 4880 6307 7893 9108
0146 2431 3519 5081 6321 7949 9168
0262 2503 3585 5097 6330 7976 9335
0505 2571 3938 5235 6368 8141 9449
0941 2597 3960 5244 6587 8440 9590
1098 2679 4036 5303 6623 8523 9718
1342 2734 4066 5414 6628 8705 9747
1423 2944 4235 5447 6858 8715 9763
1524 2951 4297 5515 6975 8761 9922
1576 3151 4422 5627 7169 8807
1578 3237 4427 5683 7370 8894
1821 3332 4544 5785 7499 8941
1958 3358 4641 5866 7502 8952
1978 3398 4746 5942 7808 8968

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 859991
2nd Prize Rs.7000/- 26105
3rd Prize Rs.3500/-
15492 26723 37470 48354 48726
59496 61445 72561 83295 94571
4th Prize Rs.200/-
0261 1513 3518 4312 5697 5962 6072
6699 7269 9613
5th Prize Rs.100/-
2389 3704 4097 4953 5198 6880 7380
7412 8386 8443
6th Prize Rs.50/-
0011 1429 2951 4434 5155 6779 8652
0035 1702 2969 4545 5289 6951 8800
0057 1715 3102 4547 5410 7194 8868
0070 1812 3385 4641 5534 7468 8918
0092 1853 3507 4648 5682 7502 9186
0213 1899 3523 4762 5722 7626 9251
0230 1992 3586 4781 5729 7770 9301
0300 2070 3607 4817 5738 7817 9409
0522 2108 3794 4835 5948 7896 9858
0735 2201 3827 4854 6001 8152 9918
0755 2295 3869 4866 6259 8209
0803 2395 3909 4912 6283 8234
0882 2413 4240 4943 6456 8333
1119 2845 4393 5100 6614 8344
1391 2913 4431 5104 6724 8492



గుజరాత్‌లో భారీ వర్షాల కారణంగా జునాగఢ్ ప్రాంతం వరద ముంపునకు గురైన దృశ్యం

# కేన్సర్ రోగులకు ఆధునిక వైద్యసేవలు

అందించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో మెరుగైన క్యాన్సర్ వైద్యసేవలను అందించేందుకు జాతీయస్థాయిలో సమగ్ర క్యాన్సర్ కేంద్రం టాటా మెమోరియల్ సెంటర్ యూనిట్ అయిన హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రితో అవగాహన ఒప్పందం చేసుకోవటం జరిగిం దన్నారు. క్యాన్సర్ రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించే మార్గదర్శకాలు తీసుకువస్తారని ఆశిస్తున్నామన్నారు.. నూతన మార్గదర్శకాల అమలు ద్వారా తక్కువ ఖర్చుతోనే క్యాన్సర్‌కు చికిత్స అందించవచ్చని ఎన్‌సిజీ ప్రతినిదులు తెలుపుతున్నారని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు పూర్తి ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యసేలను అందించేందుకు దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2007లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. సిఎం జగన్ ఈ పథకాన్ని విస్తరించి గతంలో 1059ఉన్న వైద్య చికిత్సలను 3257కు పెంచటం జరిగిందని వీటిలో క్యాన్సర్‌కు సంబంధించి 648 వైద్యచికిత్సలు ఉన్నాయన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.8లక్షలకు క్యాన్సర్ రోగులకు రూ. 600 కోట్లు ఖర్చుతో ఉచితంగా వైద్య చికిత్సలు అందించామన్నారు. రాష్ట్రంలో 2019నుంచి ఇప్పటి వరకు 8.23 లక్షల మంది క్యాన్సర్ రోగులకు దాదాపు రూ. 1706 కోట్లు వైద్య చికిత్సకు ఖర్చుచేయటం జరిగిందన్నారు.. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించటం కోసం రాష్ట్రంలో మొదటి దశలో ఏడు వైద్యకళాశాల ఆసుపత్రుల్లో రూ. 120కోట్లతో అధునాత సాంకేతిక రోగ నిర్ధారణ సాధనాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. రెండో దశలో రాష్ట్రంలోని మిగతా వైద్య కళాశాలల్లో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. రాష్ట్రంలో 2030 నాటికి ప్రైవేటు వైద్యశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ వైద్యశాలల్లో క్యాన్సర్ తోపాటు అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని సిఎం జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ నివారణ మహాయజ్ఞానికి ఎన్‌సిజీ ప్రతినిధులు అందిస్తున్న గొప్ప సేవలు, మద్దతుకు వెలకట్టలేమని అన్నారు. వీటిని కొనసాగిస్తూ ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసు కెళ్తారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గుంటూరు మేయర్‌కావటి మనోహర్‌నాయుడు, నాట్కో వైస్‌ప్రెసిడెంట్ ఎన్. సదాశివరావు, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాజ్యోతి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, వైద్యులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి

కరుడుగట్టిన నేరస్తుడిని నమ్మి సిఎంను చేసి ప్రజలు అంతా మోసపోయారన్నారు.. నేను నా కోసం కాదు, రాష్ట్రం కోసం ఆలోచన చేస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ ఆయన అనుచరులు చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈసందర్భంగా వీరందరికీ చంద్రబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. పోలవరం పూర్తయిఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్నారు. తెలంగాణకు హైదరాబాద్ ఉన్నట్టు మనకు అమరావతి ఉండాలని ప్రయత్నించానని, రాజధాని కోసం భూములు తీసుకున్నామని, నిర్మాణాలు మొదలుపెట్టామని అయితే జగన్ మూడు రాజధానులు అని అమరావతిని ఆపేశారని అన్నారు. విశాఖను ఎంత నాశనం చేశారో మనకు తెలిసిందే అన్నారు. అమరావతి పూర్తయిఉంటే మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కృష్ణాడెల్టాకు నీటి కష్టాలు లేకుండా పట్టిసీమ కట్టానని, పోలవరం కట్టటానికి 5 ఏళ్లు పడుతుందని, ఏడాదిలో పట్టిసీమ పూర్తిచేశానని అన్నారు. నీళ్లు ఇచ్చానని పేర్కొన్నారు. నేను తెచ్చిన పట్టిసీమ నీళ్లు తాగారని, కానీ నన్ను మీరు మర్చి పోయారన్నారు. కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చని ప్రణా ళికలు సిద్ధం చేశామని అన్నారు. ఒక అసమర్థుడు, అవినీతిపరుడు సిఎం అయితే ఏమవుతుందో పోల వరం చూస్తే అర్థమవుతుందన్నారు. పోలవరంలో నిర్మాణ సంస్థలను, అధికారులను మార్చి ప్రాజెక్టుకు నష్టం చేశారని అన్నారు. పోలవరం పోయింది, అమరావతి పోయిందని అన్నారు. అంతేకాకుండా జగన్ ప్రభుత్వం 8 పర్యాయాలు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. ఈ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టి రైతులకు ఉరితాళ్లు వేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంతో బాగుపడిందని ఒకేఒక్కడు, అదే జగన్ అన్నారు. నాడు మద్యపాన నిషేధం అన్నారని, లక్షకోట్ల మదాన్ని అమ్మారని విమర్శించారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ పేమెంట్లు ఎందుకు అనుమతించటంలేదని ప్రశ్నించారు. ఇలాంటి సిఎంను ఓడించటానికి అన్ని వర్గాలు కలిసిరావాలన్నారు. వచ్చేఎన్నికల్లో రాష్ట్రం గెలవాలన్నారు. కార్యక్రమంలో అవనిగడ్డనియోజకవర్గ ఇన్‌చార్జి మండలి బుద్ధప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధి !

పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు, రోగులు పలు రకాల జబ్బులతో ముఖ్యంగా క్యాన్సర్, గుండె జబ్బులువంటి వ్యాధులతో బాధపడుతున్న వాళ్ళు తిరుపతి స్విమ్స్‌లో వైద్యసేవలందుకుంటున్నారు స్విమ్స్ ఆస్పత్రిలో రోజువారీగా అన్ని విభాగాలకు సంబంధించి 1,500వరకు రోగులు ఓపిలు పొందుతున్నారంటే స్విమ్స్‌లో వైద్యసేవలు ఏ పాటివో అర్థమవుతుంది. ఇదిలా ఉండగా 26వరకు వైద్యవిభాగాలు ఉన్నాయి. 97కోట్ల రూపాయలతో కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణం, 7కోట్ల రూపాయలతో సెంట్రలైజ్డ్ వంటశాల, మరో 7.75కోట్ల రూపాయలతో సెంట్రలైజ్ గోడౌన్‌ల నిర్మాణానికి ఆమోదించారు. ఈ పనులన్నీ ఇప్పుడు త్వరలోనే ప్రారంభంకానుండటంతో తాజాగా టిటిడిలో ఆరోగ్యం, విద్యవిభాగాల పనితీరును పర్యవేక్షిస్తున్న జెఇఒ సదాభార్గవికి స్విమ్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం అనుమతితో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆమె పనితీరును, వైద్యసేవలను మెరుగుపరచడంలో చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను గుర్తించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఎవి ధర్మారెడ్డి తాజాగా స్విమ్స్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆమె సారధ్యంలో అభివృద్ధిపనులు వేగం పుంజుకోనున్నాయి. ఇదిలా ఉండగా జెఇఒగా సదాభార్గవికి ఇప్పటికే మూడవసారి పదవీకాలం మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది.

**పనితీరు, సేవానిరతికి అదనపు బాధ్యతలు:** తిరుమల తిరుపతి దేవస్థానంలో తొలి మహిళ జెఇఒగా సదాభార్గవి నియమితులయ్యారు. 2020 మే 20వతేదీ తిరుపతిలో జెఇఒగా ఆమె పూర్తిస్థాయిలో బాధ్యతలు చేపట్టారు. ఆమె తొలిసారిగా ధార్మికసంస్థలో విధులు నిర్వర్తించినా తనదైన శైలిలో క్రిందిస్థాయి అధికారులతో, తనపై అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ విభాగాలపై పట్టుసాధించారు. ముగ్గురు ఇఒల ఆధ్వర్యంలో ఆమె జెఇఒగా విద్య, వైద్య విభాగాల పనితీరును మెరుగ్గా నిర్వహిస్తున్నారు. ఇటీవల టిటిడి విద్యాసంస్థలు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలకు న్యాక్ ఏ గ్రేడ్ తీసుకువచ్చే దిశగా, ఐఎస్ఒ సర్టిఫికెట్ సాధించే దిశగా అధ్యాపకులు, ఆచార్యుల్లో ఉత్తమ పనితీరు ఉండేలా చూశారు.

## జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

విజయవాడ ఏసీబీ కోర్టులోనే సీఐబీ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు లింగమనేని ఇంటిని, మాజీ మంత్రి నారాయణ పేరిట లింగమనేని ద్వారా సంక్రమించాయని అనబడుతున్న ఆస్తుల జప్తుకు సీఐడీకి అనుమతినిచ్చింది.

## రూ.50కే టమోటా

**విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టామాటా ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బజారుల ద్వారా కిలో టామాటా రూ. 50కి అందిస్తుంది. టామాటా(రామమునక్కాయలు)ల ధరలు మార్కెట్లో భారీగా పెరిగాయి. ప్రాంతాన్ని బట్టి కిలో రూ. 80 నుంచి రూ. 135 పెరుగుతున్నాయి. దీంతో దాదాపు ప్రజలు నిత్యావసర కూరగాయగా వాడే టామాటాలను సామాన్యులు కొనలేని పరిస్థితి. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం రైతు బజారుల ద్వారా కిలో టామాటాను రూ50కి అందించేందుకు చర్యలు తీసుకుంది. ఏపీ ప్రభుత్వ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజారుల్లోని ప్రత్యేక కౌంటర్లలో తక్కువ ధరలను టామాటాను అందిస్తుంది. విజయవాడ రైతు బజారులో రాయితీ(సబ్సీడి) ధరపై రూ. 50కి కిలో టామాటాను అందించే కౌంటర్లు ఏర్పాటు చేసారు. వీటిని శుక్రవారం ఏర్పాటు చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని రైతు బజారుల్లో టామాటా సబ్సీడీ దర కౌంటర్లు ప్రారంభించారు. కూరగాయలు ఎక్కువగా పండే ప్రాంతాల్లో అకాల వర్షాలు కురవడంతో పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడింది. నిన్నామొన్నటి దాకా రూ. 50లోపు వున్న టామాటాల ధరలు అమాంతం పెరిగాయి. ప్రస్తుతం చిత్తూరు జిల్లా మదనపల్లిలో టామాటాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ నుంచి ఏపీ మార్కెటింగ్‌శాఖ టామాటాను కొనుగోలు చేసి, రైతు బజారు ద్వారా ప్రజలకు అందిస్తుంది.

## ఈటలకు వై-ప్లస్ భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్30:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తన హత్యకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఆయన సతీమణి జమున ఆరోపణలు చేసిన నేప థ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈటల రాజేందర్‌కు వై-ప్లస్ భద్రత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నుంచి ఈటలకు వై-ప్లస్ కేటగిరీ భద్రత ఉంటుంది. ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ముప్పు ఉన్నట్లు తెలంగాణ ప్రభుత్వం నిర్ధారించిన విషయం తెలిసిందే.

## వారం - వర్జ్యం

**1-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర

త్రయోదశి రా.08-46; అనూరాధ మ.01-08

వర్జ్యం సా.06-35 ల 08-08

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా వుండడం సముచితం. సమస్యలు పరిష్కారం.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. పనివత్తిడి అధికంగా ఉంటుంది.

**కన్య:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా వుంటుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**ధనుస్సు:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** వృత్తి వ్యాపారులకు పోటీ. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి, ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం జగన్, అచ్చుతాపురం ఘటన దురదృష్టకరం..బాధ్యులపై చర్యలు

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త:** అచ్యుతాపురం సెజ్‌లో సాహితీ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శుక్రవారం సాయంత్రం అమర్నాథ్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాహితీ ఫార్మా కంపెనీలో ఉదయం షిఫ్ట్‌లో 35 మంది పనిచేస్తున్నారని కంటైనర్‌లో సాల్వెంట్ లోడ్‌చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగి మంటలు చెలరేగాయని చెప్పారు. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా వీరిలో నలుగురిని కిమ్స్ ఆస్పత్రికి, ఇద్దరిని కేజీహెచ్‌కు, ఒకరిని అచ్చుతాపురం ఆసుపత్రికి తరలించారని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో కాలిన గాయాలకు కేజీహెచ్‌లో మెరుగైన చికిత్స లభిస్తుందందున కిమ్స్‌లోని క్షతగాత్రులనుకే అయన తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారని చెప్పారు. ప్రమాదం జరిగిన తీరుకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నామని బాధ్యులపై కఠిన చర్యలు తీసేకుంటామని చెప్పారు. ఈ ప్రమాదంలో జంగాలపాలెం చెందిన పైలా సత్తిబాబుకు 95శాతం గాయాలు కావడంతో



శుక్రవారం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

అతడు మరణించాడని, విజయనగరం జిల్లాకు చెందిన ఉప్పడ తిరుపతికి ఈ ప్రమాదంలో ఊపిరితిత్తులు దెబ్బతిని చనిపోయాడని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. కాగా భువనేశ్వర్‌కు చెందిన రామేశ్వర్ 70 శాతం, అనకాపల్లి జిల్లా రేబాకకు చెందిన సాగిరెడ్డి రాజాబాబు 60 శాతం, నక్కపల్లికి చెందిన ఎస్. అప్పారావు 55 శాతం గాయాలతో, పంచదారలకు చెందిన సింగంశెట్టి నూకనాయుడు 96 గాయాలతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. జరిగిన ప్రమాదం గురించి ముఖ్యమంత్రికి వివరించగా మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రటించారని ఆయన తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. క్షతగాత్రులకు ఇంకా మెరుగైన వైద్యం కావాల్సి వస్తే ఎక్కడికైనా తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు. జరిగిన ఘటనపై అధికారులతో సమీక్షిస్తున్నామని ఇది ఎవరి నిర్లక్ష్యమని తెలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రమాదకర పరిశ్రమలపై ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తోందని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకంటున్నప్పటికీ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకొవడం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

# ముస్లిం కుటుంబాలపై దాడులు, అక్రమ కేసులు

## మాచర్ల టిడిపినేత అన్వర్‌బాషా అరెస్టుపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్



**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా పాలనలో 50 ముస్లీం కుటుంబాలపై దాడి జరిగిందని, 10 మందిని అన్యాయంగా హతమార్చారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. ముస్లింలపై దాడులు జరుగుతున్నా సిఎం, ప్రభుత్వం స్పందించటంలేదని ఆయన విమర్శించారు. పల్నాడుజిల్లా మాచర్లలో అన్వర్‌బాషా అరెస్టుపై మానవహక్కుల కమిషన్‌కు, మైనారిటీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్ర వారం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నసీర్ మీడియాతో ఆయన మా ట్లాడుతూ, పల్నాడుజిల్లా మాచర్లలో టిడిపి మైనారిటీ నాయకుడు సయ్యద్ అన్వర్ బాషాను బక్రీద్ పండగకు ముందు రోజు అక్రమంగా అరెస్టు చేయటం, పోలీసులే దొంగల్లాగా విద్యుత్ లేకుండా చేసి, బాషాను అదుపులోకి తీసుకోవటం ఎంత వరకు సరైందని అన్నారు. అన్వర్‌బాషా అరెస్టుపై సిఎం నోరువిప్పాల్సిం దేనని డిమాండ్ చేశారు. మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి స్థానిక పోలీసులు తొత్తులుగా మారి గులాంగిరీ చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి చుట్టాలుగా మారి దళితులు,బిసిలు, మైనారిటీలపై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. కారం పూడిలో 20వతేదీన జరిగిన సంఘటనకు అన్వర్‌బాషాను బాధ్యుడిని చేస్తూ పోలీసులు అదుపులోకి తీసుకోవటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అన్వర్‌బాషా ఇటీవల పార్టీలో ఉత్సాహంగా పాల్గొంటూ వాటిని విజయవంతం చేస్తున్నాడనే అక్కసుతోనే ఎమ్మెల్యే పిన్నెల్లి అతన్ని అరెస్టు చేయించారని దుయ్య బట్టారు. సిఎం జగన్ ఫ్యాక్షనిస్టుపాలనను ముస్లింలు అర్ధంచేసుకున్నారని, కేసులు, వేధింపులు,దాడులతో ముస్లింలను భయపెట్టాలని చూస్తే సిఎం ఇంతకింత మూ ల్యంచెల్లించుకుంటారని హెచ్చరిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలు ఒకేతాటిపై ఉండి చంద్రబాబును సిఎంను చేయాలని టిడిపి ప్రభుత్వమే ముస్లింమైనారిటీల మనోభావాలు గౌరవించి, వారికి రక్షణగా నిలుస్తుందని అన్నారు.

# గ్లోబల్ యూనివర్సిటీగా ఏఎన్‌యు రూపాంతరం



## గడిచిన ఐదేళ్లలో 126 ఇంటర్నేషనల్ ర్యాంకులు

## క్యూఎస్ ఐగేజ్ పొందిన తొలి ప్రభుత్వ వర్సిటీగా గుర్తింపు

## ఏఎన్‌యు సేవలు విశ్వవ్యాప్తంచేస్తాం: విసి పి.రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్30, ప్రభాత వార్త:** నాణ్యమైన విద్యను విశ్వవ్యాప్తం చేసేందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సాధిస్తున్న ఇంటర్నేషల్ ర్యాంకులే కొలమానం. గ్రామీణ యూనివర్సిటీ స్థాయి నుంచి దినదినాభివృద్ధి చెందుతూ గ్లోబల్ యూనివర్సిటీ స్థాయిని పొందిన ప్రభుత్వం యూనివర్సిటీగా రూపాంతరం చెందుతుంది. గ్రామీణ విద్యార్థులతో ప్రారంభమైన యూనివర్సిటీ నేడు వందల సంఖ్యలో గ్లోబల్ విద్యార్థులకు పీజీ, పీహెచ్‌డి డిగ్రీలను అందిస్తుంది. గతంలో నాగార్జున యూనివర్సిటీ అంటే ఒక కళాశాలగా మాత్రమే పరిగణించేవారు. కానీ నేడు అదే యూనివర్సిటీలో వందల సంఖ్యలో అనుబంధ కళాశాలలు చేరాయి. ఇక్కడి గ్రామీణ విద్యార్థులను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్యను అందిస్తుంది. ఆధునిక ల్యాబ్‌లు, ఇన్నోవేటివ్ పరిశోధనలు, షార్ ప్రాజెక్టులు, ఇంకుబేషన్ సెంటర్‌లు, విశ్వవ్యాప్తంగా దూరవిద్యసేవలు, అంతర్జాతీయ ప్రమాణాలుగల క్రీడా సౌకర్యాలు, విద్యార్థులకు స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సుమారు 1లక్షకుపైగా బుక్స్, బ్యాక్‌వాల్యూమ్స్, జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్, ఆన్‌లైన్ వాల్యూమ్స్, విద్యార్థులకు 24/7 ఇంటర్నెట్ సేవలు, రీడింగ్‌రూమ్, ఇంటర్నేషనల్ స్టూడెంట్‌కు ప్రత్యేక వసతులు వంటి మౌలిక సదుపాయాలతో ఏఎన్‌యు వేగంగా వృద్ధి సాధిస్తుంది. గడిచిన 5ఏళ్ళలో ఏకంగా 166 ర్యాంకులు సాధించి తన అభివృద్ధిమార్కును చూపింది. ఇందులో ఇంటర్నేషనల్ ర్యాంకులు 126 ఉన్నాయంటే వర్సిటీ వేగవంతమైన అభివృద్ధి ఏవిధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. వరల్డ్ యూనివర్సిటీలకు టైమ్స్ సంస్థ ఇంపాక్ట్ ర్యాంకుల్లోగానీ, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో గానీ, ప్రముఖ మీడియా సంస్థ ఇండియా టుడేలోగానీ, యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా అందించే గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకుల్లోగానీ, వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకుల్లోనూ, గ్లోబల్ స్థాయి ఇంటర్నేషనల్ ర్యాంకుల్లోనూ ఏఎన్‌యు మెరుస్తూనే ఉంది. గడిచిన 3ఏళ్ళలో 52 పేటెంట్ రైట్స్ కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 46 పేటెంట్ పబ్లికేషన్స్ అయ్యాయి. మరో 6గ్రాంట్స్‌లో ఉన్నాయి. అధ్యాపక, ఉద్యోగ, విద్యార్థి సంక్షేమంలోనూ వర్సిటీ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. వారి సమస్యలను శాఖాపరంగా పరిష్కరిస్తూ వారి అభివృద్ధిలో భాగస్వాములను చేసింది. ప్రత్యేక కోర్సులకు నిలయంగా ఏఎన్‌యు మారింది. సమాజ పోకడలకు తగ్గట్లుగా సిలబస్ మార్పులు, ఎన్ఇపి-2020 అమలు, ఉపాధి అందించే ఆకర్షణీయమైన కోర్సులు, ఇంటర్ అర్హతతో సినీ దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, ఫోటోగ్రఫీ, నాటకరంగం, వంటి నిరంతరం ఉపాధి ఉన్న కోర్సులను ఏర్పాటుచేయడం జరిగింది. అలాగే వేగవంతమైన ప్రపంచ మార్పులకు అనుగుణంగా ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డైటా సైన్స్ వంటి ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో డ్యూయల్ డిగ్రీ కోర్సులను ఏర్పాటుచేసింది. తాజాగా యూనివర్సిటీ ఆన్‌లైన్ సేవలను ప్రారంభించి విద్యార్థులు వర్సిటీకి రాకుండానే ఇంటివద్దకు సర్టిఫికెట్‌లు తెప్పించుకునే డోర్ డెలివరీ ఈ-సర్వీసెస్‌కు శ్రీకారం చుట్టింది. యూపిఎస్‌సి, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ప్రారంభించి గ్రామీణ విద్యార్థులను సివిల్స్ వైపు నడిపించే మార్గాలను యూనివర్సిటీలో వేసింది.

**గ్లోబల్‌లీడర్లుగా ఎదగాలి**

ఏఎన్‌యు విద్యార్థులు అన్ని ప్రధాన భాషల్లో ప్రావీణ్యం సాధించి గ్లోబల్ లీడర్‌లుగా ఎదగాలని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆకాంక్షించారు. గ్లోబల్ స్థాయికి తగ్గట్లుగా వర్సిటీ విద్యను ఇందుకు లింగ్విస్టిక్స్, ట్రాన్స్‌లేషన్ స్టడీస్‌ను, కెనడియన్, ఆస్ట్రేలియన్, ఏషియన్, యూరోపియన్ భాషల కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఫారెన్ ప్రొఫెసర్‌లతో రెసిడెన్షియల్ టీచింగ్ ప్రోగ్రామ్, ఫోర్త్‌వరల్డ్ లిటరేచర్‌ను ప్రారంభించింది. ఇక్కడి వసతులు, మౌలిక సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపకుల సలహాలు అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు సహాయపడతాయని పేర్కొన్నారు. వర్సిటీ సాధిస్తున్న ప్రగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత అధికారుల సలహాలు, సూచనలు, సహకారం ఉందన్నారు.



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన టిడిపి నేత డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్

# సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన డాక్టర్ మిద్దే శాంతిరాముడు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో నంద్యాలకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు ఆర్జీఎం విద్యాసంస్థలు, శాంతిరాం హస్పిటల్స్ అధినేత డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్‌లు చేరారు.సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో శాంతిరాముడు, శివరామ్‌లను ముఖ్యమంత్రి జగన్ తమ పార్టీ కండువా కప్పారు.వారిని పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు.నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మందరెడ్డి,వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి,నంద్యాల ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మీడియాతో డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వేగవంతంగా నాలుగేళ్ళ వయస్సులో జరిగిన అభివృద్ధిని గమనిస్తే సీఎం జగన్ ఎంత పట్టుదలగల వ్యక్తినో అర్ధమవుతుందన్నారు.ఎన్నికల వాగ్దానాలను ఎన్నిక ప్రచారం వరకు పరిమితం చేసిన నాయకులను చూసామన్నారు.కానీ జగన్ మాదిరిగా 98శాతం వాగ్దానాలను పూర్తిచేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుం దన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు నడుస్తున్న మహానేత జగన్ అన్నారు.ఆయన అభివృద్ధి కాముకత, నిజాయితీ, చెప్పిన పనిచేసే నిబద్ధతను గమనించి వైకాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు.రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న సీఎం జగన్‌తో కలిసిముందుడగులు వేస్తామన్నారు.సీఎంజగన్ మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలుస్తారన్నారు.తాము ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించి పార్టీలో చేరలేదన్నారు.



# దురుద్దేశంతో అవాస్తవాలు ప్రచారం

## ముఖ్యమంత్రి జగన్ సంక్షేమసారథి: మంత్రి చెల్లుబోయిన

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షనాయకులు అనవసరంగా దురుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్రసమాచార ప్రసారశాఖమంత్రి చెల్లబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి పేదప్రజలకు దేవుడుగా, సత్సంకల్పంతో సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులుతీర్చుకున్నారు. మంత్రి వెంట జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, వెనుకబడిన తరగతులు సంక్షేమసాధికార ఇన్‌ఛార్జి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

# కపిలేశ్వరునికి పవిత్రోత్సవాలు ఆరంభం

**తిరుపతి,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం పవిత్రోత్సవాలు ఆరంభమయ్యాయి. ఉదయం పంచమూర్తులు కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు , విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి , చండికేశ్వరస్వామి వార్లకు పాలు, పెరుగు, తేనె, చందనం,కొబ్బరిజలంతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్రప్రతిష్ఠ చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, కంకణభట్టార్ ఉదయ్ కుమార్ గురుకుల్, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవి కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# గోవిందరాజ ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కవచాధివాసం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం మొదలైన జ్యేష్టాభిషేకాలు(అభిధేయక అభిషేకాలు)లో తొలిరోజు ఉదయం కవచాధివాసం చేపట్టారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవిభూదేవి గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఉదయం శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె,చందనం, పసుపు,కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం వేడుకగా జరిపించారు.అనంతరం కవచాలకు ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి తిరుచ్చిపై ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. కాగా నేడు రెండవరోజు కవచప్రతిష్ఠ జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఎఇఒ రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహనరావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, ధనంజయులు,అర్చకులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా షోడశదిన కిష్కింధకాండ పారాయణదీక్ష ఆరంభం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలోని వసంతమండపంలో 16రోజులు జరిగే షోడశదిన కిష్కింధకాండ పారాయణదీక్ష శుక్రవారం ఉదయం వేడుకగా ప్రారంభమైంది. సీతమ్మజాడను వెదుక్కుంటూ సుగ్రీవుని వద్దకు రాముడు వెళ్ళడం ఆంజనేయుని పరిచయం,రాముడు,సుగ్రీవుడు మైత్రికుదుర్చుకోవడం,వాలిని శిక్షిస్తానని శ్రీరాముడు అభయం ఇవ్వడం తదితర ఘట్టాలను ఈ సర్గల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ఉదయం 8.30 గంటల నుంచి 10గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్షప్రసారమైంది. 'మారుతస్య సమోవేగే గరుడస్య సమోజవే' అనే శ్లోకంలో



మొదటి అక్షరానికి సూచికగా మొదటి రోజు 1నుంచి 5వరకు సర్గలను పండితులు పారాయణం చేశారు. వసంతమండపంలో 16మంది నిష్ణాతులైన పండితులు శ్లోకాలను పారాయణం చేశారు. అదేవిధంగా ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో మరో 16మంది పండితులు హోమాలు, జపాలు, వేదపారాయణం చేశారు.



'అజరామరం మన అమరావతి' సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రబాబు


# అమరావతే ఎప్పటికి చారిత్రక రాజధానిగా నిలిచిపోతుంది: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతే ఎప్పటికైనా చారిత్రక రాజధానిగా నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో రిటైర్డు డీఎస్పీ,ప్రముఖ రచయిత విజయకుమార్ బొప్పన సంకలనం చేసిన 'అజరామరం మన అమరావతి' పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల త్యాగాలకు ధీటుగా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక సర్వోత్తమమైన రాజధాని అమరావతిని ఎంపిక చేసుకుని, అసెంబ్లీ భవనాలను, హైకోర్టు భవనాలు,సచివాలయ భవనాలు, సీడ్‌యాక్సిస్ రోడ్డు దానికి అనుగుణంగా ఇతర రహదారులు నిర్మించుకుంటే ఇప్పుడు ఈ పెద్దమనిషి వచ్చి రాజధానిని ముక్కలు చేస్తానంటే, మనం నోరుమూసుకుని కూర్చోకూడదన్నారు. ఈ ముఖ్యమంత్రి రైతు లు, ప్రజలు ఊసురు తగిలి ఇంటికి పోయే సమయం వచ్చేసిందన్నారు. 'అజరా మరం మన అమరావతి' సంకలనకర్త విజయకుమార్ బొప్పన ఉత్తమ పోలీసు అధికారిగానేగాక, సామాజిక పరిస్థితులపై అవగాహన ఉన్నవారన్నారు.ఆయన రాజకీయాలకతీతంగా సామాజిక పరిస్థితులను గమనించి అమరావతి రాజధాని ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారన్నారు.

అమరావతి ప్రజాభ్యున్నతి అవస రమన్నారు.ఇది రాజకీయ కోణంలో చూడదగని మహానగరంగా అభివృద్ధి చెందాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజ నేయులు, బి.శ్రీనివాస్, కలిమిశ్రీ,శాంతిశ్రీ, బిఎన్ ప్రసాద్, జి.నాగేశ్వర రావు, జిలాని, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ లబ్ధిచేకూర్చాల్సిన బాధ్యత అందరిదీ



## పార్టీశ్రేణులతో విజయసాయిరెడ్డి టెలీకాన్ఫరెన్స్

## పార్టీక్షేత్రస్థాయి నిర్మాణం, 'జగనన్న సురక్ష'పై దిశానిర్దేశం

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఏదైనా చిన్నచిన్న కారణాలతో ఆగిపోయిన వారికి లబ్ధిచేకూర్చాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, వి.విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పార్టీ క్షేత్రస్థాయి నిర్మాణం,జగనన్న సురక్ష కార్యక్రమాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని అన్నారు. జగన్న సురక్ష కార్యక్రమలో భాగంగా జులై 1 నుంచి మండల స్థాయి అధికారులు ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో పార్టీ నాయకులు క్రియాశీలకంగా ఉండటం, అలాగే ఈ శిబిరాల్లో పాల్గొనాలని అన్నారు.. అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి క్యాంపులో పార్టీకి కీలక నేతలు క్రియాశీలకంగా పాల్గొనేలా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు చూడాలని సూచించారు.

ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రజలందరినీ ఈ శిబిరాలకు ఆహ్వానించి సురక్ష కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు.. ప్రధానంగా అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ కార్యక్రమంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న సురక్ష క్యాంపు ప్రారంభానికి ముందు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మీడియా సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని వారికి సూచించారు. ధృవీకరించబడిన మూడో జాబితా గృహసారధులందరూ జగనన్న సురక్షలో చురుగ్గా పాల్గొనేలా ఎమ్మెల్యేలు, కోఆర్డినేటర్లు చూడాలన్నారు. సురక్ష క్యాంపెయినింగ్ సమయంలో పథకాలు లేదా పత్రాలకు సంబంధించి తనకుఎలాటి సమస్యలు లేవని పౌరులు పేర్కొంటే సిఎంతో వారు ప్రశంసలు పంచుకోవటానికి 'థాంక్యూ జగనన్న' అని టైప్ చేసి 90526 90526 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపించేలా చూడాలన్నారు.

**పార్టీ కమిటీల ప్రతిపాదనలను జూలై 3లోగా పంపండి:**

అనుబంధ విభాగాల పటిష్టతతోనే పార్టీ బలోపేతం చేసుకోగలమని విజయసాయిరెడ్డి అన్నారు. వైకాపా అనుబంధ విభాగ కమిటీల ప్రతిపాదనలను జూలై 3వ తేదీలోగా తప్పనిసరిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమర్పించాలని టెలీకాన్ఫరెన్స్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 18జిల్లాలనుంచి కమిటీల జాబితాలను కేంద్ర కార్యాలయానికి సమర్పించారని, మిగిలిన 8 జిల్లాల కమిటీల జాబితాలను సమర్పించాలని కోరారు. అలాగేపార్టీ (నగర కార్పొరేషన్) కమిటీలకు సంబంధించిన ప్రతిపాదనలను కూడ త్వరగా పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.61 నుండి62/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ చిట్ టెండరు నోటీసు తేది: 24.06.2023
విశాఖపట్నం భీమిలి సబ్ డివిజన్ నందు 2 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ.17.00 లక్షలు. టెండరు షెడ్యూల్ లభ్యత: 01.07.2023, ఉ.11గం.నుండి ఇతర వివరాలను ఇ-మార్కెట్‌ప్లేస్ http://www.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్.నెం: 9100120809.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్యం, విశాఖపట్నం.
DIPR.No.10003/CL/Advt/1/1/2022-23 తేదీ:30.06.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
RC. నం. 1538/2021/TO సంక్షిప్త టెండర్ ప్రకటన తేది: 24.06.2023
పనిపేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో మారడగూడ వద్ద సివారు ఎగువ శోభ GP ఎకోటూరిజం ప్రాజెక్టుకు త్రాగునీటి సౌకర్యాల ఏర్పాటు. అంచనా ధర: రూ. 9,11,272/-. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 16.07.2023 మ.1గం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 30.06.2023 ఉ.10.00గం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 16.07.2023 మ.1.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 16.07.2023 మ.3.30గం. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నం. 9440810034.
DIPR.No.10004/CL/Advt/1/1/2022-23 తేదీ: 30.06.2023 సం/-. జిల్లా అటవీశాఖాధికారి, విశాఖపట్నం.

1-7Pg4 :Layout 1 7/1/23 12:18 AM Page 1



వార్త

తక్కువగా మాట్లాడటమే ఎక్కువగా తెలిసిందనడానికి ఆధారం.

-సత్యసాయి బాబా


# మద్యనిషేధం ఎన్నికల నినాదమేనా?

కరోనంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడొకవి. రాజకీయాలకు అతీతంగా మహాత్మాగాంధీని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే.ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నారు. ఆయన ఇచ్చిన సందేశాలను వేదికలపై వల్లిస్తూనే ఉంటారు నేతలు. కానీ మహాత్ముడు జాతికి ఇచ్చిన అమృత సందేశం మద్యనిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఆదాయం ఆశలో పడి మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. మద్య నిషేధం అనేది అధికార పార్టీలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ఒక నినాదంగా ఉపయోగించుకుంటున్నారు. ఇలా మద్యనిషేధంపై ప్రజలను కూడగట్టి ఉద్యమం చేసిన వారు కూడా అధికారంలోకిరాగానే ఏరుదాటాక తెడ్డుతగలేసినట్లుగా వ్యవహారిస్తున్నారు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయాల్లో ఒకటిగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో సంపూర్ణ మద్యనిషేధం విధించడం అనేది సాధ్యం కాదనేది ఆర్థిక నిపుణుల వాదన. అది నిజమే కావొచ్చు. ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను పణంగాపెట్టడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను మనసుపెట్టిచూస్తే ఎంతటి హృదయ విదారక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారో తెలుస్తుంది. దేశంలో అధికశాతం నేరాలు ఈ మద్యంమత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచి వేస్తున్నది. తాగుడుకు బానిసలైన వారు ఆ మత్తులో ఎంతటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారో పరిశీలిస్తే ఆవేదన కాదు ఆందోళన కలుగుతుంది. తాగినమత్తులో మొన్న కన్నతండ్రే రెండేళ్ల కుమారుడిని నేలకేసి కొట్టిచంపాడు. తాగుడుకు డబ్బులివ్వలేదని కట్టుకున్న ఇల్లాలినే మట్టుపెట్టాడు ఒక కిరాతకుడు. ఒకటి, రెండుకాదు. దేశవ్యాప్తంగా ఎన్నో నేరాలకు మద్యం మత్తే కారణమవుతున్నది. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కూడా నిందితులు మద్యంమత్తులో ఉన్నవారే. ఇక ప్రమాదాలకు అంతేలేకుండాపోతున్నది. ఎనభైశాతంపైగా ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం. రోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. యేటా పదిహేను, ఇరవై వేల మందికిపైగా ప్రమాదాల్లో మరణిస్తున్నారు. ఇలా క్షతగాత్రులైనవారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై మంచానికి పరిమితమై జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నారు. ఇక ఆసంగతి అలా ఉంచితే మద్యంవల్ల మామూలు వ్యాధులే కాదు. ఊపిరితిత్తులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది మంది అల్లాడుతున్నారు. మరెందరో అసువులు బాస్తున్నారు. మద్యం అనేది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. మద్యానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే మద్యానికి బానిసలై అనారోగ్యం పాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలో ఆనాడే దీన్ని విజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారు చేసే వారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటే ప్రజల్లో ఒక హేయ భావం కల్పించారు. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు కొంతమేరకు విజయం సాధించారు. తాగుబోతు యువకులకు పెళ్లిళ్లుకావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలి పెట్టక తప్పదనే పరిస్థితులు దాదాపు నెలకొన్నాయనే చెప్పొచ్చు. కానీ 1960లో రాజకీయ జోక్యం పెరగడంతో మద్యం తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆదాయం కోల్పోతుందని కొత్త వాదన లేవదీశారు. అనేక తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తి పలికారు. ఆ తర్వాత కాలక్రమేణ ఎన్నో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూ మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మారిపోయింది. ఎన్నికల ముందు సంపూర్ణ మద్య నిషేధమనో, లేక దశలవారీగా మద్యాన్ని పారద్రోలుతామని హామీలిస్తూ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆ హామీలను విస్మరిస్తున్నారు. సారాను నిషేధించి మద్యం అమ్మకాలకు తెరలేపారు. ఒకదశలో సారాను అడ్డుకోవడం కష్టతరం కావడంతో దాన్ని నియంత్రించేందుకు చీప్ లిక్కర్ ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది, వ్యాపారులకు ఆదాయాన్ని పెంచేది ఈ చీప్ లిక్కరే. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. మద్యంతో చితికిపోతున్న లక్షలాది కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవాలి.



చేతిలో పెద్దకర్ర ఉంచుకో, కాని మృదువుగా మాట్లాడు. అలా చేసినప్పుడు ఎంతదూరమైన వెళ్లగలవు.

జాన్ రస్కిన్



మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించే వారే మంచి మిత్రులు.

హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు

### కొత్త వారికి అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంత మంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామె గెలిచి దేశాన్ని , రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం.ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు. శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్ని స్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు. ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్య్రపోరాటం నడిపి మన వాళ్ల ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్య్ర కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరుపోతుంది.అలాగే దేశంలో,రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే. రాజకీయ నాయకులు ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### పెట్రోల్ బంకుల మోసాలు

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసం చేస్తున్నాయి. పెట్రోల్‌లో నాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపులద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను,ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులో ఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటి చర్యలతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా చేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులనుకూడా కలిగిఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైనపర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవులవలె ముఖ్యమైనదిగా పరిగణించాలి.వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్ సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. సదరు వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్‌సెల్ డిసిజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన దేశంలో నియంత్రణా చర్యలుశూన్యం.సికిల్‌సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018లో కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్‌భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023నాటికి కూడా చేరుకోలేదు.రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలునురాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### పెండింగ్ డిఎలను ప్రకటించాలి

తెలంగాణ రాష్ట్రంలో జులై 2021 నుంచి చెల్లించాల్సిన ఒక విడత కరవు భత్యం 2.73 శాతాన్ని ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదే చివరిసారిగా మంజూరు చేసిన కరవు భత్యం. కానీ ప్రభుత్వం జనవరి 2022లో 2.73శాతం, జులై2022లో 3.64శాతం, జనవరి 2,023లో 3.64 శాతంతో మొత్తం 10.01 శాతం డిఏను మంజూరు చేయాల్సి ఉండగా, పెండింగులో పెట్టారు.కేంద్రం మంజూరు చేసి నెలలు గడుస్తున్నా మూడు డిఏలు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉద్యోగవర్గాలు తీవ్రఆవేదనలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్,జిపిఎఫ్,ఎపిజిఎల్ఐ రుణాలు,రవాణాచార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగాచెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యో గులు అప్పుల పాలైఅవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.పెరిగిన ధరలు కూడా ఇబ్బంది పెడుతున్నాయి.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హైకోర్టు తీర్పుతోనైనా కనువిప్పు కలగాలి!

**భారతదేశంలో పనిచేసే సివిల్ సర్వీసు ఉద్యోగులకు విధిగా రెండు భారతీయ భాషలను మూడేళ్ల కాలవ్యవధిలో నేర్చుకోవాలని నిబంధనలు విధించింది. ఆ నిబంధనల మేరకు బ్రౌన్ తెలుగు నేర్చుకోవడమేకాదు నిఘంటువును కూడా తయారు చేసి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. తాజాగా తెలంగాణ హైకోర్టు తెలుగులో వెలువరించిన తీర్పు తర్వాత అయినా పాలకులకు కనువిప్పు కలగాలి. ఆంగ్లమే కాదు మరోభాష నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు కృషి జరగాలి. అంతేకాని సదస్సులు, ప్రపంచ మహాసభలంటూ కాలం వెళ్లబుచ్చితే చరిత్ర క్షమించదు.**

దామెర్ల సాయిబాబ

కుమారుని గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యంలో, భార్యగుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే రాజకీయ నాయకుల గుణం అధికారంలో తెలుస్తుందంటారు. తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహారిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగురాష్ట్రాల్లోనే తెలుగు భాషకు,జరిగిన, జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్న నేతలు మరొకపక్క తెలుగుభాష నిరాధరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. మొన్న ఆ మధ్య ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషకు గుర్తుంపు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. తెలుగువారిని బెంగాల్‌లో భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ 2020లోనే ప్రకటించారు. ఇలా ప్రకటించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలున్నా తెలుగుభాషకు బెంగాల్‌లో గుర్తింపు ఇవ్వడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. తాజాగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మొట్టమొదటిసారిగా తెలుగు లోనే తీర్పు వెలువరించి చరిత్ర సృష్టించింది. తల్లి ఆస్తిలో వాటాకు సంబంధించి దాఖలైన అప్పీలుపై న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ నగేష్‌లతో కూడిన ధర్మాసనం నలభై నాలుగు పేజీల తీర్పును తెలుగులో వెలువరించింది. స్థానిక భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు తర్జుమా చేయిస్తున్నది. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు తెలుగులో తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం. ఈ యేడాది ఫిబ్రవరిలో కేరళ హైకోర్టు దేశంలోనే మొదటిసారిగా స్థానిక భాష అయిన మలయాళంలో తీర్పు వెలువరించింది. తెలుగు రాష్ట్రాల్లో కింది కోర్టుల్లో ఏదో ఒకటి,రెండు సందర్భాల్లో తప్ప తెలుగులో తీర్పు వెలువరించిన దాఖలాలు లేవు. కక్షిదారులు ప్రజల సౌలభ్యం కోసం తెలుగులో తీర్పును వెలువరించామని, తీర్పు చివరిలో ధర్మాసనం వ్యక్తం చేసింది. ఏదిఏమైనా తీర్పు తెలుగులో వెలువడడంపై భాషాభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా పాలకులు వ్యవహరిస్తున్న తీరుతో తెలుగుభాష ప్రాముఖ్యత,మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాలి. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలి మాట్లాడుతుండగా 2011 నాటికి 8.30 శాతానికి చేరి దేశంలోనే రెండోస్థానాన్ని సుస్థిరం చేసుకున్నది. అప్పట్లో 7.19శాతం ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి తగ్గిపోవడంతో నాలుగోస్థానానికి చేరుకొన్నది.2001లో 6.99 శాతంతో మరాఠీభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగి మూడోస్థానానికి ఎగబాకింది. ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు తగ్గుతున్నదేమోననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగురాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రంఅమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు.అభివృద్ధివైపు పరుగులిడవచ్చు. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్య భాషలను ద్వేషించమని చెప్పడం లేదు. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్నది ఇదే. మమ్మీడాడీ చదువులు ప్రారంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది.ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తంచేసే పరిజ్ఞానంలేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి.

ఒక్క మాట

తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలను విధించారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా తెలుగుకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు.అలాని ఏమీచేయడం లేదని చెప్పడం లేదు. తెలుగుభాషా భివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు. సదస్సులు,సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు.ప్రపంచ తెలుగు మహాసభలను కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇక్కట్లకు గురవుతున్నారో పరిశీలిస్తే అర్థం అవుతుంది. అటు అభివృద్ధివైపు, ఇటు శాంతిభద్రతలపైన ప్రభావం పడుతున్నదంటే ఆశ్చర్యం కలగకతప్పదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు అకాడమీ చేసిన సర్వేలోవిస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ఉమ్మడిరాష్ట్రంలో జరిగే ప్రతి వంద హత్యానేరాల్లో అప్పట్లో కేవలం ఏడెనిమిది శాతంకేసుల్లో శిక్షలుపడేవి. మిగిలిన తొంభై శాతానికిపైగా కేసుల్లో నేరస్తులు శిక్షలనుంచి తప్పించుకుంటున్నారు. అందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (చార్జ్‌షీట్). దాన్ని పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే కారణమనేది వెలుగుచూసింది.ఆ చార్జ్‌షీట్‌లో జరుగు తున్న పొరపాట్లకు కారణాల గూర్చి ఆంధ్రప్రదేశ్ పోలీసుఅకాడమీ అప్పట్లో సర్వే జరిపింది. దాదాపు నాలుగువేల ఐదువందలకు పైగా కిందిస్థాయి పోలీసు ఉద్యోగుల ను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది.రాష్ట్రంలో అప్పట్లో యేటా లక్షాయాభైవేల ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయి. ఆంగ్లభాష అంతగారాని టైపిస్టులతో ఈ అభియోగపత్రాలు తయారు చేయించేవారు.దీంతో కక్షిదారులు చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా,వివరంగా చెప్పలేకపోయేవారు. బాధితులు చెప్తున్న విషయాలను ఆంగ్లంలోకి తర్జుమాచేయడంలో ముఖ్యాంశాలను ప్రస్తావించలేకపోతున్నారు.బాధితులు కూడా చాలావరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పలేదు. ఇక దర్యాప్తుచేస్తున్న పోలీసు అధికారులు ఆధారపడుతున్న టైపిస్టులు కూడా హత్యకేసులకు ఒక నమూనా, అత్యాచారాలకుమరొక నమూనా,దొంగతనాలకు, దోపిడీలకు ఇంకోనమూనా ఇలా ఒక్కోతరహా నేరాలకు ఒక్కోనమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లుమార్చి మరికొన్ని మార్పులతో చార్జ్‌షీట్ తయారు చేసేవారే తప్పకేసులకు సంబంధించిన అన్నివాస్తవాలను పొందుపర్చలేకపోతున్నారు. కోర్టుముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాఉండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నోకేసులు వీగిపోతున్నాయి.ఇప్పుడు కంప్యూటర్లు రావడంతో మరింత సులువైంది.ఇదిఒక్క పోలీసుశాఖకు సంబంధించిన ఉదాహరణమాత్రమే. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ఇక నిత్యంప్రజలతో కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిన జిల్లాకలెక్టర్లు,జిల్లాపోలీసు సూపరింటెండెంట్‌లాంటి కీలకపోస్టుల్లో తెలుగురాని వారితో భర్తీచేయడంకూడా కొత్త ఇబ్బందులు తెచ్చిపెడుతున్నది. ఫిర్యాదుదారులకు ఆంగ్లంరాదు. వారు తమ బాధను ఎలా వ్యక్తంచేస్తారు? తెలుగురాని అధికారులకు ఏం అర్థమవుతుంది? ఎలా పరిష్కరిస్తారు?అందుకే స్థానిక భాషకొంత వరకైనా వచ్చి ఉండాలనే నిబంధనను ఎంతో ఆలోచించి చట్టంలో రూపొందించారు. 1816 ఆగస్టు నాలుగున చార్లెస్‌ఫిలిప్ బ్రౌన్ మద్రాసులో అడుగిడినప్పుడు తెలుగుభాష అంటూ ఒకటి ఉందని ఆయనకు తెలియదు.స్థానిక సమస్యలు తెలుసుకొని వారితో మమేకం కావాలనుకుంటే వారిభాష నేర్చుకుంటేతప్ప అదిసాధ్యంకాదని ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వం గుర్తించింది. అందుకే భారతదేశంలో పనిచేసే సివిల్ సర్వీసు ఉద్యోగులకు విధిగా రెండు భారతీయ భాషలను మూడేళ్ల కాలవ్యవధిలో నేర్చుకోవాలని నిబంధనలు విధించింది. ఆ నిబంధనల మేరకుబ్రౌన్ తెలుగు నేర్చుకోవడమే కాదు నిఘంటువును కూడా తయారుచేసి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు.తాజాగా తెలంగాణ హైకోర్టుతెలుగులో వెలువరించిన తీర్పుతర్వాత అయినా పాలకులకు కనువిప్పు కలగాలి.ఆంగ్లమేకాదు మరోభాష నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు.త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు కృషిజరగాలి.అంతే కాని సదస్సులు, ప్రపంచ మహాసభలంటూ కాలంవెళ్లబుచ్చితే చరిత్ర క్షమించదు.●

# కులాలవారీగా భూ కేటాయింపులెందుకు?


పూసాల సత్యనారాయణ

శ్రీ ఈ రోజుల్లో కులాలను బట్టి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయలేం. ఆ రోజులకు కాలం చెల్లిపోయింది. అక్షరాస్యత పెరిగింది. ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయి. కులాల్లో చిచ్చుపెట్టే కులగణ విభజన ఎందుకు? మతాలలో నిప్పు రగిలించే దేవుని ప్రార్థనామందిరాలు, దేవాలయాలెందుకు? మనిషిలో మానవత్వం చూడాలి. కులమతాలు కాదు. సమాజంలో మానవీయ విలువలు చిగురించాలి. అప్పుడే సమసమాజస్థాపన అవుతుంది. అంబేద్కర్ ఆశయాలు, బుద్ధుడి బోధనలు, జ్యోతిరావు పూలే కన్న కలలు సఫలీకృతం అవుతాయి. మతాల కులాల ఆధారంగా రాజకీయాలు చేసి అధికార పగ్గాలు తమ చేతిలోకి తీసుకున్నప్పటికిని అవి కూలిపోయే పేకమేడలే అని గ్రహించాలి. కులాలవారీగా భూ కేటాయింపులు చేసిన ప్రభుత్వ వైఖరిని హైకోర్టు తప్పుపట్టడం విశేషం. కమ్మ, వెలమ, సంఘాలకు భూముల కేటాయించడంపై హైకోర్టు స్టే ఇచ్చింది. అంతేకాకుండా ఈ కేటాయింపులను కబ్జాగా పేర్కొనడం గమనించదగ్గ విషయం. అణగారిన వర్గాలకు భూములు కేటాయిస్తే ఎవరు కాదనలేరు కాని బలమైన కుల సంఘాలకు కేటాయింపులెందుకని హైకోర్టు ప్రశ్నించడం తెలంగాణ ప్రభుత్వ ఆగడాలకు కళ్లెం వేసినట్లే మరి. ఇంతకుముందు కేటాయించిన భూముల్లో కూడా ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ధర్మాసనం స్పష్టంచేసి మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇది ప్రభుత్వానికి చెంప దెబ్బ. చరిత్రాత్మకమైన నిర్ణయం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది న్యాయవ్యవస్థ మాత్రమే. దళిత బంధు కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా ఏకంగా పది లక్షలు నగదు వారి బ్యాంకు ఖాతాల్లోకిపోవడం సమంజసమే అయినా ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తుందేమో అన్న సందేహానికి చోటు ఇస్తుంది. ఒక్కసారి ప్రభుత్వం దృష్టి పెట్టి పునరాలోచించాలి. ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ గ్రీన్‌సిటీ అవార్డు దక్కించుకున్నది. భవన నిర్మాణ డిజైన్‌లో అత్యున్నత ప్రమాణాలు పాటించి బ్రిటన్‌కు చెందిన గ్రీన్ ఆపిల్ సంస్థ అవార్డుకు అర్హత సంపాదించింది. ఇంతటి ఘనత పొందిన తెలంగాణ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల హృదయాల్లో శాశ్వత ముద్ర వేయాలి అంటే పాలకులు శాస్త్రీయ దృక్పథంతో పరిపాలన సాగించాలి. వైజ్ఞానిక పరిశోధనలకు నిధులు మంజూరు చేసి శాస్త్రవేత్తలను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. అమెరికా, చైనా దేశాలకు దీటుగా అన్ని కోణాల్లో అభివృద్ధి చెందాలి. సంస్కృతి, సంప్రదాయాల పేరిట పండుగ పబ్బాల వేడుకలకు ప్రజాధనం కోట్లు కుమ్మరించి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి మూఢనమ్మకాలను పెంచి పోషించుతుందని ఆర్థికసంక్షోభం సృష్టించుకుని మానవతావాదులు వాపోతున్నారు. ఈ విషయం సులభంగా కొట్టి పారేయలేం. వైజ్ఞానిక స్పృహతో విద్యాధికులు మేధావులు తార్కిక దృష్టితో ఆలోచించి వాస్తవం తెలుసుకొని అంధకారం నుండి బయట పడాలి. మేధస్సును పూర్తి స్థాయిలో ఉపయోగించాలి. కాని గుడ్డిగా దేనిని నమ్మవద్దు. మతం మన కంటి మసక కావొద్దు. మారణహోమం సృష్టించి మానవీయ విలువలు నాశనం చేయవద్దు. అక్షరాస్యత ఉన్నవారు నిజాయితీగల సమర్థులైన నాయకుడికే ఓటు వేయాలి. నోటుకు మాత్రం అమ్ముడుపోవద్దు లేకుంటే గొర్రెల మందకు తోడేలు కావాలి అన్నట్లే పాలకులు ఉంటారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులమతాల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక స్థితిగతులను ఆధారంగా విధి విధానాలు తయారుచేయాలి. అక్షరాస్యత పెంచి ఉద్యోగావకాశాలు కల్పించి వారి కాళ్లపై వాళ్లే నిలబడేలా చేయాలి. కాని కూర్చోబెట్టి డబ్బులు ఇవ్వడం అనేది వారి సోమరిపోతు తనాన్ని పెంచి పోషించినట్లే అవుతుంది. ఇది నిర్మాణాత్మకమైన సంక్షేమ పథకం కానేకాదు ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇది పాలకులు గమనించాలి. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ప్రజల వద్ద నుండి వసూలు చేసినప్పుడు అది ప్రజల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. అది అందరికీ చెందాలి. పాలకులు వారి సొంత జేబు నుండి ఖర్చుపెట్టడం లేదుకదా! ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గమనించి కులాలమతాల వారీగా సంక్షేమ పథకాలు చేపట్టరాదు. ఓట్ల కొరకు తాయిలాలు ప్రకటించి బేష్ అనిపించుకుంటే అది రాజకీయమే అవుతుంది. ●

# ప్రభుత్వ వైద్యం మెరుగుపడేదెప్పుడు?

డి.జె.మోహనరావు

వైద్యో నారాయణ ఈ ఒక్కమాట చాలు వైద్యుని గొప్పతనం గురించి చెప్పడానికి. కార్ల్ జంగ్ చెప్పినట్లు మందులు రోగాలను నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేస్తారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన వైద్యులెందరినో అందించిన గడ్డ మనదేశం. దేశాన్ని రక్షించేవారు సైనికులైతే దేహాన్ని రక్షించేవారు వైద్యులు. వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని, వారికి ఎన్ని బాధలు ఉన్నా బయటకు మాత్రం నవ్వుతూ రోగుల బాధలు విని వారి జబ్బుల నుండి ఉపశమనం కలిగించే వారు వైద్యులు. వారి ప్రాణాలను పణంగాపెట్టి వైద్యం చేస్తారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ కొవిడ్‌లో రోగి రక్తసంబంధీకులు కూడా దరిచేరని పరిస్థితుల్లో ప్రాణాలను పణంగాపెట్టి కొన్ని లక్షల మంది జీవితాలను కాపాడారు. ఈ క్రమంలో చాలా మంది వైద్యులు అసువులు బాశారు. ఇటువంటి వైద్యులను గౌరవించి కృతజ్ఞతను తెలిపే రోజే జాతీయ వైద్యుల దినోత్సవం. దీనిని 1991 నుండి ప్రతి సంవత్సరం జులై 1వ తేదీనాడు జరుపుకుంటారు. దీనికి కారణం ప్రసిద్ధ వైద్యుడు బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్‌చంద్రరాయ్ జన్మదినం జులై 1. ఆయన మరణం కూడా జులై కావడం గమనార్హం. 1882లో పాట్నాలో జులై 1న జన్మించారు. కోల్‌కతాలో వైద్యవిద్యను అభ్యసించి ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండ్ వెళ్లారు. మనదేశం వచ్చిన తర్వాత వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్య్రపోరాట సమయంలో గాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా ఈయనే ఉన్నారు. మంచి వైద్యునిగా లాభాపేక్ష లేకుండా వైద్యాన్ని అందించారు. చిత్తరంజన్ కేన్సర్ ఆస్పత్రి, కమలానెహ్రూ మెమోరియల్ ఆసుపత్రి, జాదవ్‌పూర్‌లో టి.బి ఆస్పత్రి, అలాగే 1926లో మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ నెలకొల్పడంలో కీలకపాత్ర వహించారు. ఈయన సేవలకిగాను దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో గౌరవింపబడ్డారు. మానవ అభివృద్ధి సూచిక 2021-22 నివేదిక ప్రకారం 191 దేశాలలో 132వ స్థానంలో ఉంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశ ప్రభుత్వ వ్యయం 2020-21లో 1.8శాతం, 2019-20లో 1.3 శాతం నుండి 2021-22లో జిడిపిలో 2.1 శాతంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా, మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. వీళ్లలో 5.65 లక్షల ఆయుష్ వైద్యులు, 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారని జాతీయ వైద్య కమిషన్ నివేదించారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారని



తెలిపింది. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో 2019-21 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు.దేశంలో కేన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7లక్షలకు పెరుగుతుందని అంచనా.భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మనదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9 మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశం. ఇంకా అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు, మొదలైనవి అదనం. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వ్యాయామం లేకపోవడం, రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడం వంటివి ఉన్నాయి. ముఖ్యంగా యువతలో నిత్యంపొగాకు, మద్యం సేవించే వారి సంఖ్యపెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతేకాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశంఉంది. ఇంకా నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య కారణంగా గాలికాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం వలన, శుద్ధి చేయని నీరు తాగడం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది. కేరళలోని తిరువనంతపురంలో జరుగుతున్న జి-20 ఆరోగ్య రంగంపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశంలో అనేక విధాలుగా ప్రపంచ దేశాలు ఒకదానితో ఒకటి కలిసి పనిచేస్తున్న సమయంలో ఆరోగ్యసంక్షోభం ఏర్పడితే ఆర్థిక సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన విధానం తప్పనిసరిగా ఆరోగ్య విధానంలో అంతర్భాగంగా ఉండాల్సిన అవసరం ఉంది అని, ఇంకా ఏదైనా ఆరోగ్యసంక్షోభం ఎదురైనప్పుడు సమష్టిగా, మనల్నిమనం కాపాడుకునేందుకు సిద్ధంగా ఉండాలి అని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి అన్నారు. ●

# మోడీని మెచ్చుకున్న పుతిన్

## గ్రేట్ ఫ్రెండ్ అంటూ ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు



**మాస్కో, జూన్30:** భారత ప్రధాని నరేంద్రమోడీ విధానాలను రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మేకిన్ ఇండియా విధానాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్‌లో ఈ ఇనిషియేటివ్ సత్ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. భారత్‌లోని మన స్నేహితులు, రష్యాకు గొప్ప స్నేహితుడు అయిన ప్రధాని మోడీ కొన్ని సంవత్సరాల క్రితం మేకిన్ ఇండియాను తీసుకువచ్చారు. భారత ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడు దీని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మనం కాకపోయినా మన స్నేహితుడు చేసిందైనా సత్ఫలితాలిస్తుంటే అనుకరించడం తప్పేమీకాదు అని పుతిన్ ప్రశంసించారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ మాట అన్నారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్లను ప్రోత్సహించేందుకు ఏర్పాట్లు చేసిన కార్యక్రమంలో ఆయన భారత్‌ను ఉదహరించారు. గతంలో భారత్‌లో రష్యా అంబాసిడర్ డెనిస్ అలిపోవ్ ఇరుదేశాల సంబంధాల గురించి మాట్లాడారు. రష్యా, భారత్ మధ్య ఉన్న వ్యూహాత్మకభాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. ప్రతిరోజు రష్యా గురించి అంతర్జాతీయ స్థాయిలో అవాస్తవాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య బంధాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ నిజం ఏమిటంటే రెండు దేశాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతూనే ఉంది అని వ్యాఖ్యానించారు.

# వారి వేదన చూసి హృదయం చలించింది



## మణిపూర్ బిష్ణుపూర్‌లో బాధితులను పరామర్శించిన రాహుల్‌గాంధీ

**ఇంఫాల్, జూన్30:** హింసాత్మక ఘటనలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానికంగా పర్యటిస్తోన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం బిష్ణుపూర్‌లోని రెండు పునరావాస శిబిరాలను సందర్శించారు. అక్కడ తలదాచుకుంటోన్న బాధితులను పరామర్శించారు. వారి ఆవేదనతో తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిస్థాపన అత్యవసరమని పేర్కొంటూ ఈ దిశగా అందరి ప్రయత్నాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మణిపుర్ హింసాకాండ కారణంగా ఆత్మీయులను, ఆస్తులను కోల్పోయిన వారి వేదన హృదయవిదారకంగా ఉంది. ప్రతి ఒక్కరి ముఖం సాయం కోసం అర్థిస్తున్నట్లు కనిపిస్తోంది. శాంతిస్థాపనే ఇప్పుడు రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన విషయం. ప్రజల జీవితాలు, జీవనోపాధికిభద్రత కల్పించడం అత్యవసరం. ఈ దిశగా మన ప్రయత్నాలన్నీ ఏకం కావాలి అని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మణిపుర్‌సమగ్రత సమన్వయ కమిటీ యునైటెడ్ నాగా కన్సిల, ఎస్టీ డిమాండ్ కమిటీ తదితర పౌర సంఘాల సభ్యులతో భేటీ అయ్యారు.

ఇదిలా ఉండగా రాహుల్‌గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్న విషయం తెలిసిందే. ఘర్షణలకు కేంద్ర బిందువైన చురాచంద్‌పుర జిల్లాకు బయల్దేరిన ఆయన్ను మార్గమధ్యంలో పోలీసులు నిలువరించారు. దీంతో ఆయన రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్‌లో చురాచంద్‌పురకు చేరుకున్నారు. అక్కడి పునారావాస శిబిరంలో తలదాచుకుంటున్న వారిని పరామర్శించారు. నేడు బిష్ణుపూర్‌లో పర్యటిస్తున్నారు. మరోవైపు రాహుల్ మణిపుర్ పర్యటనపై బిజెపి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదిలా ఉంటే రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్‌నేతలు రాష్ట్ర గవర్నర్ అనసూయ ఉయికీని కలిసి చర్చలుజరిపారు. రాష్ట్రంలో శాంతిభద్రలపరిస్థితిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, శాంతిసామరస్య వాతావరణం నెలకొల్పేందుకు రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపుర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించడంపై అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మ విమర్శలు గుప్పించారు. విలేకరులతో మాట్లాడిన ఆయన రాహుల్‌గాంధీ మీడియా ద్వారా ప్రచారం పొందే ఉద్దేశంతోనే రాష్ట్రపర్యటనకు సిద్ధమయ్యారని ఆరోపించారు. రాష్ట్రానికి కావాల్సింది శాంతియుతమైన వాతావరణమే తప్ప రాజకీయ నాయకుల ప్రచారం కాదని దుయ్యబట్టారు. మణిపుర్‌లో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ నేత రాష్ట్రానికి వెళ్లి ఆందోళనలకు ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్న రాహుల్ ప్రయత్నాలు ఫలించవని అన్నారు. రాజకీయ నాయకులెవరూ పర్యటన పేరుతో పరిస్థితులను తీవ్రతరం చేయకూడదని ఇలాంటివి దేశ భద్రతకు భంగం కలిగిస్తాయన్నారు. చుర్‌చంద్‌పుర్‌లోని సహాయ శిబిరాల్లో ఉన్న బాధితులను పరామర్శించేందుకు బయలుదేరిన రాహుల్‌కాన్వాయ్‌ని పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఆందోళనలు జరుగుతున్న సమయంలో రోడ్డుపై కాన్వాయ్‌లో వెళ్లడం కాంగ్రెస్ నేత భద్రతకు మంచిదికాదని హెలికాప్టర్ ద్వారా చుర్‌చంద్‌పర్‌కు చేరుకోవాలని సూచించారు. అయినా రాహుల్ మొండిగా రోడ్డుమార్గంలోనే ప్రయాణించారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

## నేటి నుంచి వారం పాటు

### యోగీ సర్కార్ 'వన్ ట్యాప్-వన్ ట్రీ క్యాంపెయిన్'

**లక్నో, జూన్ 30:** ఉత్తరప్రదేశ్‌లో అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం యోగీ ఆదిత్యనాథ్ సర్కార్ చర్యలు చేపడుతోంది.



భారీ ఎత్తున సాగుతున్న అభివృద్ధి కారణంగా పర్యావరణానికి ఎలాంటి నష్టం లేకుండా అంతే భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతోంది. నేటి నుంచి వారం రోజుల పాటు రాష్ట్రంలో కోట్లాది మొక్కలు నాటే వన్ ట్యాప్-వన్ ట్రీ ప్రచారాన్ని యోగీ ఆదిత్యనాథ్ ప్రారంభించబోతున్నారు. ఉత్తర ప్రదేశ్ లోని యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం జులై 1 నుంచి రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 'ఒక కుళాయి-ఒక చెట్టు' ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఈ ద్విముఖ ప్రచారం గ్రీన్ కవర్‌ను విస్తరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఏకకాలంలో కుళాయి నీటిని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. జులై మొదటివారంలో గ్రామీణ ప్రాంతాల్లో ఐదు లక్షలకుపైగా మొక్కలు నాటాలని, సురక్షిత మంచినీటిని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జులై 1 నుంచి 7వ తేదీల మధ్య జలసమితులు, ఇతర సంస్థలచే భారీస్థాయిలో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించాలని యుపి ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా, బ్లాక్, గ్రామ పంచాయతీ స్థాయిలలో ప్లాంటేషన్ డ్రైవ్‌లను నిర్వహించే పనిని జల సమితులకు, ఇతర సంస్థలకు అప్పగించారు. సంస్థల సభ్యులు పర్యావరణ ఆధారిత కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే పర్యావరణం, నీటిని పొదుపు చేయడం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తారు. జలసమితులు కలుసిత నీటి వల్ల వచ్చే వ్యాధులు, నివారణ పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని, అలాగే వర్షపునీటిని సంరక్షించే పద్ధతులపై అవగాహన కల్పిస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. జల్-శక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం వర్త మానంపై శ్రద్ధ చూపుతుందన్నారు.

## 30 గంటల్లో 200 మిల్లీమీటర్ల వర్షపాతం

# భారీ వర్షాలకు తొమ్మిది మంది మృతి

### ఎనిమిది జిల్లాల్లో విధ్వంసం, తొమ్మిది జిల్లాలకు మళ్లీ హెచ్చరిక



**అహ్మదాబాద్,జూన్ 30:** భారీ వర్షాలు గుజరాత్‌లోనిఅనేక ప్రాంతాలను జలమయం చేసాయి. 200 మిల్లీమీటర్లమేర కురిసిన వర్షాలు గడచిన 30 గంటల్లో ఆ ప్రాంతాలప్రజలను అతలాకుతలంచేసాయి. వర్షాలకారణంగా వివిధ ప్రాంతాల్లో గడచిన రెండురోజుల్లో తొమ్మిది మంది చనిపోయారు. భారత వాతావరణశాఖ భవిష్యత్తు అంచనాలను పేర్కొంటూ శని, ఆది,సోమవారాల్లోకూడా వర్షాలుంటాయని ప్రకటించింది. జునాగఢ్, జామ్‌నగర్, మోర్బి, కచ్, సూరత్, తాపి జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా సాధారణ జనజీవితం దుర్భరం అయింది. అనేక నగరాలు,పట్టణాల్లోకూడా లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం అనేక ప్రాంతాల్లో రోడ్లు కట్ అయ్యాయి. భారీ వర్షాలతో రోడ్లు కోతకు గురయ్యాయి. రాకపోకలకు వీలులేనివిధంగా మారాయి. మొత్తం 37 తాలుకాలు 100 మిల్లీమీటర్లకుపైబడిన వర్షపాతం నమోదయింది. తాపి జిల్లాలోని వ్యారా తాలూకాలో 299 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. వ్యారా తర్వాత జునాగఢ్ సిటీలో 298, తాపిజిల్లాలోని వాలద్ తాలూకాలో 288, మహువా సూరత్‌లో 256, జామ్‌నగర్‌సిటీలో 236, సూరత్‌లోని బార్డోలిలో 223 మిల్లీమీటర్లు, జునాగఢ్‌లోని మేందర్డాలో 207 మిల్లీమీటర్లు, తాపిజిల్లాలోని దోల్వాన్ ప్రాంతంలో 206 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్రంలో 15 తాలూకాల్లో 40 మిల్లీమీటర్లకుపైబడిన వర్షం నమోదుఅయింది.ఒక్క శుక్రవారం రోజే ఉదయం ఆరునుంచి రాత్రి 12 గంటల్లోపు భారీ వర్షం ప్రజలను కుదిపేసింది. జామ్‌నగర్‌జిల్లాలోని జామ్‌నగర్ తాలూకాలో 177 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. దీనితో జామన్‌నగర్ సిటీలో పెద్ద ఎత్తున వర్షపునీరు నిలిచిపోయింది. గాంధీనగర్, ఖేడా, అహ్మదాబాద్, ఆనంద్, వదోదర, భారుచ్, సూరత్, నవ్‌సారి, వసల్ద్ జిల్లాలో శనివారనుంచి భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అదే తీరు ఆది,సోమవారాల్లోకూడా ఉంటుందని తెల్చింది. గడచిన రెండుఒజుల్లో తొమ్మిది మందిచనిపోయారు. పంచమహల్ జిల్లాలో నలుగురుచిన్నారులు మృతిచెందారు. ఆనంద్‌ప్రాంతంలో ఇద్దరుచనిపోయారు. వీరితోపాటు జామ్‌నగర్, అర్వాల్లి జిల్లాల్లో ఇద్దరు వర్షపునీటిలో కొట్టుకునిపోయారు. అమ్రేలిజిల్లాలోని లాఠి తాలూకాలో మరో మహిళ వర్షపునీటిలో కొట్టుకొనిపోయింది.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే ఉమ్మడి పౌరస్మృతి బిల్లు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనేఉమ్మడి పౌరస్మృతి బిల్లును ప్రవేశపెట్టేందుకు ఎన్‌డిఎప్రభుత్వం సిద్ధంచేస్తోంది. ఇందుకోసం ఏర్పాటయిన పార్లమెంటరీ స్థాయీ ంసఘం వచ్చేనెల మూడు గంటలకు సమావేశం అవుతోంది. లాకమిషన్ ప్రతినిదులు, న్యాయశాఖ ప్రతినిధులను హాజరయి తమ సిఫారసులను వెల్లడించాలనికోరింది. అలాగే స్థాయీ సంఘంలోని లీగల్‌ప్యానెల్ వారి అభిప్రాయాలను తీసుకుంటుంది. వివిధ వర్గాలకు చెందిన నిపుణులు అందించిన అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటుంది. ఇప్పటికిప్పుడు లాకమిషన్ తన నివేదికను అందచేసింది. ఈనెల 14వ తేదీనే లాకమిషన్ ఇందుకు సంబంధించి 56వేలకుపైగా వివిధ సిఫారసులు, అభిప్రాయాలు అందినట్లు కమిషన్ ఛైర్మన్ తెలిపారు. అయితే అనేక ముస్లిం సంఘాలు, అఃలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా ఉమ్మడిపౌరస్మృతిని వ్యతిరేకిస్తూ ముసాయిదాలను రూపొందించాయి. ఈ ముసాయిదాలను కూడా లాకమిషన్, స్థాయీ సంఘాలకు రెండుమూడురోజుల్లోనే అందచేస్తుంది. అఃలభారతీయ సంత్ సమితి కూడా తన ముసాయిదాను అందచేస్తోంది. ఈ సంఘం ఉమ్మడి పౌరస్మృతికి సానుకూలంగా స్పందించింది. ఈ బిల్లు అమలు ప్రాధాన్యత ఎంతో అవసరమని, తక్షణమే అమలుకావాల్సిన అవసరం ఉందని స్పష్టంచేసింది. ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రతినిధి నియాజ్ ఫరూఖీ మాట్లాడుతూ ఉమ్మడిపౌరస్మృతిని ఎంతమాత్రం అమలుచేయకూడదని, అంతకుముందు 21వ లాకమిషన్ నివేదికను కూడా పరిగణన లోనికి తీసుకోవాలని స్థాయీ సంఘానికి నివేదించారు. 140 కోట్ల జనాభాలో అందరినీ కవర్‌చేయలేదని, తగినంత వ్యవధిని కూడా ఇవ్వలేదని అన్నారు. ఎఐఎంపిఎల్‌బి వివిధ సంస్థలతో సుదీర్ఘంగా చర్చించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వివి ప్రతిపక్ష పార్టీలను కూడా సంప్రదించామని, మా డిమాండ్లను వారివద్దప్రస్తావించామన్నారు. పార్లమెంటులోప్రవేశపెడితే తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు.ప్రజాఫిర్యాదులు, న్యాయశాఖ,న్యాయం విభాగాలపై నియమించిన పార్లమెంటరీ స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా బీహార్ మాజీ డిప్యూటి సిఎం సుశీల్‌మోడీ వ్యవహరిస్తున్నారు. 30 మందిఎంపిలు ఈ కమిటీలో విభిన్నపార్టీలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యుసిసిపై చర్చకు వీరందరికీ ఆహ్వానాలు పంపించి విధిగా హాజరుకావాలనికూడా స్థాయీ సంఘం ఛైర్మన్‌హోదాలో లేఖలురాసారు. బిఎస్‌పి ఎంపి మాలూక్‌నాగర్ తాను హాజరవుతానని చెప్పారు. బిఎస్‌పి వ్యతిరేకించడంలేదని స్పష్టంచేసారు. కమిటీ చీఫ్ సుశీల్‌మోడీ మాట్లాడుతూ సమావేశానికి ముందు మాట్లాడటం సహేతుకం కాదని అన్నారు. మూడునాలుగురోజుల్లోనే ఈ బిల్లుపై వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని ఒక తుది అభిప్రాయానికి రాగలమని అన్నారు. అన్నింటినీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లోనే పొందుపరుస్తామని మోడీ చెప్పారు.

# సిఎం రాజీనామాపై మణిపూర్‌లో హైడ్రామా

## రాజీనామాకు సిద్ధమై, వెనక్కి తగ్గిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్

**ఇంఫాల్, జూన్30:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉద్రిక్త పరిస్థితులకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్ రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ నిర్ణయాన్ని మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకున్నారు.



ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను రాజీనామా చేయడంలేదని బీరేన్‌సింగ్ ట్విటర్‌లో వెల్లడించారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాజీనామా చేయనున్నట్లు ఈ ఉదయం నుంచి వార్తలు వచ్చాయి. మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ అనసూయ ఉకియ్‌తో భేటీ కానున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. ఈ వార్తలు బయటకు రాగానే సిఎం నివాసానికి మహిళా మద్దతుదారులు పోటెత్తారు. ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని నినాదాలు చేశారు. తాము సిఎంను వెళ్లనివ్వబోమంటూ మానవహారంలా ఏర్పడ్డారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం ఇంఫాల్‌లోని తన నివాసం నుంచి కాన్వాయ్‌లో బయటకు వచ్చిన సిఎం బీరేన్‌సింగ్ మద్దతుదారులకు అభివాదం చేశారు. అయితే కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా మహిళలు ఆయనను అడ్డుకున్నారు. దీంతో ఆయన తిరిగి తన నివాసం లోపలికి వెళ్లిపోయారు. ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రాలు కనిపించడం గమనార్హం. వీటిని మహిళా మద్దతుదారులు చించినట్లు కొన్ని వీడియోలు బయటికొచ్చాయి. సిఎం చేతుల్లోని రాజీనామా లేఖను లాక్కుని వారు చించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇంఫాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో మైతేయ్, కుకీల మధ్య వైరం మొదలైంది. ఈక్రమంలోనే మే 3వ తేదీన జరిగిన గిరిజన సంఘాభావ ర్యాలీ హింసాత్మకంగా మారడం ఘర్షణలకు బీజం వేసింది. అప్పటి నుంచి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. నేతల ఇళ్లకు నిప్పంటించడం, మూకదాడులకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయి. దాదాపు 50 రోజులకు పైగా కొనసాగుతున్న అల్లర్లలో దాదాపు 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేల మంది సైన్యం, ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. పరిస్థితులు అదుపులోకి తెచ్చేందుకు ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధించారు. అయినా ఇప్పటికీ పలు చోట్ల అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన కేంద్రం ఉద్రిక్తతలను చల్లార్చేందుకు పలు కమిటీలు ఏర్పాటు చేసింది. మరోవైపు రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు ప్రభుత్వ వైఫల్యమే కారణమనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి. దీంతో బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో అధిష్టానం ఆయనను వైదొలగాలని సూచించినట్లు వార్తలు వచ్చాయి.

# కేంద్రం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీ

## ఎస్‌బిఐ శాఖల్లో జులై 3నుంచి 12వరకూ ఇష్యూ

**న్యూఢిల్లీ,జూన్ 30:** కేంద్ర ప్రభుత్వం శుక్రవారం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీకి ఆమోదం తెలిపింది. వచ్చేనెల 3వ తేదీనుంచి ఈ బాండ్లు జారీ అవుతాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ, మిజోరమ్‌లలో ఎన్నికలు జరగనున్నందున అందుకు అనుగుణంగానే ఈ ఎన్నికల బాండ్లు జారీచేసేందుకునిర్ణయించింది. రాజకీయ పార్టీలకు నగదురూపంలో కాకుండా బాండ్లరూపంలో విరాళాలు ఇచ్చేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గం కింద ఎలక్టోరల్ బాండ్లను ఎన్‌డిఎప్రభుత్వం అమలుకు తెచ్చినసంగతి తెలిసిందే. భారతీయ స్టేట్‌బ్యాంకు ఇందుకు సంబంధించి బాండ్లను జారీచేస్తుంది. జులై 3నుంచి 12వ తేదీవరకూ 29 అధీకృత శాఖల్లో ఈ ఎన్నికల బాండ్లు అమలులో ఉంటాయి. మొదటిసారిగా 2018 మార్చి 1నుంచి 10వరకూ జారీ అయ్యాయి. బెంగళూరు, లక్నో, సిమ్లా, డెహ్రాడూన్, కోల్‌కత్తా, గువాహతి, చెన్నై, పాట్నా, న్యూఢిల్లీ, చండీఘర్, శ్రీనగర్, గాంధీనగర్, భోపాల్, రాయ్‌పూర్, ముంబయి ఎస్‌బిఐ శాఖల్లో వీటిని జారీచేస్తారు. దేశంలో ఈ బాండ్ల జారీకి ఒకే ఒక్క బ్యాంకుగా భారతీయ స్టేట్‌బ్యాంకునిలిచింది. జారీచేసిన తేదీనుంచి 15రోజుల్లోపు వాటిని నగదురూపంలోకి మార్చుకోవాలి లేదా బ్యాంకుల్లో సంబంధిత పార్టీ ఖాతాకు జమచేసుకోవాల్సి ఉంటుంది. గడువు మగిసిన తర్వాత బాండ్లు డిపాజిట్‌చేసినా ఎలాంటి చెల్లింపులు ఉండవు.

భారతీయ పౌరులు,ల లేదా వారి సంస్థలు, భారత్‌లోస్థాపించిన వ్యవస్థలు ఈ బాండ్లను కొనుగోలుచేసేందుకు అర్హులని కేంద్రం ప్రకటించింది. రిజిస్టరు అయిన రాజకీయ పార్టీలు గడచిన లోక్‌సభ ఎన్నికలు, లేదా అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటిశాతంకు తక్కువకాకుండా ఓట్లను సాధించినట్లయితే ఆ పార్టీలు మాత్రమే ఎన్నికల బాండ్లరూపంలో నిధులు స్వీకరించేందుకు అర్హత కలిగి ఉంటాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

# మంత్రి డిస్మిస్ ఉత్తర్వులు ప్రస్తుతానికి పెండింగ్

## అటార్నిజనరల్‌ను సంప్రదించిన గవర్నర్ కార్యాలయం

**చెన్నై, జూన్ 30:** తమిళనాడులో అరెస్టు అయిన అబ్కారీశాఖ మంత్రి సెంథిల్‌బాలాజీని మంత్రివర్గంనుంచి డిస్మిస్‌చేసిన ఉత్తర్వులను ప్రస్తుతానికి గవర్నర్ కార్యాలయం పెండింగ్‌లో ఉంచింది. తమిళనాట రాజకీయాల్లోనే మొదటిసారిగా ముఖ్యమంత్రిని ఎంతమాత్రం సంప్రదించకుండా గవర్నర్ ఒక మంత్రిని డిస్మిస్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని తాము సుప్రీంకోర్టుకువెళతామని తమిళనాడుముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.



రాజ్యాంగంలో గవర్నర్‌కు ముఖ్యమంత్రిని సంప్రదించకుండా ఉత్తర్వులు ఏకపక్షంగా జారీచేసే అధికారాలు ఎక్కడా లేవనిగవర్నర్ ఉత్తర్వులను సవాల్‌చేస్తామని ప్రకటించారు. అలాగే సెంథిల్ బాలాజీ ప్రస్తుతంక్రిమినల్ కేసుల్లో ఉన్నారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్‌కేసులు నమోదుచేసినందున మంత్రిపదవిలో కొనసాగేందుకు అనర్హుడని పేర్కొంటూ బాలాజీని మంత్రివర్గంనుంచి డిస్మిస్‌చేస్తు గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఉత్తర్వులు జారీచేసారు. అయితే భారీ ఎత్తున నిరసన ఎదుర్కొన్న గవర్నర్ తర్వాత అటార్నిజనరల్‌ను కూడా సంప్రదించడం, న్యాయకోవిదుల సలహామేరకు ప్రస్తుతం ఆ ఉత్తర్వులను అమలుకాకుండా అలాగే ఉంచుతున్నట్లు గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతానికి మంత్రివర్గంలో బాలాజీ కొనసాగుతున్నట్లే భావిస్తామని వెల్లడించింది. అయితే తమిళనాడు ప్రభుత్వం మాత్రం వాస్తవ ఉత్తర్వులను బేఖాతరుచేస్తామని, అంతేకాకుండా సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తామని ప్రకటించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ గవర్నర్‌కు మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు లేవని, తాము న్యాయపరంగా సవాల్ చేస్తామన్నారు. డిఎంకె నేత ఎ శరవణన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తక్కువచేసి చూస్తున్నారని విమర్శిస్తూ రాష్ట్ర గవర్నర్‌కు రాజ్యాంగమే ఒక బైబిల్, గీత, ఖురాన్ వంటిదని అటువంటిది రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మంత్రిని ఎలా డిస్మిస్‌చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆయన రాజకీయ మాస్టర్లనుప్రసన్నంచేసుకునేందుకే ఉత్తర్వులు జారీచేసారని, ఆయన ఉత్తర్వులు చెత్తబుట్టలోకే వెళతాయని డిఎంకెనేత ఎద్దేవాచేసారు.

# అల్లర్లతో అట్టుడికిపోతున్న ఫ్రాన్స్

## 875 మంది అరెస్టు, 249 పోలీసులకు గాయాలు


**పారిస్,జూన్ 30:** పారిస్‌లో చెలరేగిన అల్లర్లలో ఇప్పటివరకూ 875 మందిని అరెస్టుచేసారు. నిరసనకారులు పోలీసులతో అనేక నగరాల్లో ఘర్షణలకు దిగారు. పాఠశాలలు, షాపులు, బ్యాంకులను దగ్ధంచేస్తూ భారీ విధ్వంసం సృష్టించారు. వీరిలో అత్యధికులు 14 నుంచి 18 ఏళ్లలోపువారే. రాత్రికిరాత్రే రెచ్చిపోవడంతో అందరినీ ఫ్రాన్స్‌పోలీసులు అరెస్టులుచేసారు. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 249 మందిపోలీసులు కూడా గాయపడినట్లు తేలింది. అధ్యక్షుడు బ్రెస్సెల్స్ ట్రిప్‌లో ఉన్నప్పటికీ కుదించుకుని వెంటనే ఫ్రాన్స్‌కు తిరిగివచ్చారు. పోలీసులు ఒక టీనేజర్‌ను కాల్చివేసారన్న ఒక్కసంఘటనతోనే ఫ్రాన్స్ అల్లర్లతో అట్టుడికిపోయింది. అంతర్గతవ్యవహారాలమంత్రి గెరాల్డ్ డార్మనిన్ మాట్లాడుతూ 40వేల మంది అధికారులు ఎలైట్ రైడ్, జిఐజిఎన్‌యూనిట్లను రంగంలోకి దించామని, అశాంతిని కట్టడిచేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలనికోరినట్లు తెలిపారు. అయితే నిరసనకారులు మున్సిపల్ భవనాలు, టౌన్‌హాళ్లు, లైబ్రరీలు వంటి వాటిని మార్సెల్లీలో భారీ ఎత్తున దగ్ధంచేసినట్లు పోలీసులు గుర్తించారు. రానున్న రోజుల్లో పట్టణప్రాంతాల్లో ఈ హింస మరింతగా కొనసాగేటట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ చిహ్నాలు, పోలీసులపైనే వీరి దమనకాండను కొనసాగించాలని ఆందోళనకారులు టార్గెట్‌గాపెట్టుకున్నారు.

17 ఏళ్ల నాహెల్ అనేయువకుడిని నాన్‌టెర్రెలో పోలీసులు కాల్చిచంపారన్న ఆరోపణలతో ఈ అల్లర్లుప్రారంభం అయ్యాయి. అప్పటికే సుదీర్ఘకాలంగా పోలీసులు హింసపై అందుతున్న ఫిర్యాదులకు తోడు ఒక్కసారిగా వర్ణవివక్ష ఆందోళనలు పెరిగిపోయాయి. పోలీస్ శాఖలోకూడా వర్ణవివక్ష ఎక్కువ ఉందన్న ఆరోపణలున్నాయి. హత్యకు గురయిన నాహెల్ తల్లి మౌనియా మాట్లాడుతూ తాను పోలీసులను నిందించలేనని, తన కుమారుడిని పొట్టనపెట్టుకున వ్యక్తినే తాను శపిస్తానని చెప్పింది. 38 ఏళ్ల అధికారి ఇందుకు బాధ్యుడని ఆమె వెల్లడించింది. అకారణంగా తన కుమారుడిని అదుపులోకి తీసుకుని హింసించారని, ఒకవిధంగా చెప్పాలంటే మానవ వధను నిర్వహించారని ఆమె ఆరోపించింది.

# టైటాన్ పేలిపోయి పదిరోజులైనా కాలేదు

## టైటానిక్ శకలాలు చూసొద్దాం రండి అంటూ యాడ్ ఇచ్చిన ఓషన్ గేట్!

**వాషింగ్టన్, జూన్ 30:** మునిగిపోయిన టైటానిక్ ఓడను చూసేందుకు వెళ్లి సముద్ర గర్భంలో టైటాన్ మినీ జలాంతర్గామి పేలిపోయిన విషయం విదితమే. ఈ ఘటన జరిగి 10 రోజులైనా కాలేదు, ఇంకా శకలాల వెలికితీత, దర్యాప్తు కొనసాగుతోంది. ఇంతలోనే మళ్లీ టైటానిక్ శకలాలు చూసొద్దాం రండి' అంటూ ఓషన్ గేట్ సంస్థ ప్రకటన ఇచ్చింది.





వచ్చే యేడాది రెండు ట్రిప్‌లు నిర్వహిస్తున్నామని ఓషన్‌గేట్ తమ వెబ్‌సైట్‌లో యాడ్ ఇచ్చింది. ఓషన్ గేట్ వెబ్‌సైట్ ప్రకారం, 2024 జూన్ 12వ తేదీ నుంచి జూన్ 20 మధ్య, అలాగే జూన్ 21 నుంచి జూన్ 29 మధ్య రెండు ట్రిప్పులు ప్లాన్ చేసినట్లు ఓషన్‌గేట్ కంపెనీ ఆ ప్రకటనల్లో పేర్కొంది. టిక్కెట్ ధరను 2,50,000డాలర్లుగా ప్రకటించింది. అయితే అది టైటాన్‌లోనా? ఇంకో సబ్‌మెర్సిబుల్‌లోనా? అనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. పైగా సబ్ పైలట్ పొజిషన్ కోసం కూడా యాడ్ ఇచ్చింది. అమెరికాకు చెందిన టూరిజం కంపెనీ ఓషన్‌గేట్..ఇటీవల టైటానిక్ ఓడ దగ్గరికి కొందరిని తీసుకెళ్లింది. అయితే సముద్రంలో జరిగిన ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. కంపెనీ సిఇఓ స్టాక్‌టన్ రష్ కూడా దుర్మరణం పాలయ్యారు. కానీ అనూహ్యంగా కంపెనీ మళ్లీ టైటానిక్ టూర్‌ను నిర్వహించేందుకు రెడీ కావడంతో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇక టైటాన్ మినీ జలాంతర్గామి శకలాలను సముద్ర గర్భం నుంచి ఒడ్డుకు చేర్చినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ దళాలు వెల్లడించాయి.

# యుద్ధభూమిలో తాపీగా శాండ్‌విచ్‌తో యువకుడి మజా!

**పారిస్, జూన్30:** పోలీసుల కాల్పుల్లో 17 యేళ్ల యువకుడి మరణం ఫ్రాన్స్ మొత్తాన్ని కల్లోలం చేస్తోంది. దాదాపు రెండు రోజులుగా దేశం మొత్తం ఆందోళనలు మిన్నంటాయి. పారిస్ శివార్లలో డిఫెన్స్ డిస్ట్రిక్ట్ వద్ద నాంటెర్రే అనే ప్రదేశంలో నిన్న నిరసనకారుల, పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ సమయంలో ఆందోళనకారులు అక్కడే ఉన్న సామగ్రికి నిప్పు పెట్టి భద్రతా దళాలపైకి గాజుసీసాలు, రాళ్ల వంటివి విసిరారు. అదే సమయంలో భద్రతా దళాలు కూడా ఓ భవనం వద్దకు చేరి ఆందోళనకారులను అదుపు చేసే యత్నాలు చేశాయి.



ఈ గొడవ జరుగుతున్న ప్రదేశం మధ్యలో రోడ్డుపై ఉన్న ఓ గట్టుపై కూర్చొని ఓ వ్యక్తి తాపీగా శాండ్‌విచ్ ఆరగిస్తున్నాడు. ఘర్షణలో గాయపడతాననే భయం అతడిలో ఏ మాత్రం లేదు. అతడికి కొన్ని అడుగుల దూరంలోనే ఆందోళనకారులు నిప్పుపెట్టారు. ఈ తతంగం మొత్తాన్ని సమీప భవనంపై నుంచి ఓ వ్యక్తి చిత్రీకరించి ఆన్‌లైన్‌లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. పోలీసు కాల్పుల్లో నహేల్ అనే అల్జీరియా యువకుడి మరణం తర్వాత తలెత్తిన అల్లర్లుకొనసాగుతున్నాయి. ఘటన జరిగిన నాటి రాత్రి పారిస్ శివారు ప్రాంతాల్లోనే చోటుచేసుకున్న ఈ అల్లర్లు దేశమంతా పాకాయి. పలు భవనాలు, వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో యువతే ఎక్కువగా ఉన్నారు. దీంతో పారిస్ శివారులోని క్లామర్ట్ పట్టణంలో కర్ఫ్యూ విధించారు. మరోవైపు యువకుడిపై కాల్పులు జరిపిన పోలీసు అధికారి ప్రాసిక్యూషన్ ప్రారంభమైంది. అతడిపై హత్యాభియోగాలు నమోదయ్యాయి. ఆందోళనకారులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో పాఠశాలలకు, పోలీస్ స్టేషన్లకు, టౌన్‌హాల్స్‌కు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. దాదాపు 100 ప్రభుత్వ భవనాలకు నష్టం వాటిల్లింది.

# ఇంటర్నెట్ బంద్ రూ.15,590 కోట్ల నష్టం!

**ఇంఫాల్, జూన్ 30:** ఇటీవల మణిపూర్, పంజాబ్‌లో అల్లర్ల కారణంగా కొద్దిరోజులు ఇంటర్నెట్ బంద్ చేయడం వల్ల భారత ఆర్థికవ్యవస్థకు 2023 ప్రథమార్థంలో దాదాపు రూ.15,590 కోట్లు నష్టం వాటిల్లిందని ఒక నివేదిక తెలిపింది. అలాగే దాదాపు రూ.968 కోట్ల విదేశీ పెట్టుబడులను కోల్పోవడంతో పాటు, 21వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయారని ఇంటర్నెట్ సొసైటీ అభివృద్ధి చేసిన నెట్‌లాస్ నివేదిక పేర్కొంది. తరుచూ ఇలా ఇంటర్నెట్ బంద్ చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సొసైటీ తెలిపింది. ఇక ప్రాంతంలో అల్లర్లు, గొడవల సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి అవుతుందని భావించి ప్రభుత్వాలు కొద్దికాలం పాటు ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తాయి. దీంతో ఇంటర్నెట్ లేని కాలంలో నిరుద్యోగిత పెరిగి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కోల్పోయి, వ్యాపారులకు, కస్టమర్లకు మధ్య కమ్యూనికేషన్ తగ్గి ఆర్థిక నష్టాలు పెరుగుతాయని నివేదిక తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థ, పౌర సమాజం, ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలపై అవి కలిగించే నష్టాన్ని బట్టి ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను అముల చేయకుండా చూడాలని సంస్థ ప్రభుత్వాలను కోరింది. ఇంటర్నెట్ సొసైటీ అనేది ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ బంద్ కారణంగా సంభవించే ఆర్థిక పరిణామాలను అంచనా వేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా భారత్ పదే పదే ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను చేయడం ద్వారా తన స్వంత ఆర్థిక పురోగతిని అడ్డుకునే ప్రమాదం ఉందని సొసైటీ పేర్కొంది.

## శాకాంబరీ దేవి అలంకరణలో చంద్రంపాలెం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు



పీఎం పాలెం, జూన్ 30, ప్రభాతవార్త

చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువై ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని శాకాంబరీ దేవిగా ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, హరి చరణ్, హరి స్వామి, అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ఆషాడం సారెను ఆలయ కమిటీ సభ్యులు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు సమర్పించడం జరిగింది, ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు, అదే విధంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, భక్తులు సారెతో తెచ్చిన పలు రకాల నైవేద్యాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది, అమ్మవారు ఈరోజు శాకాంబరీ దేవి కావడంతో పలు రకాల కూరగాయలతో చేసిన కదంబం ప్రసాదం అమ్మవారికి సమర్పించి తర్వాత భక్తులకు పంపిణీ చేయడం జరిగింది, ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు జరిపించడం జరిపించి అనంతరం అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.ఎం.పాలెం సిఐ వై.రామకృష్ణ శాకాంబరీ అలంకరణలో ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జక్కం శ్రీధర్, మాలతి దంపతులు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస రమణ కమిటీ సభ్యులు పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, పొట్నూరి హరికృష్ణ, పిళ్లా మోహన్ కృష్ణ, మరుపిల్లి ఆనంద్, పిళ్లా సన్యాసిరావు, నాగోతి అప్పలరాజు, కేశనకుర్తి అప్పారావు, బంక వాసు, ఎస్.ఆర్.బాబు, గ్రామ పెద్దలు పిళ్లా మధు పాత్రుడు, పిళ్లా శ్రీనివాసరావు, బావిశెట్టి సత్యనారా యణ, పీస రామారావు, పిళ్లా సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని, కోన అరవింద్ ముఖ్య సభ్యులు పిళ్లా రాము, పి.వెంకట రమణ, పిళ్లా అప్పన్న, మానం వెంకటరావు, గూడేల కామేశ్వరరావు, పిళ్లా రాజు, ఎస్.శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి రాష్ట్ర కార్యదర్శిగా వెంకటరమణ నియామకం



భీమునిపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలిలో పని చేయుటకు వెంకటరమణను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు వ్యవస్థాపక చైర్మన్ బి.అనూషా రాథోడ్ జారీ చేసిన పత్రాన్ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీస్ కౌన్సిల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు అందించారు. వెంకటరమణ సామాజిక సేవలు అందించడంలో ముందుంటారని సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకట రమణ మాట్లాడుతూ మానవాళి అంతా ఒకే కుటుంబం ఈ కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ సహజ సిద్ధమైన గౌరవం, సమానమైన శాశ్వత హక్కులు ఉన్నాయని వీటిని గుర్తించడం ద్వారా ప్రపంచంలో స్వేచ్ఛా న్యాయం, శాంతిలకు పునాది వేయవచ్చు అని అన్నారు. మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం తిరస్కారాలు క్రూరమైన దుష్కాత్మలకు కారణమయ్యాయని ఇవి మానవ అంతరాత్మకు గాయం చేశాయని అంతేకాక భావప్రకటనా స్వేచ్ఛా విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ భయం లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష అని దానిని సాధించడం కోసం కృషి చేస్తానని నిరంకుశత్వానికి అణిచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్ట చివరి మార్గంగా తిరుగుబాటులను ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కుల చట్టబద్ధ పాలన (రూల్ ఆఫ్ లా)తో రక్షించాలని ప్రజలు మధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం అవసరం అన్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ విస్తృత స్వాతంత్ర్యంతో సామాజిక ప్రగతిని ఉత్తమ జీవన ప్రమాణాలను పెంపొందించడానికి సంకల్పించాలని అంతే కాకుండా మహిళా హక్కులు బాలల హక్కులు కోసం వివిధ కార్యక్రమాలు చేపడతామని అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి ద్వారా మానవ హక్కులు ప్రాథమిక స్వాతంత్ర్యాలకు విశ్వజనీన గౌరవాన్ని పెంపొదిస్తాయని రాజ్యాంగం ప్రాథమిక హక్కులు అందరికీ దక్కేలా చూస్తామని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సామాన్య ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరుగుతున్నా వెంటనే సంప్రదించాలన్నారు. తనను నియామకం చేసిన సంస్థ వ్యవస్థాపకులైన అనూషా రాథోడ్, వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు జాతీయ అధ్యక్షులు గోపి నాయక్‌లకు కోపిశెట్టి వెంకట రమణ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం




భీమునిపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖపట్నం ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం, ఋషికొండ లో సుమారు 600 పైగా భక్తులతో సామూహిక, విష్ణు సహస్రనామ పారాయణం, కోలాటాలు మూడు గ్రూపులతో భక్తిశ్రద్ధలతో జరిగినవి. శ్రీ సింహా శైల సేవా సమితి, తగరపు వలస హరిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి. ఆలయ ప్రాంగణం భక్తి ప్రపత్తులతో నిండిపోయింది. అనేకమంది భక్తులు మాకు కూడా ఈ అవకాశం ఇమ్మని అభ్యర్థిం చడం జరిగింది. ధర్మ ప్రచార కమిటీ సభ్యులు హరిలక్ష్మీ భక్తులను సమీ కరించి పారాయణం, ప్రసాదం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా టిటిడి టెంపుల్ ఎ.ఈ.ఓ. జగన్మోహన్ చారి వెంకట రమణ సూపరిటెండెంట్, హెచ్.డి.పి.పి. సూపరింటెండెంట్ ఎస్.కె.సి. ఎం.శర్మ, పురాణ పండితులు చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చిన అవంతి



భీమునిపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ని శనివారం నుంచి భీమిలి నియోజకవర్గంలో గల వార్డులలో గ్రామాలలో (ప్రతీ సచివాలయం) వార్డు కార్పోరేటర్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు, మూడు మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్, గృహ సారథులు ప్రతీ ఒక్కరు బాధ్యతతో గడప గడపకు వెళ్ళి జగనన్న సురక్ష ఉద్దేశం వివరించి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ 11 రకాల సర్టిఫికేట్‌లు అందించాలని ఈ విషయంలో ఎవరూ ఎలాంటి అలసత్వం చూపకుండా పని చేయాలని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

## దేవీపట్నం వైఎస్ఆర్సిపి జెసిఎస్ మండల ఇన్‌చార్జిగా కందుల బాబ్జి



దేవీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశాల మేరకు దేవీపట్నం మండలం వైఎస్ఆర్సిపి జెసిఎస్ మండల ఇన్‌చార్జిగా అధికారికంగా బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని వైఎస్ ఆర్సిపి నాయకుడు కందుల బాబ్జి తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ గుర్తిస్తుందని అన్నారు.


## పరీక్షల పేరుతో విద్యార్థులకు ఒత్తిడికి గురి చేయొద్దు : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు




పాడేరు, జూన్ 30,ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేకమైన సమావేశంలో హాజరైన ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ గత జూన్ 12తేదీలలో పాఠశాలలు, కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వం పున ప్రారంభించాయంటూ అయితే అప్పుడే విద్యార్థులకు పరీక్షల పేరుతో గురుకులాల వంటి కళాశాలలో విద్యార్థులకు పరీక్షల పేరుతో ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఆ కారణంగానే నిన్న అరకువ్యాలీ గురుకుల కళాశాలలో ఆత్మహత్యకు విద్యార్థిని సిద్ధమైందని చెప్పారు. మరొకసారి ఎటువంటి సంఘటనాలు జరగకుండా సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులను శిక్షించాలని చెప్పారు. అటువంటి విద్యార్థులు ఉంటే కౌన్సిలింగ్ ఇప్పించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ఉచితంగా ఇవ్వాలని కోరారు.ఏజెన్సీ మన్యం ప్రాంతంలో కూడా విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలాగా మారనున్నాయా అనే ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వర్షంకాలం వస్తుందని విద్యార్థులకు సీజన్లు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అందుకు వసతి గృహాల్లో, పాఠశాల, కళాశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నారావు, ధనలక్ష్మి, ఐయుష్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు టచ్ సొసైటీ స్టేషనరీ, ఆట వస్తువులు పంపిణీ




అరకులోయ, జూన్ 30, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం అరకులోయ మండ లం పరిధిలోకి నువ్వుగుడ, గొందివలస, సిమిలి గుడ గ్రామాల్లో శుక్రవారం టచ్ సొసైటీ ఆధ్వర్యం లో సుమారు 120 మంది బడి పిల్లల చదువుకు అవసరమైన పుస్తకాలు, పెన్నులతో పాటు త్రాగటా నికి నీళ్ళ సీసాలు, ఆట వస్తువులు, గ్రుడ్డులు, చక్కీలు పంపిణీ కార్యక్రమం జరిగింది. సేవ కార్యక్రమంలో భాగంగా టచ్ సొసైటీ చేపట్టిన ఈ కార్యక్రమంలో బ్రదర్ టోనీ ముఖ్య అతిథిగా హాజయ్యారై పిల్లలకు స్టేషనరీ ఆట వస్తువులను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాకులు బి.లక్ష్మోజి మాట్లాడుతూ బ్రదర్ టోనీ ఆర్థిక సహకారంతో పిల్లలకు స్టేషనరీ, ఆట వస్తువులతో పాటు వారికి అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరకాలంగా పలు గ్రామాల్లో బడి తర్వాత బడి అనే కార్యక్రమం నడిపింప బడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యారంగంలో పిల్లల చదువు, మానసిక, ఆరోగ్య ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చైల్డ్ కేర్ డైరెక్టర్ షెబి బి, కో ఆర్డినేటర్ అప్పారావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. మన్యంలో అభివృద్ధికి రానున్న రోజుల్లో మరిన్ని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# నేటి నుంచి జగనన్న సురక్ష ప్రారంభం

## ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,జూన్ 30,ప్రభాతవార్త

జూలై ఒకటవ తేదీ నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తహశీల్దార్లను, ఎంపిడిఓలను, మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నిర్వహించిన మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ సుమిత్ర కుమార్ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తక్కువ సమయంలో మెరుగైన సేవలు అందించవచ్చని, తద్వారా ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ముందుగానే వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల అవసరాలు గుర్తించి సచివాలయాల ద్వారా 11 రకాల ధ్రువపత్రాలు జారీకి చర్యలు తీసుకున్నారని, సంబంధిత తహశీల్దార్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి సచివాలయ పరిధిలో శిభిరాలు నిర్వహించి అవసరమైన ధృవపత్రాలు జారీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలక్టర్ సూచించారు. ఏర్పాటు చేయనున్న శిభిరాల వివరాలు ముందుగానే ఆయా గ్రామాల పరిధిలో ప్రచారం చేయటంతో పాటు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజల అవసరాలను గుర్తించి టోకెన్ జనరేట్ చేయాలని, అందుకు అనుగుణంగా సంబంధిత డాక్యుమెంట్లతో సచివాలయంలో ఆన్‌లైన్ చేసి వెంటనే వెరిఫికేషన్ చేయాలని, శిబిరం రోజున వారికి ధృవపత్రాలు అందజేయాలని సూచించారు. శిబిరం పరిశరాలు పరిశుభ్రంగా ఉంచటంతో పాటు అవసరమైన షామియాన వేసి త్రాగునీరు, తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అదే విధంగా అవసరమైన కంప్యూటర్, ల్యాప్ టాప్, స్కేనర్, ప్రింటర్ ధృవపత్రాల జారీకి అవసరమైన హై సెక్యూర్డ్ పేపర్, తదితరాలను సిద్ధం చేసుకోవాలని, వీలైనన్ని ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఆధార్ బ్యాంకు ఖాతా లింకేజ్‌కు సంబంధించి కూడా ఒక కౌంటర్ ఏర్పాటు చేసి బ్యాంకర్లను ఆహ్వానించాలన్నారు. ఒక సచివాలయ పరిధిలో శిభిరం నిర్వహించే సందర్భంలో మండలంలోని మిగిలిన సచివాలయ సిబ్బంది, మెటీరియల్‌ను అవసరం మేరకు వినియోగించుకొని శిబిరం సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, సహాయ కలక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, మండల ప్రత్యేకాధికారులు వి.మురళి, కొండలరావు, పి.ఎస్.కుమార్, పి.గోవింద రాజులు, ఎన్.సూర్య లక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కో–ఆర్డినేటర్ సునీల్, మండలాల నుండి తహశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఏకలవ్య పాఠశాలను చింతపల్లి వైటిసి భవనంలో నిర్వహించాలి: గిరిజన విద్యార్థి సంఘం




పాడేరు, జూన్30, ప్రభాతవార్త

కొయ్యూరు ఏకలవ్య పాఠశాలను చింతపల్లి వైటీసీలో నిర్వహించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కిరసాని కిషోర్, బూడిద మాధవరావు పాడేరు ఐటిడిఏ పిఓని కోరారు. ప్రస్తుతం కొయ్యూరు ఏకలవ్య పాఠశాలను తాత్కాలికంగా ఎపిటిడబ్ల్యు రెసిడెన్షియల్ పాఠశాల, కొయ్యూరులో తరగతులు నిర్వహిస్తుండగా, ఆ రెసిడెన్షియల్ పాఠశాల వద్ద నుండి రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని రాజవొమ్మంగి మండలం తాళ్లపాలెం వద్దకు తాత్కాలికంగా మార్చాలని పాడేరు ఐటిడిఏ పిఓ, రంపచోడవరం ఐటిడిఎ పిఓ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసిందన్నారు. అయితే ఏకలవ్య పాఠశాలను మార్చడానికి పిఓ యోచించిన తాళ్లపాలెంలో ఉన్న భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం తాళ్లపాలెనికి రవాణా సదుపాయం గాని, వైద్య సదుపాయం గాని అందుబాటులో లేదు. ప్రస్తుతం పాఠశాల నిర్వహిస్తున్న కొయ్యూరు రెసిడెన్షియల్ పాఠశాల కన్నా తాళ్లపాలెం మారుమూలం కావడంతో తల్లిదండ్రులకు కూడా అసౌకార్యంగా ఉంటుంది. కావున చింతపల్లి ఏకలవ్య పాఠశాలను వైటిసి భవనం వద్ద నుండి ఇటీవలే నూతన భవనాలకు మార్చినందున ఖాళీ అయినా చింతపల్లి వైటిసి భవనాల వద్దకు కొయ్యూరు ఏకలవ్య పాఠశాలను తాత్కాలికంగా మార్చాలని, కొయ్యూరు మండలంలోగల బాలరంలో వెంటనే ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణం చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వెచ్చంగి నాని, వంతల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షా పథకాన్ని విజయవంతంగా నిర్వహించండి : జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు




పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 130 అర్జీలు అందాయి. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఐటిడిఏ ఎపిఓ జనరల్, వి.ఎస్.ప్రభాకర్, డిఆర్ఓ పి.అంబేద్కర్‌లతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని విజయపంతంగా నిర్వహించిన ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు స్పష్టం చేశారు. జూలై 1వ తేదీ నుండి గ్రామ సచివాలయం పరిధిలో అధికారులు పర్యటించి లబ్ధిదారులకు అవసరమైన ధృవ పత్రాలు జారీ చేయాలని సూచించారు. అనంతరం జి.మాడుగుల మండలానికి చెందిన 117 స్వయం సహాయక సంఘాలకు రూ.1కోటి 37 లక్షల 45 వేల బ్యాంకు లింకేజీ చెక్కును పంపిణీ చేశారు. యూనియన్ బ్యాంకు మేనేజర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.వి.ఎస్. శర్మ, డిఆర్ డిఎ పిడి వి.మురళి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.సంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ, లీలా క్రిష్ణ, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్. కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు

పాడేరు మండలం డోకులూరు గ్రామంలో ఉన్న తాగునీటి పథకం మరమ్మతులు చేసి తాగునీటిని అందించాలని సర్పంచ్ కె.సన్నిబాబు వినతిపత్రం సమర్పించారని, జి.మాడుగుల మండలం వంజరి గ్రామ పంచాయితీ సుద్ది గరువు గ్రామానికితాగునీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు పంతాల శ్రీను వినతి పత్రం అందజేశారు. చింతపల్లి మండలం బెన్నవరం గ్రామానికి చెందిన సలభం జయంతి జర్మనీలోని స్టాఫ్ ఉద్యోగానికి దరఖాస్తు చేశారని డుంబ్రిగుడ మండలం కించుమండ గ్రామానికి చెందిన బి.చిన్నయ్య వృద్ధాప్య ఫించను కోసం దరఖాస్తును అందజేశారని డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీలోని వంతర్భ, బరింగబంధ, చెలిమరవలస, కొంతిలి పలస, రంగిని వలస్య, పాము రాయి గ్రామాలకు రోడ్లు నిర్మించాలని పి.ప్రసాదు, జి.రమణ వినతిపత్రం సమర్పించారు. అరకు వ్యాలీ మండలం చినలబుడు పంచాయితీ హట్టగుడ గ్రామం వద్ద 1960సం.లో నిర్మించిన ఆనకట్టు గత ఏడాది మరమ్మతులకు గురైందని దానికి మరమ్మతులు చేపడితే 300 ఎకరాలకు సాగునీరందుతుందని పాంగి రఘునాధ్ కోరారు.


## అంజనాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తనాలు నాటిన విద్యార్థులు



అరకులోయ, జూన్ 30, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంజనాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు విత్తనాలు నాటారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలంలో ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ విద్యార్థులతో అంజ నాస్ ఫౌండేషన్ సహకారంతో టమోట, గోంగూర, బెండకాయ, బీరకాయ, తోటకూర, కొత్తిమీర విత్తనాలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## వైసీపీలోకి భారీగా చేరిన టిడిపి కార్యకర్తలు



మాడుగుల, జూన్ 30, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని శంఖరం పంచాయితీ మామిడిపాలెం గ్రామానికి చెందిన 25 మంది టిడిపి పార్టీ కార్యకర్తలు శుక్రవారం వైసీపీలో చేరారు. వారిలో దారాపత్తి బాలరాజు ఆధ్వ ర్యంలో తార పోతురాజు, సోమెల శ్రీరామమూర్తి, ఉండురు ఈశ్వర్ రావు, చిన్ని గంగమ్మ, జన్ని కన్నయ్య, తదితరులు వారికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో వైసిపి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరడంపై హర్షం వ్యక్తం చేసారు. సమిష్టిగా ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అనువు అని, నూతనంగా చేరిన కార్యకర్తలకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యతిరేఖ మాసోత్సవాలు ముగింపు సందర్భంగా అవగాహన ర్యాలీ



ఎస్.రాయవరం, జూన్ 30, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ఆరోగ్య కేంద్రంతో పాటుగా అన్ని గ్రామ సచివాలయాల్లో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు ముగింపు సందర్భంగా కీటక జనిత వ్యాధులపై అవగాహన శిబిరాలు, ర్యాలీలు నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డా.ఎన్ వాసంతి తెలిపారు. దోమ కాటు.. మనకు చేటు, నివారిద్దాం.. నివారిద్దాం దోమల్ని నివారిద్దాం అనే నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు రాకుండా దోమలు వృద్ధి చెందకుండా అడ్డుకట్ట వేయాలని, అలాచేయలంటే మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇన్‌ఛార్జి నోడల్ పర్సన్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ రేపటి నుంచి అనగా జూలై ఒకటవ తేదీ నుంచి డెంగీ నివారణ మాసోత్సవాలు ప్రారంభమవుతాయని జూలై ముప్పై ఒకటవ తేదీన ముగుస్తాయని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారులు తంటపురెడ్డి నాగేశ్వర రావు, బి.సత్యనారాయణ, పి.హెచ్.న్. ఎం.రత్నసఖి, హెల్త్ విజిటర్ సూర్యకుమారి పలు గ్రామాల సచివాలయ హెల్త్ సెక్రెటరీలు, ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి మారు మూల గ్రామానికి చేరువ చేస్తున్నాం : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



మాడుగుల, జూన్30, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోరి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సుమారు గ్రామాలకు సైతం చేరువ చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దీంతో మారుమూల గ్రామాల్లో ప్రజలు కూడా ఆనందంగా ఉన్నారని ఈ గ్రామంలో కూడా రహదారి రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాడుగుల మండలంలో శంఖరం సచివాలయం పరిధిలోని శివారు గ్రామలైన సూర్యనారాయణపురం, శంకరం, బొడ్డరేవు, రామచంద్రపురం, మామిడిపాలెంలో గ్రామాలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాలను ఎన్నడూ లేని విధంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మెరుగుపరిచి అంచెలంచెలుగా అభివృద్ధి సాగిస్తున్నారని, గతంతో పోల్చుకుంటే మా గ్రామాలకు తన హయంలో ఎన్నో సదుపాయాల అందుబాటులోకి తీసుకొచ్చారని గిరిజన ప్రజలు మంత్రి సేవలను కొనియాడారు. రెండు రోజులు పర్యటనలో భాగంగా మంత్రి 830 గృహాలను సందర్శించి ఈ ప్రాంతాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా 875 మంది లబ్ధిదారులకు సుమారు రూ.6,53,74,699 కోట్లతో సంక్షేమం మారుమూల గ్రామాలలో ప్రతి గడప గడపకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలు పరిశీలించి సామూహిక సీమంతాలు నిర్వహించారు. నూతన అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి ప్రతిపాదనను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ పాఠశాలను పరిశీలించారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను నమోదు చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి వి రామధర్మజ, వైస్ ఎంపిపి టీవీ రాజారాం, కే.శ్రీనివాస్, మండల సచివాలయ కన్వీనర్ బి శ్రీనివాసరావు, ఎంపిడిఒ పివిఎస్‌విఎల్ మీనాకుమారి, శంకరం సర్పంచ్ రమేష్ ఇంకా పలువురు మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం దేశానికే ఆదర్శం: పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి



చింతపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

జులై 1న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న సురక్ష పథకం దేశానికే ఆదర్శమని ఆ పథకం ద్వారా సుమారు 12 రకాల ధృవీకరణ పత్రాలు లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత నివాసంలో చింతపల్లి, జికే వీధి జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, కిముడు శివరత్నంలతో కలిసి స్థానిక పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికలలో మేనిఫెస్టో ఇచ్చిన హామీలను 99% గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్ల ద్వారా గడపగడపకు ప్రభుత్వ పథకాలు అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతృప్తికరంగా ఉన్నారని ఆమె కొనియాడారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు పొందని లబ్ధిదారులను జగనన్న సురక్ష పథకం ద్వారా సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామ వాలంటీర్ల సహకారంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో రెండు గ్రూపులుగా ఇంటింటికి వెళ్లి అర్హులైన వారందరికీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల లతోపాటు అందించడంతోపాటు ప్రభుత్వ పథకాలకు నోచుకోని దూరంగా ఉంటున్న వారిని ఏ కారణం చేత వారికి ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారని వారి వివరాలు క్షుణ్ణంగా తెలుసుకొని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. జగనన్న సురక్ష పథకం జూలై 1 నుంచి జూలై 30 వరకు ఈ పథకం కొనసాగుతుందని మన్య ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాల్సిన అవశ్యకత ఎతైనా ఉందని ఆమె విజ్ఞప్తి చేశారు. గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపిటిసి సభ్యురాలు దాసరి దార లక్ష్మి (పద్మ), తాజంగి దామనపల్లి సర్పంచులు రాజులమ్మ, రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అరకు ఇర్మియా, వసుపరి వరప్రసాద్, వీరోజి త్రిమూర్తులు, చింతపల్లి, గూడెం కొత్త వీధి ఆ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, బొబ్బిలి లక్ష్మణ్, నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, పిండి రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు మెచ్చే- జగనన్న పాలన నచ్చే

## అణువణువున ఆదరణ -మళ్లీ కావాలి సీఎం జగనన్న -ప్రజల నీరాజనాలతో ప్రతి గడపకు తిరుగుదాం -ఉత్సాహంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, జోన్ 30, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి ప్రతి హామీని అమలు చేసి నేడు ప్రతి గడప మెచ్చుకునేలా సంక్షేమ పాలన అందించి రాబోయే ఎన్నికలకు వెళ్ళ బోతున్నట్లు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. దేశ చరిత్రలోనే తాము నూటికి నూరు శాతం హామీల ను నెరవేరుస్తూ మళ్లీ ఆదరించండి అనే రాజకీయ నాయకుడు ఇప్పటివరకు లేరని అంత ధైర్యం, దమ్మున్న వ్యక్తి జగనన్న మాత్రమేనని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జీకేవీధి మండలం రింతాడ సచివాలయం పరిధిలోని ఆసరాడ, కొల్లుపాడు గ్రామాలలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 120 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శిం చి ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేసిన కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ మరికొన్ని ఆర్థిక విషయాలతో కూడినటువంటి వాటిని ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యు లకు గడపగడపలోనూ సాదర స్వాగతం లభించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు తాము పలానా పని చేస్తున్నామని ఎన్నికల్లో హామీ ఇచ్చామో ఇచ్చిన మాటకు కట్టుబడి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో 99.5% హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇక మిగిలిన 0.5% హామీల్ని కూడా నెరవేర్చాలని సంకల్పం ప్రభుత్వంలో ఉందన్నారు. అందుకే జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రేపటి నుంచి ఈ కార్యక్రమంలో భాగంగా అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాల అందని వారికి మళ్లీ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత అభివృద్ధిలనే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలందరి మద్దతును మన్నలను వందకు వంద శాతం పొందాలన్న ఉద్దేశంతో నిరంతరం పనిచేస్తుందన్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేసిందనుకుం టూనే తమను ఆదరించగలమని జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా బహిరంగ సభల్లోనే ప్రజలను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కిముడు శివరత్నం, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, ఎల్ దేముడు, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యిర్మియా, వ్యవసాయ సలహా మండల సభ్యులు పీ.లక్ష్మణరావు, సర్పంచులు బొబ్బిలి లక్ష్మి, దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, చింతపల్లి పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, వ్యవసాయ సలహా మండల చైర్మన్ ఎం.మత్స్యరాజు, ఏఎంసీ డైరెక్టర్ వి.త్రిమూర్తులు, రింతాడ ఎంపిటిసిలు కె.ఈశ్వరమ్మ, ఓం ప్రకాషిణి, మండల ప్రధాన కార్యదర్శి జె.ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు కె.గిరిప్రసాద్, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు వంతల అరుణ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ అంజి, బూత్ కన్వీనర్ ఎస్ రామారావు పాల్గొన్నారు.

# సాహితీ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి...

## మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

నక్కపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

అచ్యుతాపురం సెజ్‌లోని సాహితీ ఫార్మాలో రియాక్టర్ పేలిన ఘటనలో పైలా సత్తిబాబు, ఉప్పాడ తిరుపతి అనే ఇద్దరు కార్మికులు మరణించగా మరో ఐదుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉందన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సాహితీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. రియాక్టర్ పేలి పెద్దఎత్తున మంటలు, దట్టమైన రసాయన వాయువులు కమ్ముకున్నాయి. ఉదయం 11.3గం.లకు రియాక్టర్ పేలితే సాయంత్రం 5గంటలైనా మంటలు అదుపులోకి రాకపోవడంతో చుట్టప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యం ఈ ఘటనకు సంబంధించిన విషయాలను గోప్యంగా ఉంచారన్నారు. కంపెనీలో ఏ షిప్టులో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారో అన్న వివరాలు వెల్లడించలేదు. ప్రమాదాలు జరిగిన ఫార్మా కంపెనీలపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రంగా చర్యలు తీసుకోకపోవడంతో యాజమాన్యాలు తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అచ్యుతాపురం, పరవాడ సెజ్‌ల్లో తరుచూ ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని నివారించే చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గం. భద్రతా ప్రమాణాలు, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం యాజమాన్యాలతో కుమ్మక్కై నిమ్మకు నీరెత్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వాలు ప్రైవేట్ కంపెనీలకు ఇబ్బడి ముబ్బడిగా రాయితీలు ఇచ్చి యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నాయి తప్ప పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రతా విషయాలు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరినప్పుడు మంత్రులు హడావడి చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వత నివారణా చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి, లేబర్ డిపార్టుమెంట్‌లు పూర్తిగా నిర్వీర్యమైయ్యాయి. భద్రతా ప్రమాణాలపై మోనటరింగ్‌లేదు. కార్మిక చట్టాలు కూడా అమలు చేయకుండా కంపెనీ యజమానులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయి. పర్యవసానంగా ఘోరమైన విస్ఫోటనాలకు దారితీసి కార్మికులను బలిగొంటున్నాయి. యాజమాన్యాలు లాభాలపై చూపిన దృష్టి కార్మికుల భద్రతపై చూపడంలేదు. జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ప్రమాదంపై స్పందించి సమగ్రమైన విచారణ జరిపి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేశారు.



# వేడుకగా శ్రీజగన్నాథుని తిరుగు రథయాత్ర



విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

టౌన్ కొత్తరోడ్డు సమీపంలోని శ్రీజగన్నాథస్వామి వారి రథయాత్ర శుక్రవారం సాయంత్రం వేడుకగా జరిగింది. గత పది రోజులుగా టర్నర్ సత్రం ఆవరణలోని కళ్యాణ మండపంలో జగన్నాథుని దశావతారాలను నేత్ర పరంగా ప్రదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం 10 గంటల సమయంలో శ్రీస్వామి వారిని సత్రం బయట ఉన్న రథంపై వేంచేయించారు. సాయంత్రం మేళతాళాలు మంగళవాయిద్యాలతో టర్నర్ సత్రం నుంచి కొత్తరోడ్డు వరకు స్వామివారి తిరుగు రథయాత్రను ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె శిరీష ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు రథయాత్రను ప్రారంభించారు ఆలయ ఈవో పి రాజగోపాల్‌రెడ్డి అర్చకులు జగన్నాథాచార్యులు వివిధ దేవాలయాల ఈవోలు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గోవిందా గోవిందా అంటూ రథాన్ని ఆలయం వరకూ లాగారు.

## పేదలకు గృహాలు, ఇళ్ల స్థలాలివ్వడంలో అగ్రగామి ఆంధ్రప్రదేశ్



### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

పేతలకు ఇళ్ల స్థలాలు, ఇంకా కేవలం రూపాయికే కట్టిన టిడ్కో ఇళ్లు ఇవ్వడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతంలోని అన్ని సర్కార్ల కన్నా చాలా ముందుంది కేవలం ఉన్నతాధికారులకు సంపన్నులకే సొంతమని మెదట్లో భావించిన రాష్ట్ర సొంతమని మొదట్లో మిగతా 11లో

# ఫార్మా పరిశ్రమలో పేలిన రియాక్టర్లు

### - ఇద్దరు మృతి మరికొందరికి గాయాలు - భారీ శబ్దాలు రావడంతో పరుగులు తీసిన జనం - సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు



యలమంచిలి, జూన్ 30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని ఫార్మా పరిశ్రమలో శుక్రవారం రెండు రియాక్టర్లు పేలిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరికొంతమందికి తీవ్ర గాయాలైన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఫార్మా పరిశ్రమలోని రియాక్టర్లు పేలి భారీ శబ్దంతో కూడిన మంటలు వ్యాపించడంతో పరిశ్రమలోని కార్మికులు స్థానికులు భయంతో పరుగులు తీశారు. పెద్దఎత్తున వ్యాపించిన మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక వాహనాల సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఇద్దరు మృతి చెందగా మరికొంతమందికి గాయాలు కావడంతో విశాఖ కెజిహెచ్‌కు సమీప ఆసుపత్రులకు తరలించారు. సుమారు మూడు గంటలకు పైగా మంటలు ఎగిసిపడుతున్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ రెవెన్యూ అధికారులు మంటలను అదుపు చేసేందుకు సమిష్టి కృషి చేశారు. ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు సందర్శించారు. ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి పరిశీలన జరుపుతున్నామని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్సీజెడ్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం ఉదయం అక్కడ సాహితీ ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. దట్టమైన మిగతా 11లో

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన అనకాపల్లి నేతలు



11లో

## అచ్యుతాపురం ఘటన దురదృష్టకరం.. బాధ్యులపై చర్యలు

### -దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి -మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా - రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



11లో

## సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఆగిపోయిన వారికి లబ్ధిచేకూర్చాలి



### ఎంపి విజయసాయిరెడ్డి

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఏదైనా చిన్న చిన్న కారణాలతో ఆగిపోయిన వారికి లబ్ధి చేకూర్చాల్సిన భాధ్యత అందరిపైనా ఉందని వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి వి.విజయసాయిరెడ్డి అన్నారు. తాడేపల్లి పార్టీకేంద్ర కార్యాలయంలో శుక్రారం పార్టీప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో విజయసాయిరెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పార్టీ క్షేత్రస్థాయి కమిటీల నిర్మాణం, జగనన్న సురక్ష కార్యక్రమాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం గురించి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగాజూలై ఒకటి నుంచి మండబల స్థాయి అధికారులు ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో పార్టీ నాయకులు క్రియాశీలకంగా ఉండటం...అలాగే ఈ శిబిరాల్లో పాల్గొనాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి క్యాపులో పార్టీకి కీలక నేతలు క్రియశీలకంగా పాల్గొనేలాగా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు చూడాలని సూచించారు. ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గం పరిధిలోని సచివాలయాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రజలందరిని ఈ శిబిరాలకు ఆహ్వానించి సమీక్షా కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గాల మిగతా 11లో

## ఎటువంటి సమస్యనైనా జగనన్న సురక్ష ద్వారా పరిష్కరిస్తాం

### ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



11లో

## ఎమ్మెల్యే ధర్మశ్రీకి గడప గడపకు చుక్కెదురు...



-ప్రభుత్వ విప్ కరణంను అడ్డుకున్న గిరిజనులు

-రోడ్డు మీదే బైఠాయించిన గిరిజన మహిళల నిరసన

11లో

## విష్ణుమూర్తి అవతారమే జగన్నాథుడు

### జగన్నాథ స్వామిని దర్శించుకున్న నగర మేయర్ దంపతులు



విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

విష్ణు అవతారమే శ్రీ జగన్నాథస్వామి అని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు, 30వ వార్డు కార్పొరేటర్ కోదూరు అప్పల రత్నంతో కలిసి కొత్తరోడ్డులోని జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మేయర్ దంపతులకు స్వాగతం పలికే ప్రతేయక పూజలు జరిపి తీర్థప్రసాదలు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారమే జగన్నధుడని ప్రతి సంవత్సరం ఆషాడ మాసం శుక్లపక్షం రెండోరోజున జగన్నాథుడు రథయాత్ర ప్రారంభమవుతుందని మిగతా 11లో

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి అమర్నాథ్

### -క్షతగాత్రులకు 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా- నిబంధనలు మరింత కఠినతరం చేస్తాం



అనకాపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

అచ్యుతాపురంలో సజ్‌లోని సాహితీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాద స్థలాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టితో కలిసి పరిశ్రమల శాఖ అధికారులు కంపెనీ మిగతా 11లో



74వ వార్డులో గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

11లో






## ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్స్‌లో కొన్ని విభాగాలు విలీనం

### -వార్డు సచివాలయాల ఎమినిటీ కార్యదర్శులకు ఆ బాధ్యతల అప్పగింత -జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో



మీటర్ రీడర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-సమస్యలు పరిష్కరించకపోతే ఛలో విజయవాడ ఆరెకెఎస్‌వి కుమార్ సిఐటియు ప్రధానకార్యదర్శి

11లో

## ఉమ్మడి పౌర స్మృతిపై ముస్లింలు పోరుబాట



విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టదలిచిన ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తూ ముస్లింలు పోరుబాట పడుతున్నట్లు వుడా మాజీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే నార్త్ ఆంధ్ర యునైటెడ్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఎస్ ఏ రహమాన్ చెప్పారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనిఫామ్ సివిల్ కోడ్ ను దాదాపు అన్నీ మతాలు కూడా మిగతా 11లో

## కరెంట్ బిల్లుల పేరిట అమ్మ ఒడికి టోకరా?



- పూరి గుడిసెలలో జీవనం సాగిస్తూ రెండు బల్బులు వాడితే వేలకు వేలు బిల్లు జేబులకు చిల్లు

- లంకపాకలు గ్రామంలో వేలకు వేలు కరెంట్ బిల్లు రావడంతో అమ్మఒడికి నోచుకోని 4 గిరిజన కుటుంబాలు

11లో




## విద్యుత్ వినియోగదారులపై అదనపు కరెంట్ చార్జీల భారం తగ్గించాలంటూ ధర్నా

పాయకరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త




సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం పాయకరావుపేట ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నానిర్వహించారు. విద్యుత్ వినియోగదారులపై అదనపు కరెంట్ చార్జీల భారం తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాబు చార్జీలను రద్దుచేయాలని, స్మార్టుమీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లాకార్యవర్గ సభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి, కాం గ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికారప్రతినిది జగతా శ్రీనివాస్, పాయకరావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జురావు, చీడిపల్లిచక్రవర్తి, దార్ల సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు 10శాతం పెట్టబడితో ముందుకువస్తే 90 శాతం బ్యాంకు రుణసదుపాయం

### నర్సీపట్నం ఉద్యానవన శాఖాధికారిణి జి.రాధిక

నక్కపల్లి. జూన్ 30 ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఆహారశుద్ది పరిశ్రమల స్థాపనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు పట్ల శుక్రవారం నక్కపల్లిలో వెలుగు కార్యాలయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అప్పడాలు వడియాలు పచ్చళ్ళు పొడులు బెల్లం ఉత్పత్తులు మామిడితాండ్ర, టమాటాసాస్, పిండిమర, వంటి అన్నిరకాల ఆహారశుద్ది పరిశ్రమల స్థాపనకు లబ్ధిదారులు కేవలం 10 శాతం పెట్టుబడితో ముందుకొస్తే పరిశ్రమల నిర్మాణవ్యయంలో మిగతా 90శాతం బ్యాంకు రుణసదుపాయం కల్పిస్తారని ఈ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం ఉద్యానవన శాఖాధికారిణి జిరాధిక తెలియజేశారు. అంతేకాకుండా ఈ పరిశ్రమకు ఎపి ఆహారశుద్ది పరిశ్రమల సంస్థ ఉద్యానవనశాఖ ద్వారా 35శాతం రాయితీని కూడా నేరుగా బ్యాంకు ద్వారా రుణానికి జమ చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి వ్యవసాయ శాఖాదికారి ప్రసాద్, వెలుగు ఎపియం ఉష, వెలుగు కోఆర్డినేటర్, ఫుడ్‌ప్రొసెసింగ్ అధికారి అప్పారావు, నక్కపల్లి, పాయకరావుపేట, కోటఉరట్ల రైతు భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న పట్టుబడిన పిడిఎస్ బియ్యం వేలం

పాయకరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాలమేరకు పాయకరావుపేట మండలంలో 6ఎ ద్వారా పట్టబడిన 183.75 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వేలం ప్రక్రియ జూలై 3వ తేదీన జరగనున్నట్టు తహశీల్ధార్ జయప్రకాష్ తెలియచేసారు. వేలంపాటకు ఆసక్తిఉన్నవారు పాయకరావుపేట ఎంఎల్ఎస్ పాయింట్ వద్దకు వెళ్ళి పట్టబడిన బియ్యం నిల్వలను చూసుకునే ఆవకాశం కల్పించినట్లు తెలిపారు. అవసరమైన వారు నిబంధనల ప్రకారం జరగబోయే వేలంపాటకు హాజరుకావచ్చునని తెలిపారు. పట్టబడిన పిడిఎస్ బియ్యం వేలంపాటకు సంబందించిన వివరాలను ఇప్పటికే ఎంఆర్ఓ, ఎంపిడీఓ కార్యాలయాలలో నోటీసు బోర్డులలో పెట్టడం జరిగిందని సందేహనివృత్తికోసం 9293508767 ఈ నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు.

## 1న మేజర్ పంచాయితీలో జగనన్న సురక్ష

పాయకరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ మేజర్ పంచాయితీ కార్యాలయంలో నిర్ణయిత షెడ్యూల్ ప్రకారం తహశీల్ధార్ జయప్రకాష్ టీం ఈనెల 1వ తేదీన జగనన్న సురక్షాకార్యక్రమం నిర్వహించనున్నారు. సర్పంచ్ గారాఉషశ్రీ ఆధ్వర్యంలో పాలకవర్గం సమక్షంలో జరగనున్నట్లు తెలిపారు.

## నేడు పిఎల్‌పురంలో జగనన్న సురక్ష

పాయకరావుపేట రూరల్, జూన్ 30 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో జూలై 1వ తేదీన జగనన్న సురక్షాకార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీఓ సాంభశివరావు తెలియజేశారు. జూలై 1వ తేదీ నుండి 28వ తేదీ వరకూ పేట మండలంలో జగనన్న సురక్షా కార్యక్రమాలకు సంభందించి ఆయా గ్రామాల్లో తేదీల వారీగా షెడ్యూల్‌ను ఇప్పటికే తెలియచెయ్యడం జరిగిందన్నారు. వాలంటీర్లు, గృహసారదులు, సచివాలయ సిబ్బంది వీరంతా జగనన్న సురక్షాకార్యక్రమాలకు సంభందించి ఇంటింటా తిరిగి అవసరమైన ధృవపత్రాలను అవసరార్దులకు ఏవిధంగా అందజేయాలన్న విషయాలు అలాగే ఇందుకు సంభందించిన అంశాలపై ఇప్పటికే వారికి శిక్షణా కార్యక్రమం ద్వారా అవగాహన కలుగచెయ్యడం జరిగిందని ఎంపీడీఓ సాంబశివరావు తెలియజేశారు.

## పీడీఎస్‌వో ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

నర్సీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



పీడీఎస్‌వో ప్రత్యేక సంచికను చోడవరంలో శ్రీసాయి ప్రకాష్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సభకి పీడీఎస్‌వో జిల్లా నాయకులు ఎస్.రుద్రి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో ప్రత్యేక సంచికను శ్రీసాయి ప్రకాష్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బంగారు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ విద్యా రంగ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల ఆలోచించారు. అలాగే డిగ్రీలు తీసుకున్నప్పన్న మేజర్ మైనర్ సబ్జెక్ట్‌ల పద్ధతిని ఇంటర్న్ షిప్ పేరుతో చేస్తున్న గందరగోళాన్ని అలాగే విద్యార్థులు చదువుకుంటూ బయట పన్లు చేసుకున్న పెట్టి కూడా ఆలోచించినట్లే తమ కర్తవ్యాలను నిర్దేశించుకోవాలని తెలియజేశారు. అలాగే సభకి ప్రధాన వక్తగా వచ్చినటువంటి జనసాహితీ జిల్లా నాయకులు ఏ.రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల విలీనం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. పాఠశాలలలో మొత్తం ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులకు గందరగోళం సృష్టిస్తున్నారు. ఉపాధ్యాయులు బదిలీల పేరుతో ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారు. ఇంటర్ కాలేజీలలో డిగ్రీ కాలేజీలలో సరైన సదుపాయాలు లేక పూర్తిస్థాయిలో సిబ్బంది లెక్చరర్లు లేక విద్యార్థులు ఫెయిల్ కావాడుతున్నారు. ఇవన్నీ కూడా నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా జరుగుతున్నాయి. కావున దీన్ని వ్యతిరేకించాలని విద్యార్థులు సమిష్టిగా సమాజంలో వున్న సమస్యల పట్ల స్పందించాలని తెలియజేశారు. పీడీఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులను భర్తీ చేయకుండా కొత్త ప్రభుత్వ రంగ పరిశ్రమలను కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని స్థాపించకపోవడం కారణంగానే నిరుద్యోగ తీవ్రంగా పెరుగుతుందన్నారు. విద్యార్థులకు యువకులకు ఉపాధి బహుళ జాతి కంపెనీలకు అప్పగించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వున్నాయన్నారు. కావున విద్యార్థి లోకమంతా విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాడుతూ అంతమందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుకై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో ఏ.మోనిక, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అరట్లకోట ఎన్ఆర్జీఎస్ పనుల్లో అవినీతి జరిగిందంటూ స్పందనలో ఫిర్యాదు- విచారణ నిర్వహించిన ఎన్ఆర్జీఎస్ ఏపీఓ

పాయకరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త



మండలంలోని అరట్లకోట గ్రామంలో ఎన్ఆర్జీఎస్ పనుల్లో అవినీతి జరిగిందంటూ ఆ గ్రామానికి చెందిన పిక్కినప్పరావు స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం అరట్లకోట గ్రామపంచాయతీ వద్ద ఎన్ఆర్జీఎస్ ఏపీఓ హేమలత విచారణ నిర్వహించారు. అరట్లకోట ఎన్ఆర్జీఎస్ వికర్పి సిహెచ్‌నారాయణ 15 మస్టర్లలో అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదు చేశారు. ఇందులో పనిచేయకుండా మంచానపడిన ఒకవ్యక్తికి అడేవిధంగా నడవలేని మరోవ్యక్తికి ఊళ్లోలేని వ్యక్తులకు మస్టర్లువేసి వికర్పి అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదుచేసారు. ఈ నేపధ్యంలో 15 అంశాలపై విచారణ నిర్వహించారు. ఇందులో 12మంది విచారణకు హాజరుకాగా ముగ్గురు మాత్రం విచారణకు రాలేదు. ఇందులో 10మంది తాము పనుల్లోకి వెళ్లడంలేదన్నది అవాస్తవమని తాము ఎన్ఆర్జీఎస్ పనులు చేయడం వల్లే తమ అకౌంట్లో డబ్బు పడిందని విచారణలో చెప్పారు. ఇద్దరు మాత్రం తమకు జాబ్‌కార్డులు ఉన్నాయని తమకు పనికి వెళ్ళే ఓపికలేక తమ తరుపున తమ బంధువులు వెళుతున్నారని అన్నారు. ఇందులో ఫులుగు సూర్య అనేమహిళ అకౌంట్లో రూ19వేలు పొందినట్లు విషయం వాస్తవమేనని తమ తరుపున తన కోడలు ఎన్ఆర్జీఎస్ పనిలోనికి వెళ్లిందని ఆమె అన్నారు. అదేవిధంగా మారేళ్ళ అప్పలనర్స 72రోజులు పనిలోనికి వెళ్ళినట్లు మస్టర్లువద్దయి. అయితే ఆమెకు బదులు మంగలనేమరేష ఎన్ఆర్జీఎస్ పనులకు వెళ్ళినట్లు విచారణలో అంగీకరించారు. వీరికి బదులు వేరొకరు పనిలోనికి వెళ్లారని అన్నారు. మరోముగ్గురు వ్యక్తులు విచారణకు హాజరుకాలేదు. విచారణ అనంతరం విచారణ రిపోర్టును సంభందించిన అంశాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఏపీఓ హేమలత చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ అప్పలనర్స, ఉపసర్పంచ్ తూముదుమణ, కార్యదర్శి విజయబాబు, వైసిపీనాయకులు తూము వెంకటరమణ, వేమలపూడి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్జీఎస్ ఈసీ వీరబాబు, టెక్నికల్ అసిస్టెంట్ కెంద్రపరావు తదితరులు పాల్గొన్నారు.

## 2న మాలమహానాడు అనకాపల్లి జిల్లాకమిటీ సమావేశం

పాయకరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త

మాలమహానాడు ఏపీరాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంటు న్యాయవాది జెసిరామకృష్ణ నేతృత్వంలో జరగనున్న మాలమహానాడు అనకాపల్లి జిల్లాకమిటీ సమావేశానికి తప్పకుండా హాజరుకావలసిందిగా మాలమహానాడు పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జి గారాజయబాబు కోరారు. శుక్రవారం తెలియచేస్తూ కొత్తూరుగ్రామం జేబీజార్ చాంబర్ వద్ద జూలై 2వతేదీన ఉదయం 10.30 గంటలకు జరగనున్న ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జాతీయగౌరవాధ్యక్షులు మాలమహానాడు, అలాగే సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరికృష్ణస్వరూప్ రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘనాయకులు, కార్యకర్తలు మాలమహానాడు జిల్లాకమిటీ సభ్యులు, నాయకులు తప్పక హాజరుకావాలిసిందిగా గారా జయబాబు విజ్ఞప్తి చేశారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఐ నిరసన

నర్సీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో ముట్టిడి కార్యక్రమం చోడవరం సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు విద్యుత్ సంస్థలను అప్పజెప్పాలని ఆలోచనలో వున్నాయని కేంద్రంలో వున్న బీజేపీ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంలో వున్న వైసీపీ కలిసి ఆదాని కంపెనీకి విద్యుత్ సంస్థని ముట్టచెప్పి పద్దతిలో ఆలోచన పడిందని స్మార్ట్ మీటర్లు బిగించి రీచార్జ్ రూపంలో ప్రజలపై భారం మోపి పద్దతుల్లో నిర్ణయం తీసుకుందని ఏ కరెంట్ మీటర్లు తయారీకి సామర్థ్యం లేని పరిశ్రమతో రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపి స్మార్ట్ మీటర్‌ను 36,500కు కొనుగోలు చేసి ప్రజలపై అదిక భారం మోపి పద్దతిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా దుర్మార్గమని 2013లో సర్‌చార్జిలు 2023లో ప్రజలపై మోపడాన్ని సీపీఐ అనకాపల్లి జిల్లా కార వ్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సర్‌చార్జిలు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్ బిగింపు కార్యక్రమాన్ని విరమించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ చోడవరం సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ఎలక్ట్రికల్ ఏఈ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ సవరాలు గణేష్, రైతు కూలి సంఘం మహిళ సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమాలక్ష్మి, ఆబోతు శ్రీనివాసరావు, సమాదుల దేవి కురువాడ శ్రీను, కానూరు జగదీశ్వరరావు కల్యాణ్, లక్ష్మి సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారెస్టుఅధికారుల దాడులు-రూ.25వేల కలప పట్టివేత

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త



శుక్రవారం పెదవలస అటవీపరిధిఅధికారి జగదీశ్వర్రావు, కొయ్యూరు ఫారెస్టుసెక్షన్ అధికారి సింహాద్రి తమ సిబ్బందితో కలిసి మండలంలోని మంప బీటు పరిధిలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రేవళ్లగ్రామశివారులో తరలించడానికి సిద్ధంగా ఉన్న కలప పట్టుబడింది. పట్టుబడిన కలపలో 13 ఈరుడుసేవ ముక్కలు, 9గన్నరముక్కలు ఉండగా. వీటివిలువ సుమారు రూ.25వేలు ఉంటుందని అధికారులు వివరించారు. ఈ సంధర్భంగా పెదవలస అటవీపరిధి అధికారి జగదీశ్వర్రావు మాట్లాడుతూ-అక్రమకలప తరలించినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో పలువురు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యూరు 'ఏకలవ్య'ను చింతపల్లి వైటిసిలో నిర్వహించాలి

### గిరిజనవిద్యార్థిసంఘం జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు కిశోర్,మాధవరావు

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త




కొయ్యూరు ఏకలవ్యపాఠశాలను చింతపల్లి వైటిసిభవనంలో నిర్వహించాలని పాడేరు ఐడిడిఎపిఒను గిరిజన విద్యార్థిసంఘం జిల్లా అధ్యక్షులు కిరసాని కిశోర్, కార్యదర్శి బూడిద మాధవరావు కోరారు. ప్రస్తుతం కొయ్యూరు గురుకులపాఠశాలలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న ఏకలవ్యపాఠశాలను రంపచోడవరం ఐటిడిఎపరిధిలోగల రాజవొమ్మంగి మండలం, తాళ్లపాలెంవద్దకు తాత్కాలికంగా మార్చాలని పాడేరు ఐటిడిఎపిఒ, రంపచోడవరం ఐటిడిఎపిఓ సంయుక్తంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలిసిందన్నారు. అయితే తాళ్లపాలెంలోని భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయని, తాళ్లపాలెం గ్రామానికి రవాణాసదుపాయం కూడా పెద్దగా లేదని వారన్నారు. దీనివలన విద్యార్థుల తల్లిదండ్రులకు అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఇటీవల చింతపల్లి ఏకలవ్యపాఠశాలను వైటిసిభవనం నుండి నూతనభవనంలోనికి మార్చినందున ఖాళీగా ఉన్న వైటిసిభవనంలోనికి కొయ్యూరు ఏకలవ్యపాఠశాలను తాత్కాలికంగా మార్పుచేసే మంచిదన్నారు. కార్యక్రమంలో గిరిజనవిద్యార్థిసంఘం నేతలు వెచ్చంగినాని, వంతల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఛార్జీల పెంపుపై సిపిఎం నేతల నిరసన

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త



విద్యుత్‌ఛార్జీలు పెంచడాన్ని నిరశిస్తూ శుక్రవారం సిపిఎంనేతలు మండలంలోని కాకరపాడు విద్యుత్‌సబ్‌స్టేషన్‌వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండలకార్యదర్శి సరుమూర్తి సూరిబాబు మాట్లాడుతూ-ఇప్పటికే నిత్యావసరసరుకుల ధరలు విపరీతంగా పెరెగిపోవడంతో సామాన్యప్రజలు ఎంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు స్మార్ట్‌మీటర్లు ఏర్పాటుచేసి ప్రజలపై విద్యుత్‌ఛార్జీలభారం మరింతమోపడం అన్యాయమన్నారు. దీనిపై కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వెనక్కి తగ్గి సామాన్యుడికి విద్యుత్‌ఛార్జీల భారం తగ్గించాలన్నారు. లేకుండా పెద్దఎత్తున ప్రజాందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు ఆందోళనకారులు పాల్గొన్నారు.

## 3న అల్లూరి శతజయంతి ముగింపు ఉత్సవం

కొయ్యూరు, జూన్30, ప్రభాతవార్త



జూలై3న మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు శతజయంతి ముగింపు ఉత్సవాన్ని అల్లూరిసీతారామరాజు యువజనసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు అల్లూరిసీతారామరాజు యువజనసంఘ కార్యనిర్వాహ్క కార్యదర్శి శ్యామలవరలక్ష్మి, సహాయకార్యదర్శి మాకాడబూర్గులయ్య ఒకప్రకటనలో తెలిపారు. ఈ ముగింపు ఉత్సవానికి యువజనసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాలవీరభద్రరావు హాజరవనున్నారని వివరించారు. రాజేంద్రపాలెం అల్లూరిస్మారకమందిరాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దాలన్న డిమాండ్‌తో శతజయంతి ముగింపుఉత్సవాన్ని వేడుకలా నిర్వహించనున్నట్టు వారు వివరించారు.

## మండల సచివాలయాల కన్వీనర్‌గా మురళీకృష్ణ


రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల వైయస్సార్ సిపి మండల సచివాలయాల ఇన్‌చార్జి కన్వీనర్‌గా జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణను నియమిస్తూ పార్టీ కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలియజేసారు. మండలంలో గల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మురళీకృష్ణ అన్నారు. ఈసందర్భంగా వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్ యంపిపిలు చప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు, యంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు మురళీకృష్ణకు అభినందనలు తెలిపారు.

## నేడు రెండు సచివాలయాలల్లో జగనన్న సురక్ష ప్రారంభం

రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో జూలై ఒకటో తేదీన జగన్నన సురక్ష కార్యక్రమంలో భాగంగా శరభవరం, బడదనాంపల్లి సచివాలయాలతో ప్రారంభమవుతున్నట్లు మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఈరెండు సచివాలయాల్లో ఏర్పాట్లను యంపిడిఓ తనిఖీలను నిర్వహించారు. శరభవరంలో జరిగే కార్యక్రమానికి టీమ్ లీడరుగా యంపిడిఓ, బడదనాంపల్లి సచివాలయంలో జరిగే కార్యక్రమానికి తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి టీమ్ లీడర్లుగా వ్యవహరించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలు నుండి సాయంత్రం ఐదు గంటలు వరకూ కార్యక్రమం జరుగుతుందని యంపిడిఓ అన్నారు. అర్హత ఉండి పథకాలు పొందనివారు ఆన్‌లైన్ అర్జీలతో తమకు తెలుపవచ్చునని తెలిపారు.

## ఆరు ప్రాంతాల్లో ఎయిర్ టెల్ సేవలు


రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఆరు ప్రాంతాల్లో ఎయిర్‌టెల్ సెల్ సేవలు అందుబాటులో వచ్చాయని సమాచారం. శరభవరం, ఉర్లాకులపాడు, లోదొడ్డి, గొబ్బిలమడుగు, అనంతగిరి, బడదనాంపల్లి ప్రాంతాల్లో ఎయిర్‌టెల్ సెల్‌టవర్లు నిర్మాణం పూర్తయి సిగ్నల్ పరీక్షలను కూడా నిర్వహించినట్లు తెలిసింది. మారుమూల గ్రామాల్లో సెల్‌సేవలు అందుబాటులో రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆధ్వర్యంలో గంట్యాడ గోవిందరాజు జన్మదిన వేడుకలు

గాజువాక, జూన్30, ప్రభాతవార్త.



జీవీఎంసీ 78వ వార్డు వైసీపీ అధ్యక్షుడు, జీవీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గంట్యాడ గోవిందరాజు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోవిందరాజు వార్డు పార్టీ అధ్యక్షుడుగా ఉంటూ కార్పొరేటర్‌గా పోటీ చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రతీ సంవత్సరం చీరలు పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మార్టుపూడి పరదేశి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి మహేశ్వరరెడ్డి, నక్క వెంకటరమణ, ములకలపల్లి వెంకటేశ్, గంట్యాడ పైడికొండ, కాకినాడ పెంటారావు, దేవిపల్లి సంపూర్ణ, ములకలపల్లి శంకరావు, టేకేటి శ్రీను, డాక్టర్ రాజారావు, వంగలపూడి ఈశ్వరరావు, పిట్టారెడ్డి, మారిటపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుల నుంచి మాకు రక్షణ కల్పించండి

గాజువాక, జూన్30, ప్రభాతవార్త



చట్టివానిపాలెం గ్రామంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతూ అన్యాయంగా భూములను ఆక్రమిస్తున్న కొంత మంది తమ స్దలం పై కన్నేసి డబ్బులు ఇవ్వకపోతే ఇంటి నిర్మాణం జరగనివ్వమని బెదిరింపులకు పాల్పుడుతున్నారని అటువంటి ఆక్రమణదారుల నుండి తమను కాపాడి రక్షణ కల్పించాలని అదే గ్రామానికి చెందిన పల్లా సునీత, పంచదార్ల సత్యవేణి, అప్పలస్వామిల, చట్టి సత్యనారాయణలకు చెందిన వారసులు శుక్రవారం కలెక్టర్‌కు, మేయర్‌కు, స్దానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. 135గజాల పూరిల్లు పడగొట్టి పక్కా ఇల్లు కట్టుకుంటుంటే తమ ఆస్తిని ఆజేయాలని టీడీపీ నాయకులు తమను వేధింపులకు గురిచేస్తున్నారని, మూడు సార్లు కోర్టులో కూడా తమ స్దలాన్ని తామే దక్కించుకున్నామని ఇప్పుటు ఇంటి నిర్మాణం ప్రారంభిస్తుంటే 5లక్షలు వారికి ఇచ్చి కట్టుకోవాలని డిమాండు చేస్తున్నారని లేదంటే ఇంటి నిర్మాణాన్ని చేయనివ్వమంటూ బెదిరిస్తున్నారని బాధితులు తెలిపారు. ఇటువంటి ఆక్రమణదారుల నుండి తమను కాపాడి రక్షణ కల్పించాలని కోరారు.

## శ్రీశ్రీశ్రీ వరసిద్ది వినాయక ఆలయం 21వ వార్షికోత్సవం

గాజువాక, జూన్30, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో సిద్దార్దనగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ వరసిద్ది వినాయక, శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి, ఎ అయ్యప్పస్వామి దేవాలయ సముదాయ 21వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వార్లకి ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ బొండా జగన్ హాజరయి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు అభివృద్ది కమిటీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంభానికి ఆర్థిక చేయూత

గాజువాక, జూన్30, ప్రభాతవార్త.



సింటర్‌ప్లాంట్ డిపార్టుమెంట్‌లో హెచ్ఓడి రవి చంద్రబాబు(హెచ్ఆర్) చైతన్య, అఖిలపక్ష యూనియన్‌లు మద్య జరిగిన ఒప్పందం ప్రకారం కాంట్రాక్టర్ ఎం.రమణరాజు 1.5లక్షల రుపాయలు మృతుడు తల్లి అయిన గొందేశి మహాలక్ష్మీకి చెక్ ఇవ్వడం జరిగింది. వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పెదగంట్యాడ సిద్దేశ్వరం గ్రామానికి చెందిన స్కిల్డ్ కాంట్రాక్టు కార్మికుడు గొందేశి రాజు విధులు నిర్వాహణలో మృతి చెందిన విషయమై శుక్రవారం చెక్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నందికి తాతారావు, నమ్మి రమణ, బైరెడ్డి అప్పారావు, పిట్టారెడ్డి, ధర్మాల రామిరెడ్డి, గొందేశి సత్యారావు, బొడ్డు రాజేష్, హరీష్, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన

గాజువాక, జూన్30, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. వార్డు అధ్యక్షులు బోగాది సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేసీసీ కన్వీనర్ ఇంచార్జి ఎస:ఎండీ గౌస్, యువశ్రీ, ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చోద్యం, లింగంపేటల్లో బోరుబావుల నిర్మాణం

గొలుగొండ జూన్ 30, ప్రభాతవార్త



గడప గడపు కార్యక్రమంలో ఇచ్చిన హామీలు మేరకు చోద్యం, లింగంపేట పంచాయితీల్లో రెండు బోరుబావులు నిర్మిణ పనులు చేపట్టారు. చోద్యంలో వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ, లింగంపుటలో సర్పంచ్ తోకల సంతోష్‌కుమార్ పనులను ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పంచాయితీల్లో అవసరమై ప్రంతాల్లో బోరుబావి నిర్మిస్తామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ఇచ్చిన మాటతో రెండు పంచాయితీల్లో బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చోద్యంలో అంగనవాడీ బవనం వద్ద, లింగంపేటలో సశ్మాన వాటిక వద్ద రెండు బోర్లు శుక్రవారం తవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎంపిపి గజ్జలపు మణికుమారి, బిసి కిర్పోరేషన్ డైరెక్టర్ బొందల రాజుతో పాటు మఖ్యనాయుకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షడు పోతల సత్యనారాయణ, గొంతిన నాని, సలాదుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చోద్యం పశువైద్యశాల డాక్టర్‌గా రామ్మెహనరావు

గొలుగొండ జూన్ 30, ప్రభాతవార్త



గత కోంతకాలంగా చోద్యం పశువైద్యశాలకు శాశ్వత వైద్యాధికారి లేక అవస్ధలు పడుతున్న రైతులకు ఏట్టకేలకు పూర్తి స్ధాయి వైద్యాధికారిగా డాక్టర్ రామ్మెహనరావును ప్రభుత్వం నియమమించినట్లు డాక్టర్ లోచుల రమేష్ తెలిపారు. ఈ మేరుకు చోద్యం పశువైద్యశాలలో డాక్టర్ విదుల్లో చేరి వైస్ ఎంపిపి సుర్ల అదినారాయణ కలలిసారు. గొలుగొండ మండల పశువైద్యాదికారి డాక్టర్ లోకుల రమేష్ విరిని పరిచయం చేసి చోద్యంలో పశువులకు పూర్తి స్ధాయిలో వైద్యం సేవలు అందిస్తారని చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతల సత్యనారాయణ,సిబ్బంది పాల్గోన్నారు.

## మెరుగైన సేవలకు సిబ్బంది కృషిచేయాలి- ఆశాలకు కొత్త యాప్‌లపై సూచనలు

### డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌ఓ ప్రశాంతి

గొలుగొండ జూన్ 30, ప్రభాతవార్త



అర్యోగ కేంద్రాల్లో రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందకు సిబ్బంది కృషిచేయాలని జిల్లా డిప్యూటీ డియంఅండ్‌హెచ్ఓ ప్రశాంతి అన్నారు. గొలుగొండ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని అమె శుక్రవారం దర్శించారు. వైద్యాలయంలో అందుతున్న సేవలు వివరాలు,ఓపి నమెదును పరిశీలించి అనతరం వైద్య సిబ్బందికి పలు సూచలను చేసారు. ప్రభుత్వ అదేశాలను తప్పక పాటించి,గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్యశిభిరల్లో రోగులకు తగిన వైద్యంతో పాటు నిత్యజీవనంలో మార్పులను అవగాహన చేసుకోని మోలిగేలా చూడాలన్నారు. అలాగే అశాలను సద్వినియెగం చేసుకోని ప్రభుత్వం అందిచిన నూతన విదానతంతో అనుసందానం అయ్యేలా చూడాలన్నారు. కోత్తగా అందించిన సెల్‌ఫోన్లుల్లో యాఫ్ ఏవింగా నియెగంచాలో శిక్షణ ఇవ్వాలన్నారు. అరోగ్యశాఖ ప్రవేశపెట్టిన యాఫ్‌లను సఫలీకృతం చేయాలన్నారు. అత్యవసర వైద్యసేవలు అన్ని వేళలలా అందేలా చూడాలని డాక్టర్ శ్యామ్‌కుమార్, శైలజలకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## ఆయుష్మాన్ హస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం

సింహాచలం, జూన్ 30, ప్రబాతవార్త

గిరిపౌర్ణమి సందర్భంగా ఆయుష్మాన్ హస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాం అని సి.ఇ.ఓ క్రి. స్వామి తెలియజేశారు. గిరి పౌర్ణమి సందర్భంగా సుమారు లక్ష మంది వైద్యం, పాలు, మందులు భక్తులకు అందజేస్తారు. 24 గంటలు శిభిరం వద్ద డాక్టర్స్ అందుబాటులో ఉంటారు అని తెలియపరిచారు. అదే విధంగా ఉచిత అంబులెన్స్ సేవ సమకూరుస్తున్నారు.

## 69వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించిన ఆడారి

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం 89వ వార్డు ఎల్లపువాని పాలెం నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏపిఎంఎస్ఎంఈడిసి. విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం 57వ వార్డు ఓల్డ్ ఐటిఐ జంక్షన్ గణపతి నగర్, కంచరపాలెం లో నిర్వహించారు. మధ్యాహ్నం 58వ వార్డు లో పోర్ట్ ఆధ్వర్యంలో గులివిందల కృష్ణ పుట్టిన రోజు వేడుకల నందు కూడా పాల్గొన్నారు. అనంతరం పిలకవానిని పాలెం లో కాశివెంకటరామకృష్ణారెడ్డి సతీమణి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం మురిపాలెం పుడా లే ఔట్ నందు విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్ సమక్షంలో ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. 59వ వార్డు, 91వ వార్డు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు బ్రోచర్ ను అందించారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల సచివాలయం కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ-రాయగడ లైన్‌లో ఇంటర్‌జోనల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త



విశాఖపట్నం-రాయగడ లైన్‌లో ఇంటర్‌జోనల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించారు. ఈస్ట్ సెంట్రల్ రైల్వే, హాజీపూర్ నుండి ప్రిన్సిపల్ ఛీఫ్ సేఫ్టీ ఆఫీసర్ అండ్ ప్రిన్సిపల్ ఛీఫ్‌కమర్షియల్ మేనేజర్ శివకుమార్ ప్రసాద్ నేతృత్వంలోని ప్రత్యేక భద్రతా ఆడిట్ బృందం విశాఖపట్నం-రాయగడ సెక్షన్‌లోని ప్రధాన స్టేషన్లు, లెవెల్ క్రాసింగ్‌లలో భద్రతా అంశాలను తనిఖీ చేసింది. రైల్వే సురక్షిత నిర్వహణకోసం అన్ని నియమాలు, మార్గదర్శకాలు అమలును నిర్ధారించడానికి రైల్వే అధికారుల మల్టీ డిసిప్లినరీ బృందం ద్వారా ఇంటర్ జోనల్ సేఫ్టీ ఆడిట్‌లు క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నాయి. సేఫ్టీ ఆడిట్ బృందం విశాఖపట్నంలోని ఓవ్ ఎక్స్ఛేంజ్ యార్డ్ (ఫ్రైట్ డిపో), డీజిల్ లోకోషెడ్ (అగ్మెంటెడ్ పోర్షన్)లను తనిఖీ చేసింది.



## హ్యాండ్లూమ్ శారీ వాక్ బ్రోచర్ ఆవిష్కరించిన నగర మేయర్

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



స్పిరిట్ ఆఫ్ వైజాగ్ తరపున నేషనల్ హ్యాండ్లూమ్ డే సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ వద్ద 3కె రన్ నిర్వహించడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనే ఆమె చాంబర్లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్ ఉషా చేతుల మీదుగా స్పిరిట్ ఆఫ్ వైజాగ్ బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్పిరిట్ ఆఫ్ వైజాగ్‌సొసైటీ ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ శారీ డే సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ విశ్వం ప్రియ ఫంక్షన్ హాల్ నుంచి 3కె రన్ ఆగస్టు 6తేదీ ఉదయం 6గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందులో పాల్గొనేవారు 15సంవత్సరముల నుంచి 75 సంవత్సరాలలోపు వారు పాల్గొంటారని దీని కొరకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.డిస్పిరిట్ఆఫ్‌వైజాగ్.కమ్ లో రూ. 100శాతం రిజిస్ట్రేషన్ ఫీజు ఆగస్టు 2వ తేదీ లోపు చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో స్పిరిట్ ఆఫ్ వైజాగ్ ప్రెసిడెంట్ వై సిహెచ్ దొర సెక్రటరీ సుధావర్ధిశ్రీ మెంబర్లు సంగీత, వై వి వి సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, హారిక శ్రీనివాస్, మహంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో ఇంటింటికి టీడీపీ మేనిఫెస్టో



ఆరిలోవ, జూన్ 30, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు శుక్రవారం స్థానిక 9వ వార్డు పరిధిలోగల వినాయక నగర్, సింహగిరి కాలనీలో వార్డు ఇంచార్జ్ బుద్దిమారి గోవింద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షులు బాదర బాలరాజు, ఒమ్మి పోలరావు, ఫణీంద్ర నాయుడు, మల్లేశ్వర్లు, రాయి అప్పాజీ, సియ్యాద్రి శ్రీను పాల్గొన్నారు.

## 10వ వార్డులో సురక్ష సర్వే

ఆరిలోవ, జూన్ 30, ప్రభాతవార్త



వైసిపి ఆర్‌సీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆదేశాలు మేరకు శుక్రవారం స్థానిక 10వ వార్డు పరిధిలోగల సుందర్‌నగర్ ప్రాంతంలో 25వ సచివాలయం కన్వీనర్ కంట్రెడ్డి కన్నబాబుతో పాటు గృహసారధిలు కలిసి ఇంటింటికి వెళ్లి సురక్ష సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సైనికుల్లా పనిచేయాలి

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



వాలంటీర్లు సైనికుల్లా పని చేయాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే బాధ్యత వాలంటీర్లదే అని ఏపిఎంఎస్ఎంఈడిసి, విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాల్సిన బాధ్యత మీదే అని జోన్-5లో నూతనంగా నియమితులైన వాలంటీర్లకు వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శుక్రవారం తన కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి పూర్తి నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకుక మధ్య వారదులుగా వాలంటీర్లు పనిచేయాలని ఈసందర్భంగా సూచించారు. వాలంటరీ వ్యవస్థపై వస్తున్న అసత్యప్రచారాలను ఎవరు నమ్మవద్దని ఈసందర్భంగా ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సిపీ సాధించి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వాలంటరీ వ్యవస్థకు అధ్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి అధికారితో కలిసి కృషి చేసిన బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, రీజినల్ కేడియం అధ్యక్షులు బద్రీనాథ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ నెంబర్ మాధవి కార్పొరేటర్లు వైఎస్ఆర్సిపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, జూన్ 30 , ప్రభాతవార్త



స్థానికంగా వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఏ సమస్య ఉన్న నాదృష్టికి తీసుకురావాలని ఏపిఎంఎస్ఎంఈడిసి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం విశాఖ జోన్-5 లో చేపట్టిన సివిల్ వర్క్ ప్రగతిపై జీవీఎంసీ అధికారులు వార్డు కార్పొరేటర్లు కాంట్రాక్టర్లు జీవీఎంసీ ఉపమేయర్ శ్రీధర్ తో కలిసి ఆడారి ఆనంద్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నిధులు మంజూరు విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని కాంట్రాక్టర్లు కు ఈసందరర్భంగా తెలిపారు. వార్డుల్లో జరగవలసిన అభివృద్ధి పనులు గురించి నివేదిక ఇవ్వాలని ప్రతి వార్డు కార్పొరేటర్ ను అధ్యక్షులును ప్రత్యేకంగా కోరారు. ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు



ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు కార్పొరేటర్లు వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు కాంట్రాక్టర్లు తదితరలు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో 'భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్ర

### తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

జగదాంబ, జూన్30, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు నుండి రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా. ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో 55వవార్డు నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానికవార్డు నుండి కోలాటాలు, డప్పులతో నృత్యాలు, తెలుగుదేశంపార్టీ జెండాలు, బెలూళ్ళతో పచ్చదనం వెల్లివిరిసేలా భారీ ర్యాలీవిశాఖ ఉత్తర నియోజవర్గంలో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమానికి భారీ ర్యాలీగా తరలివెళ్ళారు.

## 2వ హిందీ చిత్రగీతాల సంగీత విభావరి

### ముఖ్యఅతిధి డిఆర్‌ఎం అనూప్‌సత్పతి



జగదాంబ, జూన్30, ప్రభాతవార్త

రాగమయి సంగీత సంస్థ ఆధ్వర్యంలో జూలై 2వ తేదీన నగరంలోని డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం కాన్ఫరెన్స్ హాల్లో సాయంత్రం 6 గంటలకు 'ఆజా సామ్‌హానే ఏ' శీర్షికతో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కందర్పరాధ తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను డిఆర్‌ఎం చాంబర్‌లో డిఆర్‌ఎం అనూప్ సత్పతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌ఎం అనూప్‌సత్పతి ముఖ్యఅతిథిగా హాజరౌతారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు కొణతాలరాజు, రాగమయి సంస్థ గౌరవ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ , మెలోడిక్రియేటర్స్ అధినేత సిహెచ్. వి. సత్యనారాయణ, రాగమయి అధ్యక్షురాలు కందర్పరాధ, గంటి అభినయ్, పబ్లిసిటీ ఇన్‌చార్జి జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

ఆరిలోవ, జూన్ 30, ప్రభాతవార్త



సాగర్‌నగర్ ప్రాంతంలో ఉన్న జ్యూస్ షాపులో ఓ యువకుడు ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సాగర్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మల్కాపురంకు చెందిన బానాల లక్ష్మణ్(19) అనే యువకుడు గత కొన్నిళ్ళ నుండి సాగర్‌నగర్‌లో ఉన్న వినాయక జ్యూస్ అండ్ మిల్క్‌షేక్ షాపులో పనిచేస్తూ షాపు యజమాని అయిన నాగిరెడ్డి ఇంటి వద్దనే లక్ష్మణ్ ఉండేవాడు. గురువారం రాత్రి యజమాని వద్ద నుండి షాపు తాళం తీసుకొని పడుకునేందుకు వెళ్ళి పోయాడు. ఉదయాన్నే షాపు షెటర్ తెరచి చూసేసరికి షాపులో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉడడంతో ఆరిలోవ పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో మృతిచెందిన లక్ష్మణ్‌ను పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్ఐ అప్పారావు ధర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపి ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం



కశింకోట, జూన్ 30 ప్రభాతవార్త

అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో ప్రధానమంత్రి నరేం ద్ర మోడీ తొమ్మిది సంవత్సరాలు సేవా సుపరిపాలన పేదల సంక్షేమంపై ఇంటింటికి తిరిగే కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా మాజీ అధ్యక్షులు పొన్నగంటి అప్పారివు న్యాయకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిజగా జిల్లా ఇంచార్జ్ వై. మాలకొండయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా చేసి కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులతో మాట్లాడుతూ కేంద్ర పభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలలో 95% నిధులు కేటాయించి పేద ప్రజలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన జలజీవన మిషన్ కిషన్ సన్మాన్నిధి వంటి ఎన్నో సంక్షేమ కార్యమ్రాలను తీసుకొచ్చారని అన్నారు. ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని ఏర్పాటు చేయాలని టిట్కో ద్వారా ఇల్లులు కేటాయించారని అన్నారు. ఈ క్యాక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చదరం నాగేశ్వరరావు నియోజకవర్గ కన్వీనర్ బొడ్డేటి నాగేశ్వరరావు మండలం ప్రధాన కార్యదర్శి అప్పికొండ అప్పారావు, చిట్టి బాబు, ఈశ్వరరావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాతో ఇంటింటా తిరిగిన టిడిపి నేతలు

కొయ్యూరు, జూన్ 30, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ళ పంచాయతీ పరిధిలో బూదరాళ్ళ, బాలరేవుల గ్రామాల్లో శుక్రవారం మండల టిడిపి పార్టీ ప్రదాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి తోట దొరబాబు ఆధ్వర్యంలో బూదరాళ్ళ పంచాయతీ ఇన్‌చార్జి కూనిశెట్టి చంద్రరావు అధ్యక్షతన ఇంటింటా ఓటర్ల జాబితాతో టిడిపి శ్రేణులు తిరగడటం జరిగింది. ఓట్లు ఉన్నాయా లేదా అని పరిశీలించి, కొత్తగా ఓటర్లుగా చేరడానికి నిబంధనలను అవగాహన కల్పించారు. 18 సం. నిండిన ప్రతీ ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రదాన కార్యదర్శి సూచించారు. ఈకార్యక్రమంలో నల్లగొండ యూనిట్ ఇన్‌చార్జి లోతా సింహాచలం, బూదరాళ్ళ బూత్ కన్వీనర్లు మాదల బుజ్జిబాబు, పాతూను లోవరాజు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్‌రాజు

అగనంపూడి, జూన్ 30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జూలై 1 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న జగనన్న సురక్ష పథకాన్ని అర్హులైన లబ్ధిదారు లందరూ సద్వినియోగం చేసుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు కోరారు. శుక్రవారం సా ధ్నిక జయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన హామీలునువందశాతం అమలు చేసిన దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి అని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి వారి కుటుంబంలో ఆనందం నింపిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. ఇప్పటికే లబ్ధిదారులందరికీ సంక్షేమ పథఖాలు వర్తింపచేసామన్నారు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే జగనన్న సురక్ష పథకంలో భాగంగా వారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయనున్నారు. ప్రజలకు అవసరమైన అన్ని ధ్రువపత్రాలను ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చే విధంగా జగనన్న సురక్ష పథకాన్ని తీర్చిదిద్దామన్నారు. శనివారం పరవాడ సచివాలయం 1లో తాను స్వయంగా పాల్గొని లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశామని ఏ సంక్షేమ పథఖం కావాలన్నా తమ చుట్టూ తిప్పించుకునే వారని విమర్శించారు కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగ లబ్ధిదారుడికే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశారని అన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే జగనన్న సురక్ష పథకంలో భాగంగా సంక్షేమ పథకాలు పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పైలా శ్రీనివాసరావు, కోఠాన రాము, ఇల్లపు ప్రసాద్ అప్పికొండ మహాలక్ష్మీ, నాయుడు, కింతాడ ఈశ్వరరావు, పూర్ణానంద శర్మ, బండారు కృష్ణ బాబు, పైలా జూనియర్ అప్పలనాయుడు, చిరికి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌డిపి విశాఖ జిల్లా అధ్యక్షురాలిగా బల్ల భానుమతిభాను నియామకం



జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త

భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ (బిఎస్‌డిపి)కార్యాలయంలో శుక్రవారం పార్టీ వ్యవసా ధ్పక అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం చేతుల మీదుగా భారత సమాజ్ డెవలప్‌పార్టీ విశాఖజిల్లా అధ్యక్షురాలిగా బల్లభాను మహిళను అధ్యక్షులుగా నియమించారు. జిల్లా ఇన్‌చార్జి చెంగల చిన్నారావు ,గండిరాజేశ్వరి మహిళా ప్రతినిధి కార్యక్రమంలో ఈ నియామకం జరిగింది. విశాఖనగరంలో అనేక సేవాకార్యక్రమాలుచేస్తు పేదవారి గుండెల్లో నిలిచిపోతూ సమసమాజంకోసం ఎంతో పాటుపడిన వ్యక్తి బల్లభానుమతిభాను. అటువంటి మహిళలు భారత సమాజ్ డెవలప్‌పార్టీకి ఎంతైనా అవసరమని చింతాడసూర్యం పేర్కొన్నారు. కాపు కులానికిచెందిన బల్లభానుమతిభాను పార్టీ అభివృద్ధికి, సమాజసేవకు అంకితమై సేవలందిస్తానని, తనకు ఈ పదవి ఇచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడసూర్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ యాంటీ క్వకేరీ కమిటీ చైర్మన్‌గా

### డాక్టర్ తమర్భ నరసింగరావు నియామకం





పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ పాలక వర్గ సమావేశం ఆగస్టు నెలాఖరులో అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేయగా కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ కౌన్సిల్ హాల్ లో కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడిల్ కౌన్సిల్ పాలక వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గిరిజన ప్రాంతంలో వైద్య రంగంలో నెలకొని ఉన్న పలు అంశాలను ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు. అలాగే ప్రతీ రెండు నెలలకు జరిగే కౌన్సిల్ పాలక వర్గ సమావేశం ఈ సారి అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఏర్పాటు చేయాలని డాక్టర్ నరసింగరావు కోరగా దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించాలని ఆగస్టు నెలాఖరులో పాడేరులో సమావేశం ఉండే అవకాశాలు ఉన్నాయన్నారు. కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రంలో తప్పుడు ధృవపత్రాలతో మెడికల్ ప్రాక్టిస్ చేసే వారిపై కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకునేలా ఈ సమావేశంలో కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డి ఎపి స్టేట్ యాంటీక్వకేరీ కమిటీని నియమించారు. ఈ కమిటీ చైర్మన్‌గా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ తమర్భ నరసింగరావును నియమించారు. అలాగే ఉత్తరాంధ్ర కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ అచ్యుత్‌ను నియిమించినట్లు డా. నరసింగరావు వెల్లడించారు. నూతరంగా నియమించిన కమిటీ రాష్ట్రంలో ఎక్కడైనా నకిలీ ధృవపత్రాలతో మెడికల్ ప్రాక్టిస్ చేస్తున్న క్లీనిక్‌లపై విచారణ జరిపి ఆ నివేధికను రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌కు నివేధిస్తే నకిలీ ధృవపత్రాలతో ప్రాక్టిస్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని డా. నరసింగరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాంబశివరెడ్డికి కౌన్సిల్ సభ్యులు డా. నరసింగరావు, డాక్టర్ అచ్యుత్, కౌన్సిల్ సిబ్బంది, హెల్త్ యూనివర్సిటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో గిరిజనులకు విశేష వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ తమర్భ నరసింగరావు

### జిల్లా ఆస్పత్రిలో మేజర్ ఆపరేషన్లకు శ్రీకారం



పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త:

గిరిజన ప్రజలకు తన వంతుగా వైద్య సేవలు అందించాలనే ధృఢసంకల్పంతో గత 20 సంవత్సరాలుగా వివిద రూపాల్లో ఈ ప్రాంతానికి గిరిజనులకు వైద్య సేవలు అందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్న వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు. డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ నరసింగరావు అందిస్తున్న వైద్య సేవలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచి జిల్లా ఉన్నతధికారుల వరకూ ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. ముంచంగిపుట్టు మండలం పెదగూడ స్వగ్రామానికి చెందిన డాక్టర్ తమర్భ నరసింగరావు ఎంబిబిఎస్ చేస్తూ గైనిక్ విభాగంలో పిజి చేసారు. మారుమూల గిరిజన గ్రామం పెదగూడ చెందిన తమర్భ నరసింగరావు వైద్యుడుగా పట్టాతీసుకుని వైద్య వృత్తిలో చేరారు. గిరిజనులకు తర వంతుగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తనదైన పంధాలో ముందుకు వెళ్తున్నారు. గైనిక్ డాక్టర్‌గా పలు ఆస్పత్రుల్లో సేవలను అందించారు. గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఈప్రాంత గిరిజనులకు వైద్యసేవలు అందిస్తూ వస్తున్నారు. డాక్టర్ నరసింగరావు కు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పతీమణి కావడంతో పాడేరు వచ్చి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో పాడేరు జిల్లా ఆస్పత్రిలో అత్యాధునిక హంగులతో అభివృద్ధి చెందుతూ వస్తూ ఉంది. పాడేరు ఏరియా ఆస్పత్రిగా ఉన్న పాడేరు ఆస్పత్రి జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ అయింది. దీంతో మైదాన ప్రాంతాలకు ధీటుగా పాడేరు జిల్లా ఆస్పత్రి రూపుదిద్దుకుంది. అంతేకాకుండా పాడేరు జిల్లా ఆస్పత్రిలో సివిల్‌అసిస్టెంట్ సర్జన్‌గా గైనిక్ విభాగ అధిపతిగా డాక్టర్ తమర్భ నరసింగరావును ప్రభుత్వం ఇటీవల నియమించింది. దీంతో ఆస్పత్రిలో పేద గిరిజన ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరచే విధంగా తన భార్య ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఎప్పటి కప్పుడు సమస్యలు వివరిస్తూ పాడేరులో శస్త్ర చికిత్సలు చేయడానికి వీలుగా ఆపరేషన్ ధీయేటర్‌తో పాటు వైద్యలనునియమించేలా ప్రభుత్వంతో చర్చించి మంజూరు చేయాలకి కోరడవంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ, సంబందిత మంత్రిలో ఉన్నతధికారులతో మాట్లాడి శస్త్ర చికిత్సలు పాడేరు ఆస్పత్రిలో నిర్వహించేలా కృషి చేసారు. ఈ శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి అవసరమైన ధీయేటర్ ఏర్పాటుకు డాక్టర్ నరసింగరావు కృషి ఎంతైనా ఉంది. దీంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో మేజర్ ఆపరేషన్లు సైతం ప్రస్తుతం జరుగుతున్నాయి. డాక్టర్ నరసింగరావు గైనిక్ నిపుణులు కావడంతో జనరల్ సర్జరీలు, అలాగే ఎముకలకు సంబందించిన ఆపరేషన్లు, అంతేకాకుండా కుటుంబ సంక్షేమ ఆపరేషన్లు పాడేరు జిల్లా ఆస్పత్రిలో జరుతున్నాయంటే తన సతీమణి ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి సహకారంతో అన్ని సౌకర్యాలు జిల్లా ఆస్పత్రిలో ఉండేలా కృషి చేయడమే కాకుండా కార్పోరేట్ ఆస్పత్రిలోనే అందుబాటులో ఉండే ఎముకలు, మహిళలకు మేజర్ ఆపరేషన్లు అందుబాటులోకి తీసుకురావడం, అలాగే మహిళల కడుపులో కాసే కణితులను ఆపరేషన్ చేసి బయటకు తీసి ప్రాణాలను కాపాడుతూ వస్తూ పేద గిరిజనులకు వైద్య రంగంలో డాక్టర్ నరసింగరావు సేవలను అందిస్తూ వస్తున్నారు. శస్త్ర చికిత్సలు తోటి వైద్య నిపుణుల సహకారంతో డాక్టర్ నరసింగరావు చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్నతస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా శ్రీమల్టీస్పెషాలటీ హస్పటిల్ ఈ మద్యనే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనితో ప్రారంభోత్సవం కూడా చేయించారు. దీంతో జిల్లా కేంద్రంలో మరింత అత్యాధునికి వైద్య సేవలు అందించాలనే ఈ ఆస్పత్రిని ఇక్కడ ఏర్పాటు చేసారు. గిరిజనులకు గత 20 సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలు అందిస్తూ రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా డాక్టర్ తమర్భ నరసింగరావు ప్రభాతవార్తకు తెలిపారు. గిరిజనులకు శాశ్వతంగా వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విజ్ఞాప్తితో పాడేరులో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నారని వచ్చే ఏడాది నుంచే మెడికల్ కాలేజీ తరగతులు కూడా ప్రారంభం కానున్నాయని డాక్టర్ నరసింగరావు తెలిపారు. ఈ కాలేజీ పాడేరులో ఏర్పాటు చరిత్రాత్మకంగా మిగిలిపోతుందని నరసింగరావు ఆశా భావం వ్యక్తం చేసారు.

## తెదేపా పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ బూత్ ఇన్‌చార్జిల సమావేశం



యలమంచిలి, జూన్ 30, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మున్సిపాలిటీ బూత్ ఇన్‌చార్జిలతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బూత్ ఇన్‌చార్జ్ లందరికి దిశా నిర్దేశం చేశారు. ఎలక్షన్‌కి ఇంకా 8 నెలల కాలం ఉందని బూత్ ఇన్‌చార్జ్ తమ బూత్‌లలో ఉన్న ఓటర్లను పరిశీలించి, దొంగఓట్ల ను తీసివేయాలని, అదేవిధంగా కొత్త ఓటర్లను చేర్పించాలని సూచించారు. బూత్ నెం.61 కొత్తపాలెంలో పరిశీలించగా ఒకే డోర్ నెంబర్‌పై (డోర్ నెం33) సుమారు 170 ఓటర్లు ఉండడం ఇది ప్రభుత్వ యంత్రాంగం అసమర్థతని చెప్పారు. ఓటర్ లిస్టులో ఇలాంటి అవకతవకతలు ఎన్నో ఉన్నాయని దీనిని బూత్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు కనిపెట్టి సరిచేయాలని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథం బస్సు యాత్రలో భాగంగా యలమంచిలిలో టిడ్కో ఇల్లు దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేసిన, దానికి సమాధానంగా ప్రభుత్వ యంత్రాంగం దిగివచ్చి లబ్ధిదారులకు తమ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే టిట్కో ఇళ్లలో నిజమైన లబ్ధిదారులకు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటానని ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరావు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రటరీ ఆడారి రమణబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఆడారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొఠారి సాంబశివ, ఐటీడీపి ఇన్‌చార్జి పెయ్యాల రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు గొర్లె బాబురావు పిల్ల గంగాధర్, కరణం రవికుమార్, డి.శంకర్, ఎస్.రమణబాబు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల



ఎస్.రాయవరం, జూన్ 30, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని 33/11 కెవి కొరుప్రోలు సెక్షన్ పరిధిలో గల గుడివాడ, పెదఉప్పలం, చినఉప్పలం, లక్ష్మీపతిరాజు పేట, బంగారమ్మపాలెం, రేవుపోలవరం, కొత్త పోలవరం గ్రామాల్లో నేడు అనగా శనివారం ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయ మేర్పడుతుందని ఏఈ బి.గోపి తెలిపారు. ఈఈ రాజశేఖర్ ఆదేశాల మేరకు సోముదేవపల్లి, గుడివాడ ఫీడర్లలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని కాబట్టి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని ఆయన తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ వీరయ్య



యలమంచిలి, జూన్ 30, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తేరువుపల్లి సచివాలయం నందు నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమంనకు యలమంచిలి మండలం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణ్, (డీఎఫ్ఓ, అనకాపల్లి) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వీరయ్య శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ఆవశ్యకతను తెలుపుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పత్రాలతో రేపు జరగబోయే సభకు హాజరయ్యి జగనన్న సురక్ష కార్యక్రమం సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అందుకుగాను వాలంటీర్లకు సెక్రటరీలకు ఇతర అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గ్రామ పెద్దలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ఎస్సీ జెడ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై దర్యాప్తు జరిపి కంపెనీపై

## తగిన చర్యలు తీసుకొని బాధితులను ఆదుకోవాలి : ఏఐటీయూసీ

నక్కపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

ఎస్సీ జెడ్‌లో కంపెనీల ముఖ్యంగా ఫార్మా కంపెనీల్లో భద్రతా లోపాలు వలన అమాయక కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆ కంపెనీలపై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు శుక్రవారం గన్నేట్ ఏసుదాసు మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ప్రమాదంలో చనిపోయిన బాధితులను రూ.50 లక్షలు చొప్పున ఇవ్వాలని గాయపడిన వారికి ఆదుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఏసుదాసు డిమాండ్ చేశారు.

## ప్రధానోపాధ్యాయులకు ఘన వీడ్కోలు



భీమునిపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలో బోయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యాబోధన అందించినటువంటి ప్రధానోపాధ్యాయులు వెంకట్రావుకు గంభీరం వైస్ ఎంపీపీ బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, నాయకులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ బోయపాలెం గ్రామంలో ఉన్న పాఠశాలలో పిల్లలకు విద్యాబుద్ధులు మంచి నడవడిక, క్రమశిక్షణ ద్వారా పిల్లలను విద్యావంతం చేయడంలో తమవంతు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పాడ సూరిబాబు, మాజీ ప్రెసిడెంట్ తెడ్లాపు గోవింద్, స్కూల్ సిబ్బంది విద్యార్థుల ఆధ్వర్యంలో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## మురికి నీరు వెళ్లే మార్గానికి మోక్షం గ్రామ ప్రజలు హర్షం



భీమునిపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

భీమపట్నం మండలం, తాళ్లవలస పంచాయితీ, ఎస్సీ కాలనీ అంబేద్కర్ బొమ్మకు ఆనుకుని ఉన్న ఎన్‌హెచ్-16 రోడ్ కాలువలో మురికి నీరు వెళ్లక అక్కడే ఉండటం వల్ల 11 వార్డు గ్రామస్తులకు చాలా ఇబ్బందికరంగా మారింది.ఈ సమస్యను పరిష్కరించమని గ్రామ ప్రజలు అయిన టొంపల శ్రీనివాసరావు చాలామంది స్థానిక నాయకులకు సమస్య చెప్పుకున్నా సరే ఎవరు పట్టించుకోకపోవడంతో జై భీమ్ బహుజన సేవా సంగం ముఖ్య సలహాదారుడు బోని ఈశ్వర్ కుమార్ చెప్పగా వెంటనే స్పందించి హైవే అథారిటీ జోనల్ ఇన్‌చార్జ్‌కు కంప్లైంట్ చెయ్యడంతో ఈరోజు వాళ్లు వచ్చి మురుకునీరు వెళ్ళిపోవటానికి కాలువపై ఉన్న పలకలను తొలగించి అందులో ఇరుక్కుపోయిన ప్లాస్టిక్ బాటిళ్లు, సీసాలు, చెత్తాచెదారని తొలగించి, మురికి నీరు వెళ్లే పోవటానికి మార్గం కల్పించినదుకు గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## జగనన్న సురక్ష ప్రజలందరికీ శ్రీరామరక్ష



చోడవరం, జూన్ 30, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ శ్రీరామ రక్ష అని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శుక్రవారం సాయంత్రం చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. శనివారం నుంచి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాల అందని వారికి మళ్లీ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 11 రకాల సేవలకు సంబంధించిన వివిధ పత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి నుంచి ప్రతి మండలంలో రెండు జగనన్న సురక్ష కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని ఒక కేంద్రం ఎండిఓ ఆధ్వర్యంలో మరో కేంద్రం తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు తదితరులు అందరు ప్రజలతో మమేకమై వారి సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని తద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి శాసనసభ్యులు ధర్మశ్రీకి పేరు తేవడంలో మీరంతా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీ సమావేశంలో జనసేన, వైసిపి కౌన్సిలర్లు మధ్య వాగ్వాదం



నర్సీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ సమావేశంలో జనసేన, వైసిపి కౌన్సిలర్లు మధ్య సమస్యలపై కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీ మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం నర్సీపట్నం మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ పనులు చేపడతామని చెబుతున్నారని మధ్యలో వదిలేస్తున్నారని, ఇలా మధ్యలో వదిలేస్తే సహించేది లేదని జనసేన ప్రజల పక్షాన పోరాడుతుందని, గట్టిగా మాట్లాడారు. ఈ దశలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు జోక్యం చేసుకొని, మున్సిపాలిటీలో చేపట్టే పనులు ఏవి మధ్యలో ఆపడం జరగదని, మీ నాయకుడు పవన్ కళ్యాణ్ మాదిరిగా గ్యాప్, గ్యాప్, సమావేశాలు లాగా మా అభివృద్ధి పనులు ఉండవని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు జనసేన కౌన్సిలర్ సౌజన్య గట్టిగా మాట్లాడుతూ ప్రజల పక్షాన పారిశుధ్యం గురించి మాట్లాడుతుంటే, మా నాయకుడు రాజకీయ సభలపై వ్యక్తిగతంగా మాట్లాడితే ఊరుకునేది లేదని సమాధానం ఇచ్చారు. ఈ దశలో జనసేన, వైసిపి కౌన్సిలర్ల మధ్య కొద్దిసేపు అరుపులు కేకలతో సమావేశం జరిగింది. 16 వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి మాట్లాడుతూ తన వార్డులో సమస్యలపై ఎన్నిసార్లు ఇంజనీరింగ్ అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని సమావేశంలో ఫిర్యాదు చేశారు. విద్యుత్ సమస్యలపై, ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన ఏఈ రవి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్య పట్టారు. ఈ సమా వేశం నందు టిడిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. అధికారులతో పాటు వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పెద్దేరు జలాశయాన్ని పరిశీలించిన ఎస్ఈ



మాడుగుల, జూన్ 30, ప్రభాతవార్త

మాడుగుల మండలం పెద్దేరు జలాశయాన్ని ఇరిగేషన్ ఎస్ ఈ కే.సూర్యకుమార్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఆయన విశ్రాంతి ఎస్ఇఎస్ శశిభూషణరావు, మెకానికల్ డిఈ గోపాలకృష్ణతో కలిసి జలాశయాన్ని పరిశీలించి అడ్డుగేట్లు పనిచేస్తున్నాయా లేదా, జనరేటర్ పనిచేస్తుందా లేదా, గేట్లు ట్రయల్ రన్ చెక్ చేశారా లేదా అనే విషయాన్ని తనిఖీ చేసిన వారు అన్ని సక్రమంగా పనిచేస్తున్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా జలాశయంలో నీటి నిల్వలు వర్షపాతం నమోదు విడుదల చేస్తున్న సాగునీరు తదితరు విశాల గురించి స్థానిక అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు డిఈవి చిన్ననాయుడు, ఏఈ జేవి సుధాకర్ రెడ్డి, మెకానికల్ ఏఈ ఉమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నందుకు నిరసనగా

## సమావేశం నుంచి వాకౌట్ చేసిన టిడిపి కౌన్సిలర్లు



నర్సీపట్నం, జూన్30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నర్సీపట్నం మున్సిపల్ ఆఫీసు నందు జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే, నిర్ణీత సమయానికి తెలుగుదేశం కౌన్సిలర్లు సమావేశ మందిరంలోకి వచ్చారు. అప్పటికీ వైసీపీ కౌన్సిలర్లు రాలేదు. చైర్‌పర్సన్ వచ్చి ఆమె సీట్లో కూర్చున్నారు. 26వ వార్డు కౌన్సిలర్ పద్మావతి నాయకత్వంలో, టిడిపి కౌన్సిలర్లు బయటకు వెళ్లిపోయారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలోనే, 26 వార్డ్ కౌన్సిలర్ పద్మావతి విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో కమీషనర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పారిశుద్ధ్య పేరుతో లక్షల రూపాయలు దోచేస్తున్నారని కమిషనర్‌పై ధ్వజమెత్తారు. పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, మున్సిపల్ అధికారులు గత కొన్ని సంవత్సరాలుగా పట్టించుకోవడంలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని కమిషనర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నందుకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేశామని టిడిపి కౌన్సిలర్లు వెల్లడించారు. అనంతరం మున్సిపల్ సమావేశం కొనసాగుతుండగా, బయట టిడిపి కౌన్సిలర్ల ప్రెస్‌మీట్ కొనసాగింది. అంతకు ముందు సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, మరో కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర మాట్లాడుతూ టీడీపీ కౌన్సిలర్లు తమ రాజకీయ వేదికగా మున్సిపాలిటీ వాడుకుంటున్నారని సమావేశంలో ఆరోపించారు. మున్సిపల్ సమావేశానికి రావడం, ఒక దళిత మహిళ చైర్‌పర్సన్‌గా ఉన్నప్పటికీ ఆమె మున్సిపల్ సమావేశంలో ఉంటుండగానే, టిడిపి సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలు కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించకుండా, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రెస్ మీట్‌లు పెట్టుకుని ఏం సాధిస్తారని, ప్రజా సమస్యలపై మున్సిపల్ సమావేశంలోనే చర్చించాలని, కౌన్సిల్ సమావేశానికి వచ్చి, ప్రజా సమస్యలపై మాట్లాడకుండా, ప్రతి సమావేశంలోను వాకౌట్, బాయ్ కాట్ పేరుతో, బయటకు వెళ్లిపోయే సభ్యులపై చర్యలు చేపట్టాలని, సమావేశంలో వైసిపి సభ్యులు డిమాండ్ చేశారు.

## 28వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూన్30, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డులో రూ.75 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వెల్లడించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఈ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని. హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు చేసిన వినతులను, ఆయన నోట్ చేసుకున్నారు. గడపగడపకు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ వచ్చినప్పుడు, మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. జగనన్న సురక్ష పథకంలో, అర్హత కలిగి ఇప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందలేకపోతున్న వారిని, జల్లెడపట్టి గుర్తించి వారికి సంక్షేమ పథకాలు. అందించడమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సి పాలిటీ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, 28వ వార్డు వైసిపి నాయకులు గంటా లలిత, జాన్, నర్సీపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, కో-ఆప్షన్ కౌన్సిలర్ ఎండి భాష, వైసిపి నాయ కులు యాదగిరి శేషు, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి. కమిటీ మెంబర్ ఆరుగొల్లు రాజబాబు, అయ్యరక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కర్రీ శ్రీనివాసరావు, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ చోటి, పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన ఎస్టీ సామాజిక -వర్గానికి చెందిన 30 కుటుంబాలు



నర్సీపట్నం(నాతవరం), జూన్30, ప్రభాతవార్త

జనం కోసం జనసేన కార్యక్రమంలో. భాగంగా నాతవరం మండలం తాళ్లపాలెం, ఊటమళ్ళ గ్రామానికి చెందిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 30కుటుంబాలు నాతవరం. మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, జంపా రమణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. జంపా రమణ, జంపా ప్రకాష్, జంపా లోవరాజు, కూడ భవాని రాజు, జంపా రాజేష్, జంపా ప్రసాద్, జంపా రాంబాబు, జంపా దేముడు, జంపా చిన్నబ్బాయి, మజ్జి దేవుడుబాబు లకు చెందిన 30కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు. తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో జనసేన పార్టీ రోజురోజుకీ బలం పెంచుకుంటుందని, పార్టీలో చేరిన వారు జనసేన పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు. గ్రామంలో మంచినీటి సమస్య పట్టిపీడిస్తుందన్నారు. మినీ అంగన్వాడి కేంద్రం లేక పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. సీసీ రోడ్డు లేవని, తాళ్ల పాలెం నుంచి వనపర్తి వరకు రహదారి శిథిలావస్థకు చేరి అధ్వానంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఆర్ ఓ పట్టాలు ఇవ్వలేదన్నారు. అలాగే ఎస్టీ ఎస్సి సబ్ ప్లాన్ నిధులు కూడా రాలేదన్నారు. ఈ సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సూర్యచంద్ర హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మల్లాంటి శీను, బల్ల అశోక్, మారిశెట్టి రాజా, వేగిశెట్టి శ్రీను, మాకిరెడ్డి వెంకటరమణ, పోలుపర్తి సూరిబాబు, గూడుపు తాతబాబు రమణ రాజు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణే రద్దు చెయ్యాలి...


### స్మార్ట్ మీటర్లును రద్దు చేయాలి డిమాండ్లతో... సిపిఐ, సిపిఎం ధర్నా



నర్సీపట్నం, జూన్30, ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలు బారాలపై వామపక్షాలు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా. పెద్ద బోడ్డేపల్లి సెంటర్ నుండి ర్యాలీగా కరపత్రాలు పంచుతూ, పెంచిన విద్యూత్ చార్జీలను తక్షణే ఉపసహరించుకోవాలని స్మార్ట్ మీటర్లును రద్దుచేయాలని ఎస్సీ, ఎస్టిలకు సబ్సిడీ విద్యత్ అందించాలని, డిమాండ్లతో డివిజనల్ విద్యూత్ కార్యాలయం ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహయకార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు మట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదానాలను, రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి బుజానికి ఎత్తుకొని విద్యూత్ సంస్కరణలను అమచేస్తున్నారు. ఇందులో భాగంగా కరెంటు చార్జీలు మోత అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు మీసాల సుబ్బన్నా మాట్లాడుతూ పెంచిన విద్యూత్ చార్జీలపై వామపక్షాలు పోరాటాన్నికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి ప్రజలు నడ్డివిరిసే పాలన సాగిస్తూన్నవని ఈ విధానాలపై కాంగ్రెస్ పార్టీగా ఆందోళన లు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సిపిఎం నాయకులు, ఈరెల్లి చిరంజీవి మట్లాడుతూ అదానికి లాబాలు పెంచేందుకు జగన్‌మోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్లు తీసుకోస్తున్నారు. ఈ విదానంతో వ్యవసాయంకు, ప్రజలకు పెనుభారాలు తప్పవు. సెల్‌ఫోన్‌లా రీచార్జు చేసుకుంటేనే కరెంట్ వస్తాదన్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర సమీతి నాయకులు ఎల్‌వి రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి అముచేస్తున్నా విదానాలలో భాగంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విదానాలను అమలు చేస్తుంది. ఈ నిదాలను ప్రజలు వ్యేతిరేకించాలన్నారు. ఈ సిపిఎం సీనియర్ నాయుకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్. గౌరీ, కెవీ సూర్యప్రభ, డి.శివ, సిపిఐ నర్సీపట్నం టౌన్ కార్యదర్శి జి.గురిబాబు, ఎస్.కొండలరావు వ్యావసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, మేకా సత్యానారాయణ రైతు సంఘం జిల్లా నాయకులు, జి.మాణిక్యం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తదిరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై గ్రామాల్లోకి అధికారులు



నక్కపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పలు గ్రామాల్లో మండల అధికారుల బృందం పర్యటించారు, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజ, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ తదితర అధికారులు మండలంలోని డిఎల్ పురం, కాగిత ఉద్దండపురం గ్రామాల్లో జరుగుచున్న జగనన్న సురక్ష వాలంటీర్లు సర్వే కార్యక్రమం క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులతో కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియజేశారు. గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎండిఓ సీతారామరాజు తహశీల్దార్ అంబేద్కర్‌లు కలసి సచివాలయాలలో రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష సర్వేకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు అప్లోడ్ అవుతున్నాయా లేదా టోకెన్ ఇస్తున్నారా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సర్వేలో కార్యదర్శులు, నర్సింగరావు, నరసింహరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలి

### మండల సచివాలయాల వారిగా షెడ్యూల్ విడుదల : ఎంపీడీవో ప్రేమ్ సాగర్



కూనవరం, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కూనవరం ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా సచివాలయాల్లో అందించడం జరుగుతుందని అన్నారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, నివాస ధృవీకరణ పత్రాలతో పాటు లావాదేవీల ముటేషన్, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం, సిసిఆర్‌సి కార్డులు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు, చేర్పులు వంటివి సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయనున్నారు. మండలంలో ఇందుకు సంబంధించిన షెడ్యూల్డ్‌కు ముందు వారం రోజుల్లో వాలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. వాలంటీర్లు వారి యాప్‌లో నమోదు చేసుకుంటారని అన్నారు. అర్హత ఉన్నవారికి టోకెన్ కూడా ఇస్తారని అన్నారు. ఆయా సచివాలయాల్లో మండలాధికారులు టీములు సమీక్షించి నప్పుడు టోకెన్‌లు పొందిన వారు అక్కడకు వచ్చి సేవలు పొందవచ్చునని అన్నారు. ఇందుకై మండల డిప్యూటీ తహసిల్దార్, ఎంపీడీవో, తహశీల్దార్ టీంలో షెడ్యూల్డ్ ప్రకారం గ్రామ సచివాలయాల వారిగా సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో 11 సచివాలయాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. 3వ తేదీన రేగులపాడు, 4న కూటూరు, 6న పెదార్కూర్, 11న చిన్నార్కూర్, 13న కొండ్రాజుపేట, 14న కూనవరం, 18న జగ్గవరం, 19న చూచిరేవుల గూడెం, 21న కరకగూడెం, 24న వెంకన్నగూడెం, 26న పోచవరం సచివాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగపరచుకోవాలని ఆయన అన్నారు.

## కూనవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ ఇన్‌చార్జిగా ఆవుల మరియాదాస్



కూనవరం, జూన్ 30, ప్రభాతవార్త

కూనవరం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ ఇన్‌చార్జిగా ఆవుల మరియాదాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ మండల జెసిఎస్ ఇన్‌చార్జిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అందుబాటులో ఉండండి... వైద్య సేవలు అందించండి.... నిర్లక్ష్యం వద్దు

### ప్రతిరోజు ఆసుపత్రిని సందర్శిస్తా.... పూర్తిస్థాయిలో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు





నక్కపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వాసుపత్రికి వెళితే ఎటువంటి రోగానికైనా వైద్యం జరుగుతుందనే నమ్మకాన్ని పాయకరావుపేట నియోజకవర్గపు ప్రజల్లో పూర్తిస్థాయిలో కల్పించాలని అంతే తప్ప ఇక్కడికి వచ్చిన వారిని తూ..తూ మంత్రంగా చూసి పక్కాస్పత్రికి పంపిస్తే సరైన పద్ధతి కాదని స్థానిక శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఆస్పత్రి సమావేశ మందిరంలో పూర్తిస్థాయిలో ఆసుపత్రి అభివృద్ధి రోగులకు సంబంధించిన సేవలపై చర్చించారు. ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చేవారిని బయట ఆసుపత్రికి పంపిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని ఎంత కష్టమైనా ఆసుపత్రిలోనే మంచి వైద్యులు ఉన్నారు. కనుక సేవలందించండి అని మరి అత్యవసరమైతే పక్కసుపత్రి పంపించవచ్చని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది వైద్యుల కొరత స్టాఫ్ విషయమై చర్చించారు. కొంతమంది అనకాపల్లిలోని శిక్షణ నిమిత్తము ఉన్నారని చెప్పడంతో శిక్షణ అనంతరం రప్పించాలని సూచించారు ఆసుపత్రి సూపరెంట్ ఈశ్వర్ ప్రసాద్ పూర్తిస్థాయి వివరాలను ఆయనకు వివరించారు. స్త్రీలకు సంబంధించిన వైద్యులు నక్కపల్లి ఆసుపత్రిలోనే పూర్తిస్థాయిలో పనిచేయాలి తప్ప మరో దగ్గర పని చేయడానికి వీలు లేదని, దీనిపై డిసిహెచ్తో మాట్లాడుతానని చెప్పారు. ప్రతిరోజు ఆసుపత్రికి వస్తానని అవసరమైతే తను కూడా వైద్యం చేయించుకుంటానని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన పరికరాలను అభివృద్ధికి సంబంధించి దగ్గర్లో ఉన్న హెట్రో, పాయకరావుపేట మండలంలో ఉన్న డెక్కన్ కెమికల్స్ యాజమాన్యాలతో మాట్లాడి సి ఎస్ ఆర్ ద్వారా పలు పనులు చేయించుకుందామని చెప్పారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆస్పత్రిలో జరగాల్సిన అభివృద్ధి విషయాలపై ఎమ్మెల్యే బాబురావు దృష్టికి ఈ సమీక్ష సమావేశంలో తీసుకువెళ్లారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులు విషయమై కమిటీ సభ్యుల సమక్షంలో చర్చించారు. సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం ఉన్న అటువంటి వారి సేవలు అవసరం లేదని తేల్చి చెప్పారు. ఆసుపత్రి పై ఎటువంటి ఫిర్యాదు వచ్చిన శానిటేషన్ బాగాలేకపోయినా ఊరుకునే ప్రసక్తే లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యం విషయాల్లో ప్రత్యేక దృష్టి సారించారని, జాతీయ రహదారి నానుకొని 50 పడక ఆసుపత్రి ఉండడం మనందరి అదృష్టమని అన్నారు. ఆసుపత్రిలో ఇప్పటికే అవసరాలు గుర్తించి హెట్రో యాజమాన్యం సుమారు కోటి రూపాయలతో అభివృద్ధి చేయనున్నదని ఈ సందర్భంగా చెప్పారు. సంస్థ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిని అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి, పిఏసిఎస్ వేంపాడు అధ్యక్షులు సురకాసుల గోవిందు, నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సర్పంచులు పళ్ళ చిన్నబ్బాయి, ఎరుపల్లి ముసలయ్య, ఎస్.రాయవరం పార్టీ నాయకులు పోలిశెట్టి పెద్ద ఈశ్వర్ రావు, ఉప సర్పంచ్ వీసం అచ్చి రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, ఫార్మసిస్ట్ ఇమామ్ వైఎస్సార్ విద్యార్థి విభాగపు జిల్లా కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, తహశీల్దారు అంబేద్కర్ ఎండిఓ దెందుకూరి సీతారామరాజు తదితరులు ఉన్నారు.

## ఆ.. ఉపాధ్యాయుడికి ఆ గ్రామంలో అరుదైన గౌరవం....

### ఘనంగా సత్కరించిన గ్రామస్తులు, తల్లిదండ్రులు......



నక్కపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

ఎక్కడ పనిచేసిన తనకంటూ ఒక ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకున్న ఆ ఉపాధ్యాయుడికి ఆ గ్రామ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తోటి ఉపాధ్యాయులు నుంచి అరుదైన గౌరవం లభించింది. మండలంలోని డియల్ పురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన వేమగిరి నూకరాజుకు మండలంలోని దేవవరం పాఠశాలకు బదిలీ అయిన విషయం తెలిసినదే! ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలో బదిలీపై వెళ్లిన వేమగిరి నూకరాజును పాఠశాల చైర్మన్ ప్రసాదుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పాఠశాలకు ఆయన అందించిన ఉన్నతమైన సేవలను ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఇటువంటి ఉపాధ్యాయుడు ఎక్కడ పని చేసిన ఆ పాఠశాలకు మంచి గుర్తింపు ఉంటాదని ఉన్నారు. ప్రజాప్రతినిధులు కిల్లాడ రామకృష్ణ, కొండ్ర కనకారావు, లోడగల చంద్రావు, గింజల లక్ష్మణరావు, గింజల శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవవరంలో భూములు రీ సర్వే ప్రారంభం



నక్కపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న భూములు క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవవరం గ్రామంలో శుక్రవారం రీ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వేను రైతులు సమక్షంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సర్పంచ్ భర్త గొర్ల నరసింహమూర్తి ప్రారంభించారు. ఇది మంచి కార్యక్రమాన్ని కొనియాడారు. ఆయనతోపాటు రీసర్వే డిటి అశోక్, వీఆర్వో అనిల్ ఉన్నారు.

## పాడేరు ఘాట్‌లో ప్రమాదానికి గురైన వాహనానికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తి అరెస్టు



పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త

25న పాడేరు ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురైన మహీంద్రా ఎక్స్‌యువి వాహనంలో దొరికిన 400 కేజీల గంజాయిని పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేసి పాడేరు సీఐ ఆధ్వర్యంలో పాడేరు పోలీసులు లోతైన విచారణ జరపగా టెక్నికల్ ఆధారాలను, సిసి కెమెరాల ఆధారంగా పాడేరు పోలీసులు ముద్దాయిలను గుర్తించారు. తరువాత వారిని పట్టుకొనే ప్రయత్నంలో ఈ రోజు ప్రధాన ముద్దాయి అయిన ముంచంగపుట్ మండలం, కుమడ పంచాయితీ బంద్రగుడ గ్రామానికి చెందిన మఠం సింహాద్రి సన్ ఆఫ్ రామచంద్ర పడాల్‌ను అరెస్టు చేసి జుడీసియల్ రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుండి నేరానికి ఉపయోగించిన పల్సర్ 220 బైక్‌ను కూడా సీజ్ పోలీసులు సీజ్ చేశారు. ఈ విధంగా పాడేరు సిఐ మాట్లాడుతూ మిగతా ముద్దాయిలను అతిత్వరలో పట్టుకుంటామని తెలిపారు.



నక్కపల్లి 50 పరుగుల ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం మండల పరిషత్ నిధులు ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు గురువారం ప్రారంభిన దృశ్యం... (నక్కపల్లి ప్రభాతవార్త)

# అచ్యుతాపురం ఘటన దురదృష్టకరం.. బాధ్యులపై చర్యలు

అనకాపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

అచ్యుతాపురం సెజ్‌లో సాహితీ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శుక్రవారం సాయంత్రం అమర్నాథ్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాహితీ ఫార్మా కంపెనీలో ఉదయం షిఫ్ట్‌లో 35 మంది పనిచేస్తున్నారని కంటైనర్‌లో సాల్వెంట్ లోడ్‌చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగి మంటలు చెలరేగాయని చెప్పారు. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా వీరిలో నలుగురిని కిమ్స్ ఆస్పత్రికి, ఇద్దరిని కేజీహెచ్‌కు, ఒకరిని అచ్చుతాపురం ఆసుపత్రికి తరలించారని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో కాలిన గాయాలకు కేజీహెచ్‌లో మెరుగైన చికిత్స లభిస్తుందందున కిమ్స్‌లోని క్షతగాత్రులనుకే అయన తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారని చెప్పారు. ప్రమాదం జరిగిన తీరుకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నామని బాధ్యులపై కఠిన చర్యలు తీసేకుంటామని చెప్పారు. ఈ ప్రమాదంలో జంగాలపాలెం చెందిన పైలా సత్తిబాబుకు 95 శాతం గాయాలు కావడంతో అతడు మరణించాడని, విజయనగరం జిల్లాకు చెందిన ఉప్పద తిరుపతికి ఈ ప్రమాదంలో ఊపిరితిత్తులు దెబ్బతిని చనిపోయాడని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. కాగా భువనేశ్వర్‌కు చెందిన రామేశ్వర్ 70 శాతం, అనకాపల్లి జిల్లా రేబాకకు చెందిన సాగిరెడ్డి రాజాబాబు 60 శాతం, నక్కపల్లికి చెందిన ఎస్. అప్పారావు 55 శాతం గాయాలతో, పంచదారలకు చెందిన సింగంశెట్టి నూకనాయుడు 96 గాయాలతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. జరిగిన ప్రమాదం గురించి ముఖ్యమంత్రికి వివరించగా మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రటి ంచారని ఆయన తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. క్షతగాత్రులకు ఇంకా మెరుగైన వైద్యం కావాల్సి వస్తే ఎక్కడికైనా తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు. జరిగిన ఘటనపై అధికారులతో సమీక్షిస్తున్నామని ఇది ఎవరి నిర్లక్ష్యమని తెలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రమాదకర పరిశ్రమలపై ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తోందని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకంటున్నప్పటికీ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

# ఫార్మా పరిశ్రమలో పేలిన రియాక్టర్లు

7వ పేజీ తరువాయి





పొగలో చెలరేగుతూ ఆ ప్రాంతంలో చీకట్లో అలుముకున్నాయి. దీంతో కార్మికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. ప్రమాదం జరిగినప్పుడు సుమారు 35 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని ఇందులో 28 మంది కార్మికులకు మంటలు వ్యాపించడంతో బయటకు పరుగులు తీశారని అగ్నిప్రమాదంలో ఏడుగురు గాయపడినట్టు అధికారులు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఫార్మా సిటీ కంపెనీలు పెట్టడానికి అనుమతులు లేవని పరవాడ దగ్గర పరిసర ప్రాంతాల్లో ఫార్మాసిటీ పరిశ్రమలకు అనుమతులు ఉన్నాయని ఇక్కడ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని గతంలోనే ప్రమాదం జరిగినప్పుడు నేను అధికారులకు హెచ్చరించానని కానీ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని అధికారులు చర్యలు తీసుకుంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని అన్నారు. చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసేటప్పుడు పొల్యూషన్ జాగ్రత్తలు తీసుకోవాలని కానీ అలా తీసుకోకుండా ఇలా ఏర్పాటు చేయడం వల్లే అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఏడుగురు గాయపడ్డారని అందులో ఇద్దరు మరణించినట్టు సమాచారం. సంఘటన స్థలానికి ఎస్పీ మురళీకృష్ణ, డిఎస్పీ యలమంచిలి సిఐ అచ్యుతాపురం పోలీస్ సిబ్బంది చేరుకొని ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు భువనేశ్వర్‌కు చెందిన రమేష్ రాంబిల్లి మండలం జనగాల పాలానికి చెందిన సత్తిబాబు అప్పారాయుడుపాలెం వాసి నూకి నాయుడు విజయనగరానికి చెందిన తిరుపతి, నక్కపల్లికి చెందిన అప్పారావు, రేటాకకు చెందిన రాజబాబు, అనకాపల్లి జిల్లా కొండకొప్పాక చెందిన పిల్ల సంతోష్‌కుమార్ గాయపడినట్టు అధికారులు తెలియజేశారు.

# సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన అనకాపల్లి నేతలు

అనకాపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని అనకాపల్లి జిల్లా నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొడ్డేడ ప్రసాదు అనకాపల్లి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావును మంత్రి అమర్నాథ్ శుక్రవారం ముఖ్యమంత్రి వీరితో మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీని విజయపదాన నిలపాలని సూచించారు. తనకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు బొడ్డేడ ప్రసాద్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఆగిపోయిన వారికి లబ్ది చేకూర్చాలి

7వ పేజీ తరువాయి

పరిధిలో ఈ కార్యక్రమంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న సురక్ష క్యాంపు ప్రారంభానికిముందు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో మీడియా సమావేశాలు ఏర్పాటుచేయాలని, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని వారికి సూచించారు. ధ్రువీకరించబడిన మూడో జాబితా గృహ సారధులందరూ జగనన్న సురక్ష ప్రచారంలో చురుగ్గా పాల్గొనేలాగా ఎమ్మెల్యేలు, ఆర్డ్‌నేటర్లు చూడాలన్నారు. సురక్ష క్యాంపెయినింగ్ సమయంలో పథకాలు లేదా పత్రాలకు తమకు ఎలాంటి సమస్యలు లేవని పౌరులు పేర్కొంటే సిఎంతో మారు ప్రశంసలు పంచుకోవడానికి 'థ్యాంక్యూ జగనన్న' అని టైప్‌చేసి 9052690526 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపించేలా చూడాలన్నారు.

**పార్టీ కమిటీల ప్రతిపాదనలను జూలై 3 లోపు పంపించండి:**

అనుబంధ విభాగాల పటిష్టతతోనే పార్టీ బలోపేతం చేసుకోగలమని విజయసాయిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ సిపి అనుబంధవిభాగ కమిటీల ప్రతిపాదనలను జూలై మూడు లోపు తప్పనిసరిగా పార్టీకేంద్ర కార్యాలయానికి సమర్పించాలని ఆయన ఈ టెలికాన్ఫరెన్స్‌లో విజ్ఞప్తిచేశారు. ఇప్పటికి 18 జిల్లాల నుంచి కమిటీల జాబితాలను కేంద్ర కార్యాలయానికి సమర్పించారని మిగిలిన 8 జిల్లాల కమిటిల జాబితాలను సమర్పించాలని ఆయన కోరారు. అలాగే పార్టీ (నగర కార్పొరేషన్) కమిటీలకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా త్వరగా పంపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# ఉమ్మడి పౌర స్మృతిపై ముస్లింలు పోరుబాట

7వ పేజీ తరువాయి

వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకోబోతున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని 25, 26, 29 అధికరణలను రద్దు చేసే ప్రయత్నం మానుకోవాలని కామన్ సివిల్ కోడ్ వల్ల ముస్లింలు వివాహ ఆస్తి, దత్తత వంటి సందర్భాల్లో ఇబ్బందులు పడతారని చెప్పారు. ముస్లింల ఆస్తుల పంపిణీకి సంబంధించి మూడు భాగాలు మగ పిల్లలకు ఒక బాగం ఆడపిల్లలకు చెందుతుందని ఆదేవిధంగా దత్తతకు కూడా చట్టబద్ధతకు వస్తుందన్నారు.ముస్లిం మతానికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉంటాయని వాటికి భంగం కలగకుండా ఉండాలి అన్నారు. మతం అనేది వ్యక్తిగతమని ఏక రీతి పౌరస్మృతి వల్ల బిన్న మతాలు ఇబ్బందులు పడతాయని ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఇప్పటికే ఆందోళనలు తెలత్తాయని మూనిఫాం సివిల్ కోడ్ కు దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం దాని జోలికి వెళ్లకపోవడం మంచిదని అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు ఎండి సాధిక్, మహమ్మద్ షరీఫ్, హైదర్ ఆలీ, శింకా, రహమతుల్లా బేగ్, షేక్ బాబ్జి, ఇబ్రహీం ఐ ఏ మహమ్మద్ అహ్మద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి అమర్నాథ్

7వ పేజీ తరువాయి



యాజమాన్యం ప్రజలతో ప్రతినిధులుతో మంత్రి అమర్నాథ్ సమీక్ష నిర్వహించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటికే పరిశ్రమల శాఖ అధికారులు ప్రాథమిక నివేదికను మంత్రి అమర్నాథ్ పరిశీలించారు. కంపెనీలో జరుగుతున్న సేఫ్టీ ఆడిట్‌కు సంబంధించిన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో మానవ తప్పిదాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో కూడా విచారణ జరిపాలని అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే క్షతగాతులకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌ప్రేషియా ఇవ్వనున్నట్టు మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోనని ప్రతి కర్మాగారం ప్రతినెల నిర్వహించే సేఫ్టీ ఆడిట్‌ను ఏప తేదీలలో జిల్లా కలెక్టర్కు అందజేయాలని విషయాన్ని కూడా తమ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించిందని ఈమేరకు కలెక్టర్లుకు నివేదికలుసేకరిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఒకపక్క ప్రమాదంపై విచారణ నిర్వహిస్తునే మరోపక్క త్రీవంగా గాయపడిన క్షతగ్రాతులను ఏవిధంగా బతికించుకోవాలన్న అంశంపై కూడా ఎప్పటికప్పుడు డాక్టర్లను సంప్రదిస్తున్నామని అమర్నాథ్ వెల్లడించారు. విశాఖ ఫార్మాసిటీ గతంలో ఆరంజ్ జోన్‌లో ఉండేదని గత ంలో దీన్ని రెడ్ జోన్‌గా ప్రకటించిదని ఆయన చెప్పారు. నిభందనలు మేరకే కంపెనీలలో భద్రత చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. ఫార్మా కంపెనీలు పెరుగుతున్న నేపధ్యంలో భద్రత విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని మంత్రి చెప్పారు. ఇదిలా వుండగా ఫార్మా లో తరచు అగ్నిప్రమాదాలు సంభవిస్తున్న నేపధ్యంలో బర్న్స్ ఆసుపత్రిని ఇక్కడికి సమీపంలో ఏర్పాటు చేయాలన్నా ఆలోచన గత నాలుగు నెలల కిందటే చేశామని లారస్ యాజమాన్యం మూడు నాలుగు కోట్ల ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. త్వరలోనే ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు చేపడతామని మంత్రి చెప్పారు.

# ఎమ్మెల్యే ధర్మశ్రీకి గడప గడపకు చుక్కెదురు...

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

తమ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాల్ని అడ్డుకోవాలంటూ గిరిజన మహిళలు ఆందోళనకు దిగారు. రోడ్డుపైనే బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపధ్యంలో చోడవరం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరిట రోలుగుంట మండలం రత్నంపేట ఎస్సీ కాలనీకి వెళ్లి నేపధ్యంలో కరణం ధర్మశ్రీని అడ్డుకున్నారు. తమ ప్రాంతంలో గరిజనేతరులకు సాగు పట్టాలిచ్చేశారని తహసీల్దార్ వెంకటేశ్వరరావు రియల్టర్లతో కుమ్మక్కై పోయారని ఆరోపించారు. అధికారులకు ఆధారాలతో సహా విన్నవించినా ఫలితం లేదంటూ ప్లకార్డులు పట్టుకుని మరీ నినాదించారు. దీంతో ధర్మశ్రీ అక్కడి అధికారుల్ని పిలిచి వివరణ కోరారు. అయినా బాధితులు వినకపోవడంతో తక్షణమే తాను జిల్లా జాయింట్ కలెక్టర్ తో విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడంతో దళిత గిరిజన మహిళలు, నేతలు శాంతించారు.

**సమస్య ఏమిటంటే:**

రోలుగుంట మండలం ససనలపాడు రెవెన్యు పరిధిలో సర్వే నెంబర్ 2 నుంచి 6 వరకు 8లలో కూడా 50మంది దళిత గిరిజనుల ఇతర పేదలు 28ఎకరాల్లో నాలుగు దశాబ్ధాలుగా సాగు చేసుకుంటున్నారు. జీడీ . చెరుకు నీలగిరి పంటలు వేసి జీవనం సాగిస్తున్నారు. ఈ భూములపైనే వారంతా ప్రధానం గా ఆధారపడి బతుకుతున్నారు. ఈ భూములపైనే వారంతా ప్రధానం గా ఆధారపడి బతుకుతున్నారు. గత సెప్టెంబర్ లో ప్రారంభమైనర జగనన్న భూ సర్వే ద్వారా తమకు ఆనందంగా జరుగుతుందని అంతా భావించారు. తమకు సాగు పత్రాలివ్వాలంటూ నర్సీపట్నం ఆర్‌డీవోకు గతేడాది నుంచి అడుగుతూ వస్తున్నారు. అయినా ఎలాంటి విచారణా జరపలేదు సర్వేలో నిర్ధారించినా నిబంధనల్ని మాత్రం అమలు చేయలేదు. 9 (2), 10 (1) నోటీసులు కూడా జారీ చేయలేదు.

**కనీసం గ్రామసభ పెట్టలేదు:**

ఇంత జరుగుతున్నా ఇక్కడ అధికారులు కనీసం గ్రామ సభ కూడా పెట్టలేదని ఇదిలా ఉంటే సాగులో ఉన్న వారికి కాకుండా గిరిజనేతరులైన భగవన్ మైధిలి చల్లాకొండ హిమాంలా తదితరులకు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దారు పత్రాలిచ్చేశారు. వెబ్ ల్యాండ్ ద్వారా తెలుసుకున్న గిరిజనులు ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదు తక్షణమే జాయింట్ కలెక్టర్ విచారణ జరిపించాలని భాదితులు డిమాండ్ చేశారు. రియల్టర్లతో కుమ్మక్కయిన తహశీల్దార్ కె వెంకటేశ్వరరావుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె గోవిందరావు, దళిత మహిళలు రాజాన రాజేశ్వరి బోలం పైడి తల్లి, ఆర్లి అచ్చియ్యమ్మ ఆరి రత్నం, ఆర్లి లావణ్య లక్ష్మి, బుల్లం సిల్కు తదితరులు పాల్గొన్నారు.

# 74వ వార్డులో గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

గాజువాక, జూన్ 30, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డులో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం వార్డు పరిధిలోని సిద్దేశ్వం గ్రామంలో కార్యక్రమం జరిగింది. గ్రామస్థులంతా ఘనస్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఓట్లేసి గెలిపించుకొని ఇంట్లో కూర్చున్న నాయకులను చూశారు, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాయకులే నేరుగా గడపగడపకు వెళ్లి సమస్యలను తెలుసుకొని సత్వరమే సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఎంత గానో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మీటర్ రీడర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియుజిల్లా ప్రధానకార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్‌డిమాండ్‌చేశారు. ఈ రోజు రాష్ట్ర వా ్యప్తంగా మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అన్ని కార్పొరేట్ కార్యాలయం వద్ద ఈ రోజు పెద్దఎత్తున ధర్నాలు జరిగాయి. విశాఖపట్నం ఎపిఇపిడిసిఎల్ సిఎండి కార్యాయం వద్ద మీటర్ రీడర్లు భారీ ప్రదర ్శనగా వచ్చి బైటాయించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4,500 మంది విద్యుత్‌స్పాట్ బిల్లింగ్ పనిచేస్తున్నారని వీరికి ఎటువంటి కార్మిక చట్టాలు అమలుకావడం లేదన్నారు. గతంలో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలు సందర ్భంగా మీటరు రీడర్స్ విపరీతంగా దోపిడీకి గురి అవుతున్నారని తాము అధికారంలోకి వస్తే దోపిడీ వ్యవస్థను రద్దుచేసి మీటరు రీడర్స్‌కు సమాన పనికి సమానవేతనం హామీ ఇచ్చారు. కానీ 4 సంవత్సరాలు గడిచినా నేటికీ హామీలు అమలుచేయకుండా మరింత దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. మీటర్ రీడర్లకు పనిదినాల కుదింపు ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని, పాత పద్దతిలోనే యధావిధిగా 15 రోజులు బిల్డింగ్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డోర్‌లాక్ పేరుతో జీతాలు కోత విధించవద్దని, పీస్‌రేటు రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లించాలని అర్హతబట్టి విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు నెలలో బిల్లింగ్ ఆపుచేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా మీటర్ రీడర్లను ఐక్యంచేసి ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియచేసారు. ఎపిఇపిడిసిఎల్ యూనియన్ ప్రధానకార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ మీటర్ రీడర్లపై వేధింపులు ఆపాలని, ఉద్యోగభద్రత కల్పించాలని జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే తాము బతకలేమని తెలియచేసారు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మా జీతాలు మాత్రం ఎక్కడ వేసినగొంగలి అక్కడే ఉన్న విధంగా ఉందన్నారు. అనంతరం సిఎండి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెస్‌డిఎస్‌కె రెడ్డి, మీటర్ రీడర్స్ నాయకులు ఎల్.రామకృష్ణ, ఆర్.కుమారస్వామి, వి.శ్రీనివాసరావు, డి.క్రాంతికుమార్, నాగబాబు, మల్లేశ్వరరావు, ఇతర డివిజన్‌ల నాయకులతో పాటు పెద్దఎత్తున మీటర్ రీడర్లు పాల్గొన్నారు.

# పేదలకు గృహాలు, ఇళ్లు స్థలాలివ్వడంలో అగ్రగామి ఆంధ్రప్రదేశ్

7వ పేజీ తరువాయి

భావించిన రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధికి మచ్చుతునక ఈ విషయంలో న్యాయపరమైన చిక్కులను పూర్తిగా అధిగమించే దశకు రాష్ట్రప్రభుత్వం చేరుకుంటోంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగేళ్లలో పేద ప్రజలకు 30 లక్షల 60వేల ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేసింది 2019 అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ముందు వైఎస్సార్‌సీపీ వాగ్దానం చేసినట్టుగానే తాను అధికారంలోకి వచ్చాక కేవలం రూపాయికే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇస్తోంది ఇంకా 21 లక్షల గృహాలు సమస్త సౌకర్యాలతో 17వేల ఇళ్ల కాలనీలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఈ వివరాలను ఇటీవల కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రే స్వయంగా వెల్లడించారు రాజధాని అమరావతిలో పేదలు ఇళ్ళు కట్టుకోవడానికి వీలుగా సీఆర్డీఏ చట్టాన్ని సవరించి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి అన్ని చర్యలూ తీసుకుంది ప్రభుత్వం అవసరమైన పేదలకు నివేసన స్థలాలు అన్ని సౌకర్యాలతో కట్టిన గృహాలు ఇవ్వడానికి వైఎస్సార్సీ అధిక ప్రాధ్యానం ఇస్తోంది అమరావతిలో పేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి వీలుగా సీఆర్డీఏ చట్టాన్ని తగు విధంగా సవరించి ఆర్ 5జోన్ ఏర్పాటు చేయడం ఏపీ చరిత్రలోనే కొత్త అధ్యాయానికి తెలరతీసినట్టుయింది రాష్ట్ర రాజధాని కేవలం రాజ్యాధికారం ఉన్నవారిదో లేక ధనికులదో కాదని తేల్చి చెప్పిన ప్రభుత్వం రాజధాని అందిరదీ రాజధానిలో సమానత్వానికే పెద్ద పీట వేస్తున్నాం అని ప్రకటించడం విప్లవాత్మక నిర్ణయం అమరావతిలోనిమందడం ఐనోవోలు కృష్ణాయపాలెం నవులూరు, కురగల్లు ప్రాంతాల్లో సొంతిళ్లు లేని దాదాపు 50వేల మందికి ప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం నవరత్నాలలో భాగమైన పేదలందరికీ ఇళ్ళు కింద్ర అమరావతి లో ఇళ్ల పట్టాలను ఆర్థికంగా బలమీనవర్గాలకు ఇవ్వడాన్ని కొందరు రైతు ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్ణయానికే కట్టుబడి ఉంది. రాష్ట్రంలోని రెండు వేలకు పైగా గ్రామాల్లో ఇప్పటికే పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమ ం మొదలైంది. సొంతిళ్లు లేని బలహీనవర్గాలకు స్థలాలు ఉచితంగా ఇవ్వడానికి వీలుగా దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖశరవేగంతో పూర్తిచేస్తోంది. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ శరవేగంతో పూర్తిచస్తోంది ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వామూ ఇంత వరకు చేపట్టలేదు రాష్ట్ర వ్యాప్తంగా 1,43,600మంది లబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటిని ఒక రూపాయికే రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో గృహాలు ఇవ్వడం విశేషం ఈ కార్యక్రమానికి సర్కారు దాదాపు పది వేల కోట్ల రూపాయలు వ్యయం చేసింది. గతంలో తెలుగుదేశం పాలనాకాలంలో నెలవారీగా డబ్బు కట్టించుకునే ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చిన విషయం తెలుగు ప్రజలకు ఇంకా గుర్తుంది.

# విష్ణుమూర్తి అవతారమే జగన్నాథుడు

7వ పేజీ తరువాయి

అన్న బలరాముడు చెల్లి సుభద్రతో కలిసి తన మేనత్త ఇంటికి జగన్నాధుడు రథముపై వెళ్తారని తెలిపారు. జగన్నాధస్వామిని దర్శించుకొవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని నగర ప్రజలను ఆ స్వామి కాపాడాని నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుకున్నట్లు మేయర్ దంపతులు తెలిపారు.

# ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్సలో కొన్ని విభాగాలు విలీనం

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్సలో కొన్ని విభాగాలను విలీనం చేస్తున్నట్లు జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వీఎంఆర్డిఏ చిల్డ్రన్ హెరీనా థియోటర్లో వార్డు సచివాలయం ఎమినిటి కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసీ ఇంజనీరింగ్ పబ్లిక్ వర్క్‌లో జివిఎంసీ విద్యుత్తు మొక్కల విభాగం గ్రీనరీ జంక్షన్ అభివృద్ధి మొదలైనవి విలీనం చేసి ఆ బాధ్యతలను ఆయా సచివాలయ పరిధిలోని ఎమినిటీ కార ్యదర్శులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు వార్డు సచివాలయం పరిధిలోని ఇమ్యూనిటీ కార్యదర్శులు ఇకపై ఆయా వార్డులోని రోడ్లు వీధిదీపాల నిర్వహణ మొక్కల సంరక్షణ జంక్షన్ అభివృద్ధి లాంటి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఆయా వార్డుల పరిధిలోని ప్రధాన గెడ్డలలోని వ్యర్ధాల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కార్యదర్శులు వర్షపు నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత కార్యదర్శులదేనని తెలిపారు. ప్రస్తుత నగరంలో గ్రీన్ కవర్ 35శాతం ఉందని విశాఖలో పరిశ్రమలు అధికంగా ఉన్నందున పొల్యూషన్‌లో నగరం ఆరెంజ్ కేటగిరిలో ఉందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సచివాలయం పరిధిలో 30,40,60 అడుగుల రోడ్లను గుర్తించి ఆ రోడ్లలో గ్రీనరీ పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నీడనిచ్చే మొక్కల నాటేటప్పుడు ఆ రోడ్డు మార్గంలో ఎలక్ట్రికల్ పోల్స్ భూగర్భ డ్రైనేజీ కాలువలు, విద్యుత్ లైన్స్ వాటర్ పైప్స్ కేబుల్ వైర్లు ఉన్నవి లేనవి గుర్తించి ప్లాన్ ప్రకారం మొక్కలు నాటాలని ఆదేశించారు. అందుకు ప్రతి ఎమినిటీ కార్యదర్శికి రోడ్డు మ్యాపింగ్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని నేడు మీకు ఆ యాప్‌ను ఏవిధంగా ఉపయోగించాలి అన్న దానిపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. జూలై 1వ తేదీ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ 2023లో అందురూ పాల్గొని సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని అలాగే మీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరిచే ఫీడ్ బ్యాక్ చేయాంచాలని తద్వారా విశాఖ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్ లో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణంరాజు, డిడిహెచ్ దామోదర్ రావు పర్యవేక్షక ఇంజనీర్లు కార్యనిర్వాహక ఇంజనీర్లు ఉపకార్య నిర్వహక ఇంజనీర్లు సహాయక ఇంజనీర్లు ఇమ్యూనిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు బిల్లుల పేరిట అమ్మ ఒడికి టోకరా?

## పూరి గుడిసెలలో జీవనం సాగిస్తూ రెండు బల్బులు వాడితే వేలకు వేలు బిల్లు... జేబులకు చిల్లు -లంకపాకలు గ్రామంలో వేలకు వేలు కరెంటు బిల్లు రావడంతో అమ్మ ఒడికి నోచుకోని 4 గిరిజన కుటుంబాలు

గూడెంకొత్తవీధి, జోన్ 30, ప్రభాతవార్త

మండలంలోని లంకపాకలు గ్రామంలో కరెంట్ బిల్లులు గిరిజనులకు షాక్‌కు గురిచేస్తుంది. రెండు బల్బులతో పూరి గుడిసెలలో జీవనం సాగించే 4 కుటుంబాలు ఒక్కొక్కరికి దాదాపు 30 వేల పైచిలుకు బిల్లులు రావడంతో 2023-2024 విద్యా సంవత్సరములు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేస్తున్న అమ్మఒడికి చెక్ పడింది. దీంతో అయోమయంలో ఉన్న గిరిజనులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కరెంటు బిల్లుల పేరిట అమ్మ ఒడి బంద్ చేయడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా 2023 జనవరి నుంచి జూన్ వరకు 100 యూనిట్ల విద్యుత్‌ను వినియోగించారని బీపీఎల్ పరిధిలో 300 యూనిట్లలోపే వినియోగించుకున్నారని ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. ఆ పత్రాలతో అమ్మ ఒడికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అధికారుల తప్పిదాలతో గిరిజన ప్రజలను అధిక కరెంట్ బిల్లులతో భయభ్రాంతులకు గురి చేయడం తగదని బాధితులు వాపోయారు. అధిక బిల్లుల కారణాలతో సంక్షేమ పథకాలు దూరం చేయడం భావ్యం కాదని వీటిపై తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# ఎటువంటి సమస్యనైనా జగనన్న సురక్ష ద్వారా పరిష్కరిస్తాం : ఉపముఖ్యమంత్రి బూడి

మాడుగుల, జూన్ 30, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు ప్రతి మండలానికి రెండు అధికార బృందాలను ఏర్పాటు చేశామని, ఎంపిడిఓ పర్యవేక్షణలో ఒక బృందం, ఎమ్మార్వో పర్యవేక్షణలో మిగిలిన అధికారులతో మరో బృందం ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క బృందం వారికి కేటాయించిన గ్రామాల్లో ప్రతిరోజు ఐదు నుంచి ఆరు గంటలు సచివాలయంలో కూర్చుని సమస్యను పరిష్కరిస్తారని, మాడుగులలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ముత్యాల నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిందని, అధికారులు తమ గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు సామూహికంగా వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసే శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకుని సమస్యల పరిష్కారం చేయించుకోవాలని, రాజకీయ, వర్గాలకు అతీతంగా చేస్తున్న ఈ కార్యక్రమం ప్రజల మంచి కోసమేనని, భూ సమస్యలు మొదలు ప్రధాన్యమైన ఏ సమస్య అయినా పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు. పలు గ్రామాల్లో సిసి రోడ్లు, తారు రోడ్లు వేసిన ఘనత తమదేనని తెలిపారు. గిరిజన గ్రామాలు సైతం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశామని నీటి సదుపాయాల కొరకు అవసరమైన చోటల్లా వాటర్ ట్యాంకులు ద్వారా మంచినీటిని అందిస్తూ పైప్ లైన్లు, బోర్ వెల్ వేస్తున్నామని గ్రామ గ్రామానికి అనుసంధానం చేసే రోడ్ల నిర్మాణం శరవేగంగా సాగుతుందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నామని, ఇల్లు నిర్మాణం చేపట్టిన వెంటనే సిమెంటు, ఐరన్ అందిస్తున్నామని వైసిపి ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని గ్రామాల్లో తేటతెల్లమవుతుందని ప్రజలకు ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, మండలపార్టీ అధ్యక్షులు, ఎంపీపీ పాల్గొన్నారు.

# మాడుగుల పాల సొసైటీ అధ్యక్షులు కృష్ణారావు ఎన్నిక

మాడుగుల, జూన్ 30, ప్రభాతవార్త

విశాఖ డైరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాడుగుల ఆల్ సొసైటీ నూతన అధ్యక్షునిగా పాము వెంకటకృష్ణా రావు ఎన్నికయ్యారు. ఇప్పటివరకు అధ్యక్షునిగా రావులపూడి సూరిబాబు వ్యవహరించగా ఆయన పదవీకాలం శుక్రవారంతో ముగియడంతో సంఘ కార్యదర్శి జోగి నాయుడు ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. మొత్తం 113 మంది సభ్యులు గల ఈ సంఘంలో 9 మంది సభ్యులు ఉన్నారు. శుక్రవారం ఎన్నికల్లో తూరుబిల్లి కొండబాబు, మామిడి సత్తిబాబులు నూతన పాలకవర్గ సభ్యులుగా ఎన్నికవగా పాము వెంకటకృష్ణారావును నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. శనివారం ఆయన బాధ్యతలు చేపడతారు. నూతన అధ్యక్షున్ని సభ్యులు అభినందించారు.

# హత్యాయత్నం కేసులో నలుగురికి జైలు శిక్ష, జరిమానా విధించిన కోర్టు

చోడవరం, జూన్ 30, ప్రభాతవార్త

ఒక హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిలకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధిస్తూ శుక్రవారం చోడవరం కోర్టు తీర్పునిచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే అరకు సర్కిల్ డుంబ్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనలో ముద్దాయిలు కర్రి షర్మిల మామిడి త్రివేణి., సరిపల్లి సరోజిని, కొత్తపల్లి దుర్గ రాజీవ్ నగర్ కాలనీ, కంచరపాలెం విశాఖపట్నంకు చెందినవారు. ఈ మేరకు బాధితురాలైన గనిరెడ్డి కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు డుంబ్రిగూడ ఎస్ఐ వై ఆమన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. ఫిర్యాది, ముద్దాయిలు కంచరపాలెం ఏరియా విశాఖపట్నం జిల్లాలో వారి కుటుంబాలతో నివసిస్తూ ఉండేవారు ఏ 1 అయిన కర్రీ షర్మిల తన భర్త సోమేశ్‌లు గొడవలు పడినప్పుడు సదరు సోమేశ్ గనిరెడ్డి కమలను ఉంచుకుంటాను అని అనేవాడని సదరు విషయమై ముద్దాయిలు తేదీ 2016 మే 8 తేదీ ఉదయం ఫిర్యాది అయిన కమలకు ట్రైన్ లో పార్వతీపురం వెళుతున్నామని కబురు పెట్టినారు అంతట ఫిర్యాది ఆస్వగ్రామమైన పార్వతీపురం వరకు వెళ్లడానికి నాకు తోడు ఉంటారని ఉదయం 6గంటల సమయంలో ఫిర్యాది కుమారుడు అయిన తరుణ్ (సంవత్సరం ఆరు మాసాలు గల వయసు)ను తీసుకొని రైల్వే స్టేషన్‌కి వెళ్ళినారు అంతట ముద్దాయిలు పార్వతీపురం అని చెప్పి అరకు వైపు వెళ్లే ట్రైన్ ఎక్కించారు. అంతట ఫిర్యాది ముద్దాయిలను అరకు ట్రైన్ ఎందుకు అని అడగగా వారు అరకు చూడడానికి వెళ్తున్నాం అని చెప్పి అదే రోజు ఉదయం 11:30 గంటలకు అరకు రైల్వే స్టేషన్లో ముద్దాయిలతో పాటు ఫిర్యాదిను దిగమని చెప్పారు. అయితే ఫిర్యాది నేను మా ఇంటికి వెళ్ళిపోతాను అని చెప్పగా, అందరం సాయంత్రానికల్లా కలిసి ఇంటికి వెళ్ళిపోదాం అని చెప్పి ఫిర్యాది, వారి కుమారుడుతో కలసి అరకు రైల్వే స్టేషన్ నుంచి సుమారు ఒక కిలోమీటర్ దూరంలో జనసంచారం లేని ప్రదేశంలో గల పనస చెట్టు కిందకు తీసుకొని వెళ్లి, ఎ1 కర్రీ షర్మిల ఫిర్యాదితో నా భర్త నిన్ను ఉంచుకుంటాడు అని చెబుతున్నాడు అని గొడవపడి మిగిలిన ముద్దాయిలతో కలిసి చంపాలని ఉద్దేశంతో ఎ1 కర్రీ షర్మిల తనచున్నీతో ఫిర్యాది మెడకు చుట్టి చంపడానికి ప్రయత్నించుతుండగా మిగిలిన ముద్దాయిలు ఫిర్యాది కాళ్లు చేతులు పట్టుకొని కర్రి షర్మిలకు సహకరించినారు అంతటి ఫిర్యాది గట్టిగా కేకలు వేయగా దగ్గరలో ఉన్న కొంతమంది చూసి అటువైపు రాగా ముద్దాయిని వదిలి ముద్దాయి కుమారుడైన తరుణ్నీ వారితో తీసుకొని వెళ్ళిపోయారు. ఫిర్యాదుకి మెడ తెగి రక్తస్రావం జరుగుతుండగా 108 అంబులెన్స్‌లో అరకు ఆసుపత్రికి స్థానికులు తరలించారు. ఫిర్యాది కుమారుడైన తరుణ్‌ను ముద్దాయిలు ఎస్ కోటలో రోడ్డుపై వదిలి ముద్దాయిలు వెళ్ళిపోయినారు. అంతట ఎస్ కోట పోలీసులు విజయనగరంనకు దగ్గరలో గల చిన్నపిల్లలకు, అనాధలకు సేవ చేసే నేచర్ సంస్థకు ఫిర్యాది కుమారుడైన తరుణ్‌ను అప్పగించినారు. ఈ మేరకు డుంబ్రిగూడ ఎస్సై వై అమన్ రావు కేసు నమోదు చేసి చేసి ముద్దాయిలపై 363,307,323 ఆర్/డబల్యు 34 ఐపిసి ప్రకారం కోర్టులో కేసును ఫైల్ చేసినారు. కేసు విచారించిన చోడవరం సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి అరుణశ్రీ కేసులో సాక్షులను విచారణ చేసి ముద్దాయిలు నేరం చేసినట్లు నిరూపణ అయినందున ముద్దాయిలకు ఒక్కొక్కరి కి 7 సంవత్సరములు జైలు శిక్ష, ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఈ కేసునుప్రభుత్వ తరపున అదనపు పిపి వేచలపు వెంకట్రావు కేసును వాదించారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి....

ముంచంగిపుట్టు, జూన్ 30, ప్రభాతవార్త

కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రహదారుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ఎలా అని, మీ నిర్లక్ష్యం వల్ల రంగబయలు రోడ్డు ఇలా తయారు అయ్యిందని దీంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పంచాయితీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్‌పై విశాఖ ఉమ్మడి జిల్లాల జెడ్పీచైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంచంగిపుట్టు మండలం అత్యంత మారుమూల రంగబయలు పంచాయితీలో శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పీఎంజీఎస్‌వై కింద 16 కోట్ల 90 లక్షల వ్యయంతో నూతనంగా వేసిన తారురోడ్డు కొన్ని నెలలకే పలు చోట్ల కోతకు గురవ్వడంతో పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర కోతకు గురైన రహదారిని పరిశీలించారు. కొండ ప్రాంతంలో మలుపులు వద్ద నాణ్యత లోపించడం రహదారికి రక్షణ గోడలు లేకపోవడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంచాయితీరాజ్ ఏఈ కాంట్రాక్టర్‌తో మాట్లాడి కొండ ప్రాంతంలో రహదారి పరిస్థితి అధ్వన్నంగా ఉందని తక్షణమే పునరుద్ధీకరించాలని, రంగబయలు నుంచి జోడిగుమ్మ వరకు మార్గంలో అవసరమైన చోట్ల మలుపులు వద్ద సీసీ రోడ్డు, రక్షణ గోడలు నిర్మించాలని, రానున్న రోజుల్లో రహదారి పరిస్థితి మరలా ఇలా ఉంటే ఉపేక్షించేది లేదని జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు తెలిపారు. అనంతరం ఆ ప్రాంత గిరిజనులతో మాట్లాడి వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. గతంలో 20కిమీ. దూరంలో వనుగుమ్మ పంచాయితీ ఆసరాడ వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకునే వారిమని ఇప్పుడు ఆ కష్టాలు తొలగాయని, గ్రామాల వరకు తారురోడ్డు వేయడం రేషన్ బియ్యం వాహనం వచ్చి అందిస్తుందని జోడిగుమ్మ మట్టిగూడ, కోసం పుట్టు, పట్నపడాల్ పుట్టు గ్రామాల గిరిజనుల చైర్‌పర్సన్ ఎదుట హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, సర్పంచ్‌లు గంగాధర్, నీలకంఠం, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, లబ్బో, వైసీపీ మండల నేతలు జగబంధు, మూర్తి, జయదేవ్, రాంప్రసాద్, సన్యాసిరావు తిరుపతి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపంతో కోతకు గురైన తారు రోడ్డు....

ముంచంగిపుట్టు, జూన్ 30, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం రంగబయలు పంచాయితీ కేంద్రానికి నూతనంగా వేసిన తారు రోడ్డు నాణ్యత లోపంతో కోతకు గురైందని పత్రికల్లో వచ్చిన కథనానికి పంచాయితీరాజ్ శాఖ రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించారు. శుక్రవారం వనుగుమ్మ పంచాఇయతీ అసరాడ ఆర్ అండ్ బి రహదారి నుంచి రంగబయలు పంచాయితీ కేంద్రం మీదుగా జోడిగుమ్మ వరకు నూతనంగా వేసిన రహదారిని విజయవాడ నుంచి పిఆర్ శాఖ చీఫ్ ఇంజనీర్ అమర్నాథ్ రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ స్టేట్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. రహదారి నుంచి పలు ప్రదేశాల్లో శాంపిల్స్ సేకరించి, తనిఖీలు చేశారు. స్థానిక పంచాయితీ రాజ్ ఏఈ, కాంట్రాక్టర్‌తో మాట్లాడి రహదారి పనులపై చర్చించి, పలు సూచనలు చేశారు. వెంటనే కొండ ప్రాంతంలో ఘాటీ మలుపుల వద్ద రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహన రాకపోకలు జరిగే విధంగా తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి వర్షాకాలం అనంతరం పూర్తి స్థాయి మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతన రహదారిలో కోతకు గురైన ప్రదేశాలను పరిశీలిచండం జరిగిందని, పలు సూచనలు చేశామని వెంటనే వాహన రాకపోకలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని రహదారి పరిస్థితిపై నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాన్సిటెంట్ ప్రభాకర్ పంచాయితీ రాజ్ ఎస్ఈ రవీ ంద్ర ఈఈ లావణ్యకుమార్ డిఈలు ఏఈలు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

లక్కవరపుకోట, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని మార్లపల్లి గ్రామానికి చెందిన సబ్బవరపు సూరిబాబు (45) విశాఖపట్నంలో తాపీమేస్త్రీగా పనిచేస్తూ బుధవారం విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే మృతి చెందడంతో మార్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే మృతుడు సూరిబాబు తాపీ పని కోసం విశాఖపట్నం వెళ్ళి వస్తుంటారు. ఈ తరుణంలో బుధవారం సాయంత్రం పని ముగిసి సమయంలో పిల్లర్ వేసి ఐరన్ ఫ్రేమ్‌ని అమర్చే సమయంలో విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి భార్య, ఒక కొడుకు ఉన్నారు. చిన్న వయస్సులోనే పొట్టకూటికి పనికి వెళ్ళి ప్రాణాలు పోగొట్టుకోవడంతో భార్య పిల్లలు దిక్కుతోచక విలపిస్తున్నారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతుని అంత్యక్రియలు మార్లపల్లిలో జరిగాయి.

## ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయాలి



పార్వతీపురం, జూన్ 30, ప్రభాతవార్త

జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో నిర్మిస్తున్న టవర్లకు ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవ హర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయడం ఒక నెట్‌వర్క్‌కు సంబంధించిన సిమ్, నెట్‌వర్క్ కలిగి ఉంటే ఇతర నెట్‌వర్క్‌లను ఉపయోగించి మొబైల్ వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. దీనివల్ల నెట్‌వర్క్ బాగుండటమే కాకుండా ప్రజలపై ఆర్థిక భారం పడదని ఆయన చెప్పారు. జియో, ట్రైకార్ సమన్వయంతో ఆరు ప్రదేశాల్లో మొబైల్ నిర్మాణం జరపాల్సి ఉందని, స్థలం అప్పగింతకు ట్రైకార్ తరువాత చర్యలు చేపట్టాలన్నారు. ఇఎస్ఎన్ఎల్ పనులు ప్రారంభించాల్సి ఉందని ఆయన వివరించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణపై జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ఎక్కువగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా వైద్యులను సర్ధుబాటు చేయాలని ఆయన ఆదేశించారు. జూలై 7వ తేదీ వరకు అమ్మఒడి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

దత్తిరాజేరు, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలోని కె.కొత్తవలస, ఎస్.బూర్జవలస చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి పనులను టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు అధికంగా ఉండటంతో వేతనదారులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉపాధి పనులు జరుగుతున్న చోట వేతనదారులకు మరికొన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టీడీపీ కన్వీనర్ చప్ప చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు పొట్నూరు రమణ, రాంబాబు, వేణు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలి

దత్తిరాజేరు, జూన్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయ సిబ ్బంది, వాలంటీర్లు భాద్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం పెదమానాపురం ఇంగిలాపల్లి గ్రామ సచివాలయంలో పనిచేసిన సచివాలయ సిబ్బంది వాలంటరీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి గడపగడపకు వెళ్లి వారి అవసరాలు తెలుసుకుని తద్వారా సత్వర పరిష్కారం చూపించే దిశగా పని చేయాలని కోరారు. గ్రామానికి మండల టీం వచ్చేసరికి అన్నీ పత్రాలు సిద్దంగా ఉంచాలని అన్నారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసే బాద్యత మీ పై ఉందన్నారు. ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహాదేవి పనేంద్ర, పార్టీ నాయకులు గర్నాపు శ్రీనివాసరావు, లెంక సత్తిబాబు పాల్గొన్నారు.

## మోదీకి లొంగిపోయాడు సీఎం జగన్ : రాష్ట్ర సిపిఐ కార్యవర్గసభ్యులు

శృంగవరపుకోట, జూన్ 30, ప్రభాతవార్త



ప్రధానమంత్రి మోదీకి ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి లొంగి పోయాడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు, ఎస్.కోట టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆరోపించారు. శుక్రవారం ఎస్.కోటలోని దేవిఒమ్మ జంక్షన్ నుంచి ఏపిడీసీఎల్ కార్యాలయం వరకు విద్యుత్‌చార్జీల పెరుగుదలకు నిరసన వ్యక్తం చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీపీఐ కామేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ గడచిన నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎనిమిదిసార్లు విద్యుత్‌చార్జీలు అలాగే ట్రూ అప చార్జీల పేరితో యూనిట్‌కు 40 పైసలు చొప్పున దనంగా వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలపై 50 వేల కోట్లకు పైగా తీవ్ర ఆర్థికబారం మోపారని ఆరోపించారు. వివిధ పథకాల పేరుతో సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారని మండి పడ్డారు. నిత్యావసర సరుకులు, విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుదల, ఇసుక దోపిడీ, ఆర్టీసీ చార్జీలు మోత ఇలా అన్ని విధాలుగా వైసీపీ ప్రభుత్వం పేద, మధ్య, తరగతి ప్రజలపై పెనుభారం మోపిందని ఆరోపించారు. వైసీపీ నాలుగేళ్ళ పరిపాలనలో అవినీతి,దౌర్జన్యం, భూకబ్జాలకు పాల్పడిందని అభివృద్ధిని గాలికొదిలేశారని ధనార్జనే ధ్యేయంగా ఇటు ఎమ్మెల్యేల నుంచి టు మంత్రులు సీఎం వరకు పరిపాలన సాగించారని దుయ్యబట్టారు. ఇలా అన్ని విధాలుగా రాష్ట్రాన్ని పరిపాలించే హక్కును వైసీపీ పార్టీ కోల్పోయిందన్నారు. సీఎం జగన్ తన కేసులు మాఫియా కోసం ప్రధానమంత్రి మోదీకి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ఇటు సీఎం జగన్ అటు ప్రధాని మోదీ రాష్ట్రాన్ని అప్పులు పాలుతో నట్టేట ముంచేశారని ఆరోపించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు అఖిలపక్ష పార్టీలు ఏకతాటిపై నిలబడి పోరాడతాయని వారు వైసీపీ ప్రభుత్వాన్ని ఈ సందర ్భంగా హెచ్చరించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, టీడీపీ, జనసేన, సీపీఎం, కాంగ్రెస్, లోక్‌సత్తా పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో పంటలు వృద్ధి : ఏఓ తిరుపతిరావు

గుర్ల, జూన్ 30, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో నవధాన్యాలు సాగు చేయడం వల్ల నేల గుల్లబారి అధిక లాభాలు వస్తాయని వ్యవసాయ అధికారి తిరుపతిరావు పేర్కొన్నారు. శుక్రవారం గరిడ గ్రామంలో నవధాన్యాలు సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతిలో నవధాన్యాలు సాగు చేయడం వల్ల నేలతల్లిలో పోషకాలు వృద్ధి చెందుతాయని అన్నారు. ముఖ్యంగా వరిపండించే ముందు భూమిలో 30 రకాలు విత్తనాలు శుద్ధి చేసి పొలంలో వేయడం ద్వారా పంటల ఉపయోగంపై తిరుపతిరావు రైతులకు వివరించారు. అలాగే నవధాన్యాల వేయడం వల్ల పొలంలో సూక్ష్మజీవులు వృతి చెంది భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. దీనిద్వారా భూమి గుల్లబారి పంటలు అధికంగా పండి లాభాలు వస్తాయన్నారు. ఈ విధానం అమలు ప్రతీ యేటా అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎ టాంకర్ ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సూర్యకుమార్, శ్రీనివాస్, ఆశ పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా గొంప



శృంగవరపుకోట, జూన్ 30, ప్రభాతవార్త

టీడీపీపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత గొంపకృష్ణను నియమించారు. టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలు మేరకు రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడు రాష్ట్రం లో పలువురుకు పలు బాధ్యతలు అప్పగిస్తూ నియామకాలు చేశారు. ఈ మేరకు ఎస్.కోట నియోజకవర్గం నుంచి యువనేత గొంపకృష్ణ టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణకు మంచి బాధ్యతలు అప్పగించారని పార్టీ కార్యక్రమాల్లోనూ ఇంకా చురు కుగా పాల్గొంటారని ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని నియోజక వర్గంలోని పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు కొనియాడుతూ ఈ సందర ్భంగా అభినందనలు తెలిపారు.

## విద్యుత్ చార్జీల పెంపుదలపై సీపీఎం ధర్నా




గరివిడి, జూన్ 30, ప్రభాతవార్త

విద్యుత్‌ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 220 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సబ్‌స్టేషన్ ఎదుట దర్నా చేసిన ఆందోళనకారులు ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ఆ ప్రాంగణం మారో ్మగింది. 2014 నుంచి సర్ధుబాటు చార్జీల పేరుతో విద్యుత్ బారాన్ని వేయడం దారుణమని సిపిఎం నాయకులు టి.వి.రమణ, అంబళ్ల గౌరినాయుడులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీయేటా విద్యుత్ చార్జీల మోత మోగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వారు ధ్వజమెత్తారు. జగన్ సర్కార్ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఈ సందర ్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సర్ధుబాటు చార్జీలు పేరుతో చార్జీలు పెంచి సామాన్యుల నడ్డివిరిచే ప్రభుత్వం కార్పొరేట్ల జేబులు నింపుతుందంటూ రమణ, గౌరీనాయుడులు ఆక్షేపించారు. నిరసన, ధర్నాలో మైనింగ్, పామాయిల్ కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదవాలి




కురుపాం, జూన్ 30, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదివితే ఉన్నత స్థానాలకి ఎదగవచ్చునని మేజిస్ట్రేట్ కోర్టు న్యాయ మూర్తి రోహిణిరావు అన్నారు. శుక్రవారం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర ్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకున్న సమయంలో తనకు రాదని ఆలోచన ఉండకూడదని ఆత్మవిశ్వాసంతో తాను ఎందుకు సాధించలేను అనే దృఢ నిశ్చయంతో చదివితే ప్రధమ స్థానాలను చాలా సులభంగా ఎదగాలని ఆమె అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి చదువుకుని నూటికి నూరు శాతం మార్కులు వచ్చే విధంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ న్యాయవాది చంద్రమౌళి, కుమార్‌స్వామి, అశోక్, లోక్‌అదాలత్ సభ్యులు వెంకటరావు, పారా లీగల్ వాలంటీర్ కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు అధ్యక్షత వహించారు. సమావేశ పత్రం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువ కప్పి న్యాయమూర్తి రోహిణీరావుకి సన్మానించారు.

## గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే



రామభద్రపురం, జూన్ 30, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రామభద్రపురం మేజర్ పంచాయతీ శుక్రవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇలా పట్టాలు మంజూరు చేస్తానని పేదరికలకు హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన అన్నారు. గ్రామంలో కాలువలు సిసిరోడ్లు నిర్మాణానికి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మణరావు, జడ్పీటీసీ సరస్వతి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్, వైసిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు, కాట్రాజ్ రామకృష్ణ, కె.శేఖర్, పత్తికొండ ఏకనాథ్, పతివాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సెంచూరియన్‌లో ఆచరణాత్మక విధానంతో బోధన : వైస్‌ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్ రావు



నెల్లిమర్ల, జూన్ 30, ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో పాత సంప్రదాయ విధానంలో కాకుండా ఆదరణాత్మక విధానంలో బోధన ఉంటుందని విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ డి.ఎన్. రావు స్పష్టం చేశారు. నూతన కార్యవర్గ బాధ్యతలు చేపడుతున ్న సందర్భాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాల యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రావు మాట్లాడారు. విద్యార్థులకు నైపుణ్యాలను నేర్వే విధంగా ఇక్కడ బోధన ఉంటుం దని అన్నారు. ఇతర విశ్వవిద్యాలయాలకు భిన్నంగా బోధన ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యార్థులకు అవసరమైన అని ్న ప్రయోగశాలలు ఉన్నాయని వివరించారు. ఇలాంటి విశ్వవిద్యాలయాన్ని ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటుచేయమని ప్రతిపాదనలు వచ్చా యని తెలిపారు. ఇక ్కడ వ్యవసాయ నిలువుగోపురాలు తయారు చేసేందుకు ఆస్ట్రేలియా నుంచి ఒక కంపెనీ ముందుకు వచ్చిందని అన్నారు. ఇక్కడ తయారు చేసిన వాటిని ఆస్ట్రేలియా, ఆఫ్రికా తదితర దేశాలకు ఎగుమతి చేయ నున్నామని వివరించారు. ఈ రోజు నుంచి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు చాన్సలర్‌గా, డాక్టర్ పికె మహంతి వైస్ చాన్సలర్‌గా, డాక్టర్ పల్లవి రిజిస్ట్రార్‌గా బాధ్యతలుచేపట్టనున్నారని ప్రకటించారు. కొత్త కార్యవర్గం ఆరేళ్ల పాటు ఆయా పదవుల్లో కొనసాగుతాయని ఆయన స్పష్టంచేశారు. ఈ సమావేశంలో నూతన చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల బోధన పద్దతులు, అధునాతన ప్రయోగశాలలు, క్రీడాపరికరాలు ఉన్నాయని అన్నారు. ఈ ఏడాది నాక్ గుర్తింపు నకు వెళ్లనుందని అన్నారు. నాక్ ఎ ప్లస్ సామర్థ్యానికి తగినట్లుగా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు. నూతన వైస్ చాన్సలర్ డాక్టర్ పికె మహంతి మాట్లాడుతూ అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. నూతన రిజిస్ట్రా ్టర్ డాక్టర్ పల్లవి, ప్రసుత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు,డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ ప్రొఫెసర కెవిజి కృష్ణమూర్తి, డీన్ సన్నీడి యోల్, డిప్యూటి రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, పలువురు అధ్యాపక, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశరావు మాష్టారికి ఎన్‌టిఆర్ గోల్డెన్ బ్రష్ అవార్డు

నెల్లిమర్ల, జూన్ 30, ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కదలి ప్రకాశరావు మాస్టారికి జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో ఎన్‌టిఆర్ గోల్డెన్ బ్రష్ అవార్డు లభించింది. నటరత్న నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని కోనసీమ జిల్లా కాట్రేనికోన కు చెందిన ఆకొండి అంజి క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రకాశరావు మాస్టారు వేసిన చిత్రలేఖనానికి గోల్డెన్ బ్రష్ అవార్డు లభించింది ఈ అవార్డును జూలై 9న విజయవాడలో జరుగునున్న కార్యక్రమంలో అందజేయనున్నారు. ఈ మేరకు నిర్వాహకుల నుంచి మాస్టారికి లిఖిత పూర్వక సమాచారం వచ్చింది. మాస్టారికి జాతీయ స్థాయి పోటీల్లో బహుమతి రావడం పట్ల గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు

## పట్టుబడ్డ పీడీఎస్ బియ్యం వేలం

గజపతినగరం, జూన్ 30, ప్రభాతవార్త

ఈ నెల మూడో తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద పట్టుబడ్డ పిడిఎస్ బియ్యం వేలం వేయనున్నట్లు స్థానిక పౌరసరఫరాల ఉప తహశీల్దార్ రవిశంకర్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. 233.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వేలం వేయనున్నామని ఆసక్తిగల వ్యక్తులు ఈ వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## గ్రామీణ విత్తనోత్పత్తి పథకం రైతులు లాభదాయకం




పాచిపెంట, జూన్ 30, ప్రభాతవార్త

రైతులు గ్రామస్థాయిలోనే తమకు కావాల్సిన విత్తనాలను తయారు చేసుకునేలా ప్రోత్సహిం చడమే గ్రామీణ విత్తనోత్పత్తి పథకం రైతులకు లాభదాయకమని పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్‌సి సహాయ వ్యవసాయ సంచాలకులు శారద అన్నారు. మండలంలోని గురువారం కర్రివలస రైతుభరోసా కేంద్రం పరిధిలో అమ్మవలస, పాంచాలిలో ఏర్పాటు చేసిన రైతుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటూ రైతులు గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా యాభై శాతం రాయితీపై ఇచ్చిన విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మళ్ళీ విత్తనాలను గ్రామ స్థాయిలో ఉత్పత్తి చేసి రైతులకు అందించడం ద్వారా తక్కువ ఖర్చుతో రైతులకు విత్తనం అందించడమే కాకుండా విత్తన కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. విత్తనోత్పత్తిలో శిక్షణ ఇస్తూ కనీసం మూడుసార్లు కలుపు తీయాలని నారుమడి నుంచి కలుపు, కేళీల విషయంలో జాగ్రత్త వహించాలని అప్పుడే నాణ్యమైన విత్తనం తయారవుతుందని తెలిపారు. విత్తనాన్ని ముందుగా సుడోమోనాస్ కేజీ విత్తనానికి పది గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇచ్చిన విత్తనం పౌండేషన్ విత్తనం అని ఈ విత్తనానికి జన్యు స్వచ్ఛత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అమ్మవలస గ్రామంలో ఆర్.జి.ఎల్ 2537 పాంచాల్గిరామంలో ఎంటియు 1064 రకాలు ఒక్కో గ్రామానికి 75 క్వింటాళ్లు ఇవ్వడం జరిగిదని ఎంటియు 1064ముంపున దోమపోటుకు తట్టుకునే రకమని రెండు రకాలకు విత్తనశుద్ధి చేయడం నారుమడిలో అగ్గి తెగులు ఇతర ఆకుమచ్చ తెగుళ్ల రాకుండా నివారించవచ్చనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు, విఎఎలు మోహన్ కృష్ణ, శ్రీనివాస రావు, సర్పంచ్ పెద్దింటి గంగమ్మ, గ్రామ పెద్దలు రేయ్ అప్పారావు, ప్రకృతి వ్యవసాయ యశోదమ్మ, బాలకృష్ణ, తిరుపతి నాయుడు, విజయ్ రైతులు పాల్గొన్నారు.

## ప్రగతి పథకంలో డీసీసీబీ
### గత ఏడాది రూ.7.29 కోట్ల నికర లాభం
### -మహాజన సభలో డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు వెల్లడి



విజయనగరం కార్పొరేషన్, జూన్ 30, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఆర్థికంగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రగతి పథంలో పయనిస్తోందని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు పేర్కొన్నారు. డీసీసీబీ ఆవరణలో శుక్రవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో 2022-23 వార్షిక నివేదికను డీసీసీబీ డీజీఎం చిప్పాడ ఉమామహేశ్వరరావు చదివి వినిపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు 250.30 లక్షల రూపాయల నికర లాభాన్ని ఆర్జించగా, 2023 మార్చి నాటికి 729.37 లక్షల రూపాయలు నికర లాభాన్ని సాధించిందని చైర్మన్ చిన రామునాయుడు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో సన్న, చిన్నకారు రైతులకు, చిరు వ్యాపారులకు, ఉద్యోగులకు ఆర్థికంగా చేయూతనందించేందుకు వివిధ రకాల రుణాలను డీసీసీబీ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా లాభాలను ఆర్జించి ఆర్థికంగా పురోగతిని సాధించిందని దీనికి ప్రధాన కారణం అధికా రులు, పాలకులు, సిబ ్బందే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది మరింత లాభం ఆర్జించేందుకు బ్యాంకు ద్వారా లక్ష్యం మేరకు రుణాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. అదే విధంగా డిపాజిట్లను కూడా విరివిగా సేకరించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బ్యాంకు రుణాలు రికవరీలు బాగా ఉన్నాయని మరింత మెరుగ్గా రికవరీ సాధించేందుకు కృషి చేస్తామన్నారు. మహా జన సభలో తీర్మానించిన అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం టి.నాగరాజు, డీసీసీఈ ఓఎస్‌డి ఎస్.రామమూర్తి, అప్కాబ్ డీజీఎం, డీసీసీబీ నోడల్ ఆఫీసర్ బి.ఝాన్సీ రాణి, అప్కాబ్ జీఎం, ఓఎస్‌డి జి.సత్యనారాయణరాజు, వ్యవసాయ ఏడి ఆర్.అన్నపూర్ణ, అర్టికల్చర్ అధి కారి కె.శైలజ, హ్యాండ్‌లూమ్ అధికారి ఆర్.వి.ఎం.కృష్ణ, బ్యాంకు ప్రొఫెషనల్ డైరెక్టర్లు వై. పావని, వి.రామ కృష్ణ, బ్యాంకు సీఈఓ కెంబూరు జనార్ధన, బ్యాంకు పాలకవర్గ సభ్యులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా కో-ఆర్డినేటర్‌గా చిరంజీవి విజిట్

వంగర, జూన్ 30, ప్రభాతవార్త



వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఎ.చిరంజీవి ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ కొప్పర గ్రామంలో విజిట్ చేయడం జరిగింది. లబ్దిదారుని మౌనికతో మాట్లాడుతూ యూనిట్ లాభ నష్టాలు అడిగి తెలుసుకున్నారు. దీనివల్ల నెలకు ఖర్చులు 15 వేలు రూపాయలు, 20 వేల రూపాయలు వరకు ఆదాయం వస్తుందన్నారు. మౌనిక వివరించారు. అనంతరం మండల మహిళా సమాఖ్య భవనంలో సిబ ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామానికి ఒక యూనియన్ పిఎంఎఫ్ఎంఇ, పిఎంఇజిపి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎం.చక్రపాణి, సిసిలు పాల్గొన్నారు.

## ఈ గ్రామాలను నేనే అభివృద్ధి చేశాను : ఎమ్మెల్యే



బొబ్బిలి, జూన్ 30, ప్రభాతవార్త

ఈగ్రామాలను నేనే అభివృద్ధి చేసానని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో కాశిందొర వలస్గ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచి వాయలం, రైతు బరోషా కేంద్రం ప్రారంబొ త్స వం చేసారు. వెల్ నెస్ సెంటర్‌కు కూడా భూమిపూజ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసింది నేనని గంటాపథంగా చెప్పగలనను అన్నారు. గ్రోత సెంటర్ కంచర గెడ్డ గ్రామాలకు తారు రోడ్డు వేయించింది నేనును అన్నారు. చిన్న గ్రామ మైన పెద్ద సౌకర్యాలు కల్పించామని అన్నారు. సిసిడ్రైన్‌ల్లు వేయించామని అన్నారు. ఈగ్రామంలో నేను చేయని అభివృద్ధి మీకు తెలియదాని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మాటలతో కాదు చేతలతోచేసి చూపించిన మా వైఎస్ఆర్ పార్టీఅన్నారు. ప్రజలకు సంక్షేమం కొసం నిత్య అవసరాలు కోసం జగనన్న సురక్ష పథకంతో అధికార్లు ప్రతీ ఇంటికి వెళ్ళి 11 అవుస రాలు పత్రాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార్లును ప్రజల వద్దకు పంపుచున్నారని అన్నారు. ఆఫీసులు చుట్టూ తిరిగి ప్రజలకు ఇబ్బంది పడకుండా ఇలాంటి పథకాలు పెట్టడం చూసి ప్రతిపక్షపార్టీలు ఓర్వలేకుండా ఉన్నారని అన్నారు. అభివృద్ధి చూపుతున్నాం వచ్చే ఎన్నికల్లో మాపార్టీ విజయానికి మీవంతు దోహదపడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి సర్పంచ్‌లుకరణం దాలమ్మ, జాగరపు శ్రీనివాస రావు, జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదరరావు, వైసిపి నాయకులు కడుపుకూడి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీలో జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు

విజయనగరం కార్పొరేషన్, జూన్ 30, ప్రభాతవార్త

జిల్లాపరిషత్‌లో పని చేస్తున్న తొమ్మిది మంది జూనియర్ అసిస్టెంట్‌లు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన జూనియర్ అసిస్టెంట్‌లకు జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శుక్రవారం నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై భారం వేస్తున్న ప్రభుత్వాలు

### జాకేరు సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన




వేపాడ, జూన్ 30, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు విద్యుత్ చార్జీలను పెంచి పేదలకు అధిక భారాలు వేస్తోందని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకుని విద్యుత్ రెగ్యులేటరీ విధానాన్ని రూపొందించి దానికి కట్టుబడి ఉన్న వారికి సాయం చేస్తాం, అప్పులు ఇస్తాం అని ఆశ చూపి రోజురోజుకు ప్రజలకు రైతులకు భారాల మోపుతుందన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చే పంపుసెంట్లకు మీటర్లు బిగించాలని షరతులు విధించిందన్నారు. ఈ విధానాన్ని వెంటనే వెనుక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలు శ్రీను, దొరబాబు, యనమల రమణ, అప్పలనాయుడు, తదితర కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

## అధిక విద్యుత్ ధరలు వేయడం ఆపాలి



మక్కువ, జూన్ 30, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రూ ఆప్ చార్జీల పేరుతో నెల, నెలా విద్యుత్ చార్జీలు పెంచుతున్నారని ప్రజలపై భారాలు వేయవద్దని మక్కువ విద్యుత్ సిబ్బందికి మెమురాండం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు పేరుతో విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచుతున్నారన్నారు. ప్రతి నెలా విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజలు బతకలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికి పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అన్నీ పెరుగుతున్నాయని వాటికి తోడు విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమని ప్రజలు అందరూ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మన్మధరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.వై.నాయుడు, డి.వై.ఎఫ్.ఐ మండల కార్యదర్శి తాడంగి ప్రభాకరరావు పాల్గొన్నారు.

## తోటపల్లి ఇరిగేషన్ అధికారులు గైర్హాజరు పట్ల సభ్యులు ధ్వజం




గరుగుబిల్లి, జూన్ 30, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు తోటపల్లి ఇరిగేషన్ అధికారులు గైర్హాజరు కావడం పట్ల పలువురు సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర ంగా ఎంపిపి రామారావుతోపాటు రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బి. మహేశ్వరరావు, నాగూరు ఎంపిటిసి ద్వారపురెడ్డి సత్యనారాయణ, రావివలస ఎంపిటిసి కోట రత్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంబమైనప్పటికీ తోటపల్లి పాత రెగ్యులేటరీ పరిధిలో కుడి, ఎడమ కాలువల ద్వారా ఎప్పటి నుంచి సాగునీరు విడుదల చేస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. జంఝావతి కాలువ పరిధిలో పలు చోట్ల పూడికలు తొలగించకపోవడంతో సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపిపి పాటు పలువురు సుభ్యులు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీనాయుడు, మండల పరిషత్ వైస్ ఎంపిపిలు బి.లక్ష్మి, నేరే ఇల్లి లక్ష్మి, మండల తహశీల్దార్ జి.వి.జనార్ధన్, ఎంపిడిఒ జి.పైడితల్లి, ఎల్.గోపాలరావు, అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు ప్రజల్లో ఎప్పటికీ ఆదరణ : జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను

### రిటైర్డు ఎఇ శ్రీరాములు నాయుడుకు ఘన సత్కారం



విజయనగరం, జూన్ 30, ప్రభాతవార్త

అంకిత భావంతో విధులు నిర్వర్తించిన అధికారులకు ప్రజల్లో ఎప్పటికీ ఆదరణ ఉంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) అన్నారు. ఎపి డబ్ల్యుఐడిసిలో సుదీర్ఘకాలం పాటు ఎఇగా పనిచేసి పదవీవిరమణ చేసిన పంచాది శ్రీరాములునాయుడుకు నగరంలోని ఓ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సత్కారం జరిగింది. ఈ సందర్బంగా కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా హాజరైన జెడ్పి చైర్మన్ శ్రీనివాసరావు శ్రీరాములునాయుడు దంపతులకు దుశ్శాలు వ, గజమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సభలో చిన్నశ్రీను మాట్లాడారు. సర్వీసులో అవినీతి మచ్చ లేకుండా శ్రీరాములునాయుడు విధులు నిర్వర్తించి ప్రశంసలు పొందారని అన్నారు. ఆయనను ప్రతి అధికారి, ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సుమారు 36 సంవత్సరాలు పాటు సుదీర్ఘ కాలం సేవలు అందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు), మాజీ ఎంఎల్ఎ మీసాల నీలకంఠం నాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, నెల్లిమర్ల ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నెల్లిమర్ల మండల వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, గరివిడి మండల నాయకుడు మీసాల విశ్వేశ్వరరావు, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీఎంపీపీ కంది చంద్రశేఖరరావు, టిడిపి నగర నాయకుడు కంది మురళీనాయుడు, కంది సత్యనారయణ, రిటైర్డు జిల్లా బిసి సంక్షేమ అధికారి రొంగలి కనకసింహాచలం, డిఇలు బివిఎస్ ప్రసాద్, బంగారునాయుడు, జమ్ము వైకుంఠం నాయుడు, ఎఇ సుబ్బలక్ష్మి, మండల స్థాయి అదికారులు, వల్లూరు మాజీ మునసబు పంచాది సన్యా సప్పడు, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, పైడిరాజు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ




మక్కువ, జూన్ 30, ప్రభాతవార్త

పోలవరం పోరు యాత్ర సిపిఎం ఆధ్వర్యంలో నిర్వ హించారు. సంఘీబావ నిధి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వసూళ్ళు చేయడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లు గంగు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.వై.నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అని లక్షల ఎకరాల భూములకు నీరందిస్తుందని వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నాయని మూడు లక్షల ఎకరాల భూమిని నిర్వాసితులు త్యాగం చేస్తుంటే వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వడం లేదని నష్టపరిహారం ఇచ్చేవరకు జరిగే పోరాటానికి ప్రజలందరూ సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కొల్లి గంగునాయుడు, ఎం.మన్మధరావు, అంగన్వాడీ ఎల్.బాలమ్మ, విఆర్ఎ కృష్ణ పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో గడపగడపకి మన ప్రభుత్వం



గంట్యాడ, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని గల గిరిజన గ్రామమైన డికె పర్తి పంచాయతీలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సైతం మౌళిక సదుపాయాలు కల్పించి వారి జీవన విధానాన్ని మార్పు చేయడమే జగనన్న లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నారన్నారు. గతంలో ఏ పని కావాలన్నా మండల కార్యాలయానికి వెళ్ళి కాళ్లు అరిగేలా తిరిగే వారిని ప్రస్తుతం సచివాలయానికి ఇచ్చి కావాల్సిన పనులను చేయించుకుంటున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకు పాలన సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హైమావతి, జడ్పీటీసీ వర్రి నర్సింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్‌కుమార్, ఎఎంసి చైర్మన్ ముత్యాలనాయుడు, వైసిసి నాయకులు శోభహైమావతి, సర్పంచ్ ఎంపిటిసి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పాడి రైతులు బాగుంటేనే సంస్థలు అభివృద్ధి

రేగిడి, జూన్ 30, ప్రభాతవార్త

మండలం అంబకండి గ్రామంలో పాలకొండ హెరిటేజ్ ప్లాంట్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో రీజనల్ హెడ్ పి.నాగప్పారావు మాట్లాడుతూ పాడి రైతులకు ఉచిత ప్రమాదం బీమా, పాడి పశువులకు ఇన్సు రెన్స్, కొత్త డెయిరీ ఫార్మ్స్, పాల ఉత్పత్తి చేసే రైతుల ప్రయోజనాల కోసం హెరిటేజ్ సమస్త నిరంతర విధేయతగా పని చేస్తుందని అన్నారు. పాడి రైతులు అభివృద్ధి కోసం పాలకి సరైన ధరలు అందిస్తున్నామని అలాగే 6 నెలలకు ఒకసారి ప్రోత్సాహకంలో భాగంగా బోనస్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని పాల ఉత్పత్తిని మెరుగు పరచడానికి మరియు రైతు ఆదాయాన్ని మెరుగు పర్చడానికి, హెరిటేజ్ సంస్థ నాణ్యమైన పశువుల దాణా, ఖనిజ మిశ్రమం, పాడి ఆవులను కొనుగోలు చేయడానికి ఆర్థిక సౌకర్యాన్ని తక్షణమే అందజేస్తుందన్నారు. పాడి రైతులకు హెరిటేజ్ వెట్ ప్లస్ యాప్ మరియు కాల్‌సెంటర్ (7815912266) అన్ని పశువైద్య సంబంధిత సమస్యలను చూసుకోవడానికి అందుబాటులో ఉన్నాయని అన్నారు. పాడి రైతు బాగుంటేనే సంస్థలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ మోహన్‌రెడ్డి, ప్లాంట్ మేనేజర్ ఎం.అప్పలనాయుడు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా మీకై మేము మూడవ వార్షికోత్సవం



సాలూరు, జూన్ 30, ప్రభాతవార్త

సాలూరు పట్టణ శివాలయం రహదారిలో ఉన్న సీతారామ ధర్మశాలలో మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ మూడవ వార్షికోత్సవం సంస్థ అధ్యక్షుడు ఇప్పిలి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ గణేశ్వరరావు, చిక్కాల చిన్నమ్మలు, బేగమ్‌కు దుశ్శాలువతో సత్కరించి సన్మానం పత్రం అందించారు. ఈ సందర ంగా దిలీప్ మాట్లాడుతూ కరోనా టైం నుంచి మా సంస్థ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందించామని ఇంకా మున్ముందు మీకై మేము సంస్థ ద్వారా అనేక సేవలు అందిస్తామని తెలిపారు. సంస్థ సభ్యులు పండు, బార్గవ్, వెంకటేస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల అసహనం... సమావేశం బహిష్కరణ... సర్దిచెప్పిన ఎమ్మెల్యే



సీతంపేట, జూన్ 30, ప్రభాతవార్త

అధికార వైకాపా పార్టీ సర్పంచ్‌లు ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. శుక్రవారం స్థానిక వైటీసి కేంద్రంలో మండల ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం కోసం హాజరైన మండలంలోని సర్పంచ్‌లు అందరూ పార్టీలకు అతీతంగా సమావేశ మందిరంలోపలకి రాకుండా బహిష్కరించారు. దీంతో ఎమ్మెల్యే కళావతి వారి వద్దకు వెళ్లి నచ్చుజెప్పి సమావేశానికి తీసుకువచ్చారు. దీనికి ముందు సర్పంచ్‌లు ప్రభుత్వ తీరు పై తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు తమకు రూపాయి నిధులు కూడ



ప్రభుత్వం నుండి రాలేదన్నారు. అలాగే సచివాలయాల్లో తమకు గౌరవం ఉండడం లేదని, గ్రామాల్లో పనులు అవ్వడం లేదని, అధికారులు కూడ తమను పట్టించుకోవడం లేదని సర్పంచ్‌లు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ ప్రభుత్వంలో సర్పంచ్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని ఎమ్మెల్యే కళావతి ఎదుటే సర్పంచ్‌లు బహిరంగంగా ఆరోపించారు. దీని పై ఎమ్మెల్యే సర్ధిచెప్పే ప్రయత్నం చేసారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గిరిజన సంక్షేమే ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపడుతున్న రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని, నాణ్యత లోపిస్తుందని మండల ఎంపిపి ఆదినారాయణ, సర్పంచ్ సుందరమ్మలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో 29రహదారి పనులకు గాను రూ.6కోట్లు నిధులు మంజూరైన పనులు ఇంత వరకు పూర్తికాలేదని సర్పంచ్‌లు ఆరోపించారు. అలాగే నాడు-నేడు పనులు కూడ సక్రమంగా జరగడం లేదన్నారు. అదే విధంగా గిరిజన రైతులకు విత్తనాల కొరత ఎక్కువగా ఉందని సర్పంచ్‌లు ఎమ్మెల్యే కళావతి దృష్టికి తీసుకువెళ్లారు. సర్పంచ్‌లు పేర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే కళావతి హామి ఇచ్చారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు జగనన్న సురక్ష పదకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ హెచ్ మోహనరావు, ఎంపిడివో సత్యం, వైస్ ఎంపిపి సరస్వతి, ఎంపిటిసిలు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సర్దుబాటు చార్జీల విధానం రద్దు చేయాలి



సీతంపేట, జూన్ 30, ప్రభాతవార్త

సర్దుబాటు చార్జీల విధానం రద్దుచేయాలని సిపిఎం మండల నాయకులు ఆరిక భాస్కరరావు, అప్పారావులు డిమాండ్ చేసారు. శుక్రవారం స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ట్రూ క్రైస్ సర్దుబాట చార్జీల వసూళ్ల నిలిపివేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టరాదన్నారు. గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200యూనిట్ల విధాన ం కొనసాగించాలన్నారు. అనంతరం సమస్యలు పరిష్కారం కోరుతు సబ్‌స్టేషన్ ఏఇలకు వినతిపత్రం అందజేసారు.

## టీడీపీ పట్టణ ఆత్మీయ సమావేశంలో తెలుగు తమ్ముళ్లు



రాజాం, జూన్ 30, ప్రభాతవార్త

రాజాం నటరాజ్ కల్యాణ మండపంలో పట్టణ 24వార్డులు ఆత్మీయ సమావేశం టౌన్ అధ్యఓఉలు నంది సూర్యప్రకాష్‌రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ మంత్రి కోండ్రు మురళీమోహనరావు నూతన టౌన్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం వల్ల చిత్తశుద్ధితో, బాధ్యతతో సక్రమంగా నిర్వహిస్తానని టౌన్ అధ్యక్షులు అన్నారు. కోండ్రు మురళీమోహన్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నంనాయుడు కార్యదర్శి ఎస్.రమేష్‌కుమార్, పొట్టి చిట్టిబాబు విశ్వబ్రాహ్మణ సాధికారిక బీసీ రాష్ట్ర కార్యవర్గ స్యులు, ముగడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వందల ఎకరాల్లో సుగంధ పంటల సాగు..



చదివిన చదువుకు తగ్గ ఉద్యోగం చేయాలనుకునే తరం మారింది. ఇప్పుడు ఇంజినీరైనా, డాక్టరైనా.. మనసుకి నచ్చిన పని చేయడంలోనే తమ విజయం దాగుదని నమ్మే రోజులివి. దాన్నే ఫాలో అయిపోయారు. నాగ్‌పూర్‌కి చెందిన అర్చన ముకుల్ అగర్వాల్. వందల ఎకరాల్లో సుగంధ పంటల సాగు.. వాటితో తయారు చేస్తోన్న ఎసెన్షియల్ ఆయిల్స్‌తో వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.

ఆమె స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం..

సొంతంగా వ్యాపారం చేయాలన్న కల, వరుసకష్టాలతో సతమతమవుతోన్న అన్నదాతలకు చేయూతగా ఉండొచ్చన్న ఆలోచనే తనని సాగు, వ్యాపార రంగంలోని వచ్చా అంటారు అర్చన . ఆమెది నాగ్‌పూర్. ఇంజినీరింగ్ చదవగానే పెళ్లయ్యింది. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే తన కాళ్లపై తాను నిలబడాలని అనుకునేవారామె. ఆ విషయాన్ని భర్త, అత్తింటివారికి చెబితే.. నీ ఇష్టమేనన్నారు. అయితే, ఎలాంటి ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలో తెలుసుకునేందుకు మాత్రం కాస్త సమయం పట్టింది. ఆ కాలంలోనే ఆ ప్రాంతంలోని రైతులు పంటలు సరిగా పండక, చేతికొచ్చిన పంటకు సరైన మద్దతు ధర దక్కక విలవిల్లాడటం గమనించారు. అప్పుడో ఆలోచన వచ్చి బంజరు భూముల్లో సైతం పండగలిగేవి ఏమున్నాయో తెలుసుకోవడం మొదలుపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా సుగంధ పరిమళాల మొక్కలకు, వాటి నూనెలకు ఉన్న డిమాండ్ గురించి అప్పుడే తెలిసింది అర్చనకు. దాంతో వాటి సాగు చేయాలనుకున్నారు. వినియోగదారుల అవసరాలను గుర్తించి సంబంధిత ప్రొడక్ట్‌లనూ మార్కెట్‌లోకి తీసుకురావాలనుకున్నారు. అలా 2014లో మంగళం ఆగ్రో సంస్థను ఏర్పాటు చేశారు. దీని కింద తీసుకొచ్చిన మొదటి ప్రొడక్ట్ సిట్రనెల్లా ఎసెన్షియల్ ఆయిల్. దోమలకు ఆరికట్టడానికి ఎక్కువమంది రసాయన ఉత్పత్తులను వాడటం, వాటివల్ల మనుషులకూ హాని జరుగుతోందన్న పరిశోధనలతో ప్రత్యామ్నాయంగా ఈ నేచురల్ రిపల్లెంట్ తయారీ చేపట్టారు.

**హాడావుడిగా పేరు పెట్టి...** సుగంధ పంటల సాగులో నిమ్మగడ్డిదే మొదటి ప్రాధాన్యం. తమకున్నఎనిమిదెకరాల బీడుభూముల్లోనే ఈపంట వేశారు. ఆపై దాన్నుంచి నూనె తీసి.. మస్కిటో రిపల్లెంట్ ఆయిల్‌ని తయారుచేశారు. దీన్ని తెలిసివారందరికీ వాడి చూడమని ఇస్తే.. ప్రభావవంగా పనిచేస్తుందన్న ఫీడ్‌బ్యాక్‌తో దాన్ని బ్రాండింగ్ చేయాలనుకున్నారు. ఇందుకోసం జేబులోనైనా, బ్యాగులోనైనా సులువుగా వెంట తీసుకెళ్లేలా ఈ తైలాన్ని పెన్ ఆకృతిలో గల స్ప్రే సీసాలో నింపి అమ్మకానికి తీసుకొచ్చారు. అయితే, ఈ లోగా ఓ సేంద్రియ ఉత్పత్తుల సెమినార్‌లో ప్రసంగించడానికి అర్చనకు ఆహ్వానం అందింది. దాంతో ఆవిడ సిట్రనెల్లా స్ప్రేయర్‌లకు హడావుడిగా సిట్‌స్ప్రే అనే పేరుని పెట్టేశారు. ఆ వేదికపై ఈ ఉత్పత్తులను ప్రదర్శించడంతో.. మంచి ఆదరణా లభించింది. దాంతో చుట్టుపక్కల గ్రామాల రైతులను ప్రోత్సహించి మరిన్ని ఎకరాల్లో వ్యవసాయం మొదలుపెట్టారు. క్రమంగా దేశవిదేశాల్లో దీనికి డిమాండ్ పెరగడం, మరిన్ని ఉత్పత్తుల అవసరం గుర్తించడంతో కాంట్రాక్ట్ వ్యవసాయ ఒప్పందాలు చేసుకోవడం ప్రారంభించారామె. అలా ప్రస్తుతం 500 ఎకరాల్లో గులాబీ, యూకలిప్టస్, నిమ్మగడ్డి.. వంటి సుగంధ పంటలెన్నో పండిస్తున్నారు. వీటి నుంచి గులాబీనీరు, నూనె, నిమ్మ, యూకలిప్టస్ ఆయిల్స్, ఫ్లోరల్ వాటర్స్, పెర్‌ఫ్యూమ్ సోప్‌లు, క్యాండిల్స్, డిటర్జెంట్‌లు, బేబీరోల్స్ వంటి ఉత్పత్తులెన్నింటినో తయారు చేస్తున్నారు. కొవిడ్ కాలంలో డిస్‌ఇన్‌ఫెక్షన్ స్ప్రేలు, హెర్బల్ శానిటైజర్లూ తీసుకొచ్చారు. ఆపై సుగంధ నూనెలు, సహజ పరిమళ ద్రవ్యాలు, ఎయిర్ ఫ్రెషనర్లు, అరోమా డిఫ్యూజర్‌లు, ఇండస్ట్రియల్ ఫ్రాగ్రెన్స్ ప్రొడక్ట్స్ వంటి వందల రకాల తయారీ చేపట్టారు. ఇలా సేంద్రియ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తేవడమే కాదు.. వాటిని అందరికీ అందుబాటు ధరల్లోకి తీసుకురావాలన్నది అర్చన ఆలోచన. తక్కువ సమయంలోనే సిట్రనెల్లా ఆయిల్ ఉత్పత్తితో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది సంస్థ. కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడమే కాదు. మరెన్నో కొత్త ఉత్పత్తులు తీసుకురావడం, మరిన్ని ప్రాంతాలకు విస్తరించడమే ల్యోంగా సాగుతున్నారామె. 'పెళ్లయితే మన అభిరుచుల్నీ, ఆసక్తుల్నీ వదిలి పెట్టేయక్కర్లేదు. పట్టుదలతో ముందుకెళ్తే ఏమీ లేదు' అంటారు అర్చన. ❑

# కలిసి నడవండి !



పనిలో పడితే ఆయనకు నేనొకదాన్ని ఉన్నానన్నదే గుర్తుండదు అన్నది ఆమె ఫిర్యాదు. మరి ఆయనా? పిల్లలుంటే చాలు నా ఊసే ఉండదు అనుకుంటారు. ఇద్దరూ ఒకరిమీద మరొకరు ఫిర్యాదు చేసుకుంటూ కూర్చొంటే దూరం తగ్గేదెలా? అందుకే.. రోజూ కాసేపు కలిసి నడిస్తే చాలు అన్యోన్యత పెరగడం ఖాయమంటున్నారు నిపుణులు.

- ఉదయమో, సాయంకాల వేళో.. ఓ 20 నిమిషాలు కేటాయించుకోండి. కలిసి ప్రకృతి లోనో, వాహనాల రొద లేని ప్రదేశంలోనో నడక ప్రారంభించండి. ఓ అధ్యయనం ప్రకారం భాగస్వామితో నడక కార్టిసాల్ స్థాయులు తద్వారా ఒత్తిడి తగ్గేలా చేయగలదట.
- ఇంట్లో అయితే టివి, పిల్లలు, పనులు, ఫోన్.. సరిగా మాట్లాడాలనుకున్నా దాన్ని కొనసాగనివ్వని అవాంతరాలెన్నో. ఈ సమయం మనసు విప్పి మాట్లాడుకోవడానికీ సాయపడుతుంది. అయితే ఫోన్‌ని మాత్రం వెంట తీసుకెళ్లొద్దు. మనస్తత్వ శాస్త్ర నిపుణుల ప్రకారం. ఈ సమయంలో మాట్లాడే ఏ అంశమైనా.. మనసు లోతుల్లోంచి వస్తుంది. అది బంధం బలపడేలా చేస్తుంది.
- నడక శరీరం, మనసు రెంటినీ ఉత్తేజితం చేస్తుంది. తెలియకుండానే మనసు కుదుటపడేలా చేస్తుంది. అందుకే భార్యాభర్తల మధ్య ఏదైనా వివాదం తలెత్తితే ఆలిగి కూర్చోక కలిసి నడవమంటారు.
- మాట్లాడటం ఇష్టం లేదా.. మౌనంగా కలిసి సాగినా మంచిదేనట. ఎలాగంటే.. సాధారణంగా ఆడవాళ్ల కంటే మగవాళ్లు వేగంగా నడుస్తారు. కలిసి వెళ్లేప్పుడు దాన్ని గమనించుకొని వేగం తగ్గించడం, ఇబ్బందిని కనుక్కోవడం వంటివీ సానుకూలాంశాలే. ఇద్దరూ ఇలా ఒకరినొకరు తెలియకుండానే గమనించుకుంటారట. దానికి తగ్గట్టుగా ప్రవర్తిస్తారట. ఇది ఇతర అంశాల్లోనూ కొనసాగి బంధం బలపడేలా చేస్తుంది. తగ్గట్టుగా ప్రవర్తిస్తారట. ఇది ఇతర అంశాల్లోనూ కొనసాగి బంధం బలపడేలా చేస్తుంది. ❑

**చెలి చిట్కా**



మీ డ్రెసింగ్ టేబుల్ సొరుగులో చిన్న అయస్కాంతం పడేయండి. పిన్నీసుల కోసం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ❑

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో చెవినొప్పి



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

చిన్న పిల్లల్లో చెవినొప్పి రావడం సర్వసాధారణం. దీన్నే ఇయర్‌ఏక్ ఓటైటిస్ మీడియా అని అంటారు. ఇది 3 నెలల పసి పిల్లలనుండి మూడేళ్ళ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 8 సంవత్సరాల వరకు పిల్లల్లో చెవినొప్పి వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 25% పిల్లలు చెవినొప్పితో బాధపడుతున్నారు. తల్లిపాలు త్రాగే పిల్లల కన్నా పోతపాలు త్రాగే పిల్లల్లో చెవినొప్పి రెండు రెట్లు ఎక్కువగా వస్తుంది. తల్లిపాలు త్రాగే పిల్లల్లో 6-12 నెలల వరకు, తల్లిపాలలోని సహజ సిద్ధమైన ఆంటిబాడీస్ వల్ల చెవి సమస్యలు రావు.

**కారణాలు :** పిల్లలు పడుకొని బాటిల్‌తో పాలు త్రాగడం వల్ల పాలుపొర పోయి చెవికి ఇన్ఫెక్షన్స్ వచ్చిచెవినొప్పి వస్తుంది. చెవిలోని యుస్టేషియన్ ట్యూబ్ చిన్నదిగా ఉండి సరిగా వృద్ధి చెందకపోవడం వల్ల, ముక్కు, గొంతు, చెవికి యుస్టేషియన్ ట్యూబ్ ద్వారా దగ్గరిగా ఉండడం వల్ల త్వరగా చెవి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకి స్నానం చేయించేటప్పుడు చెవిలోకి నీరు లేదా షాంపూ లేదా సబ్బు నీరు పోయినా, చెవుల్ని శుభ్రం చేయకపోయినా, ఎప్పుడూ తడిగా ఉండడంవల్ల, చల్లగాలిలో పడుకో బెట్టడం వల్ల, ఇరిటెంట్స్, ఎలర్జీ వల్ల, క్రిమి కీటకాలు దూరడం వల్ల, చెవిలో సెబాషి యస్ గ్రంథులు ఉత్పత్తి చేసే గుబిలి గట్టిగా పేరుకుపోవడం వల్ల చెవి నొప్పి వస్తుంది.

**వెలుపలి చెవి సమస్యలు :** సెగ్గడ్డలు, సెల్యూలైటిస్, సెభాషియస్ గ్రంథుల వాపు, తామర, ఎరిసిపిలస్, హెర్పిస్ వంటి చర్మ వ్యాధుల వల్ల, వాతావరణంలోని మార్పుల వల్ల, గాలికి డ్రైవింగ్ చేసిన, చెవిలో పెన్సిల్, బలపాలు, పుల్లలు, పిన్నీసులు, పెన్నులు, పెట్టి త్రిప్పడం వల్ల, చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు చెవుల్ని శుభ్రం చేయడానికి తరుచు ఇయర్ బడ్స్‌తో త్రిప్పడం పేలుళ్ళు, పెద్ద శబ్దాలు, చెవి మీద కొట్టడం, ఆడుకునేటప్పుడు కింద పడినా చెవినొప్పి వస్తుంది.



**మధ్య చెవి సమస్యలు :** గుబిలి ఎక్కువగా చేరడం, స్టఫలో కాకస్, సూడొమొనాస్, కాండిడా, ఆస్పెర్‌జిల్లస్ నైసర్ వంటి బాక్టీరియా, వైరస్, ఫంగస్ సూక్ష్మజీవుల వల్ల చెవినొప్పి వస్తుంది. బిగుతుగా ఉండే హెడ్‌ఫోన్స్, సరిగా అమర్చని ఇయర్‌ఫోన్స్, హెడ్‌ఫోన్స్ వల్ల, గట్టిగా ఉన్న చోట, మురికిగా ఉన్న నేలపై పడుకోవడం, దంతాలు వచ్చేటప్పుడు ఇరిటేషన్ వల్ల పళ్ళు కొరకడం నీళ్ళలో మునగడం, ఎక్కువగా స్విమింగ్ చేయడం వల్ల, నోరు అపరిశుభ్రత, చిగుళ్ళు, దంత, శ్వాసకోశ సమస్యల వల్ల, వేడ కండరాల వాపు ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, ఎడినాయిడ్స్, టాన్సిలైటిస్ వల్ల, ఫ్లూ జ్వరం, మీజిల్స్, డిఫ్తీరియా, గవద బిళ్ళల వాపు, మెడ, మధ్య చెవి వ్యాధులు, ట్రైజెమినల్ న్యూరాల్జియా మస్టాయిడైటిస్, మెనింజైటిస్ వ్యాధులు, విమాన ప్రయాణంలో గాలి పీడనంలో మార్పుల వల్ల, చెవినొప్పి వస్తుంది. చలికాలంలో, వర్షాకాలంలో చెవి ఇన్ఫెక్షన్స్ త్వరగా వస్తాయి దీని వల్ల కర్ణభేరి వెనుకల ద్రవం చేరి చెవి లోపల ఉబ్బిపోయి నొప్పి వస్తుంది.

**లోపలి చెవి సమస్యలు :** లాభింరిథైటిస్, స్వరపేటిక వ్యాధులు, కోలీస్టయటోమా, న్యూరోమా, ల్యాపస్, కేన్సర్ వ్యాధులు, ఆక్సిడెంట్స్ దెబ్బల వల్ల లోపలి చెవిలోని ఎముకలు దెబ్బ తినడం, కర్ణభేరికి రంధ్రం పడడం వల్ల చెవి నొప్పి వస్తుంది. ❑

# కలువ డిజైన్ల పూల కళ !







దుస్తుల స్టైల్ విషయంలోనే కాదు.. రంగులూ, డిజైన్ల ఎంపికలోనూ ఈ తరం ఆధునికంగా ఆలోచిస్తుంది. సంప్రదాయ శైలికి మోడర్న్ మెరుపులద్ది మెరిసిపోతుంది. అలా ఇప్పుడు కలువపూల ప్రింట్లదే సందడంతా. చీరలూ, కుర్తీలూ, బ్లవుజులూ, లెహెంగాలు.. ఇలా ఒకటేమిటి అన్నింటిపైనా వీటిదే హవా. మధుబనీ, పిచ్వాయి చిత్ర కళా నైపుణ్యంతో చూపరులను ఆకట్టుకుంటోన్న ఇవి అమ్మాయిల సొగసునీ రెట్టింపు చేస్తున్నాయంటే నమ్మండి.





# ఆకలి తీరింది

పళని సుబ్రహ్మణ్య స్వామి కొండకు దిగువలో ఒక పండ్ల వ్యాపారి అంగడి ప్రారంభించాడు. కొండ పైకి వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేని కాలమది. వ్యాపారికి స్వామి పట్ల అపార భక్తి. పళని సుబ్రహ్మణ్య స్వామి కొండకు దిగువలో ఒక పండ్ల వ్యాపారి అంగడి ప్రారంభించాడు. కొండ పైకి వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేని కాలమది. వ్యాపారికి స్వామి పట్ల అపార భక్తి. అందుకే తనవద్ద పనిచేసే కూలీతో రోజూ బుట్టెడు పండ్లను నైవేద్యం కోసం పంపించే వాడు. కూలీ కూడా మహా భక్తుడే. ఒక్క పండు కూడా తినకుండా దైవాన్ని స్మరిస్తూ కొండమెట్లు ఎక్కి స్వామివారికి సమర్పించి వచ్చిన తర్వాత భోజనం చేసేవాడు. ఇలా కొన్నాళ్లు గడిచాయి. ఒకరోజు ఎప్పట్లాగే యజమాని ఇచ్చిన పండ్లను తీసుకెళ్తుండగా నీరసంతో కళ్లు తిరిగి పడి పోయాడు. కొద్ది సేపటికి తేరుకొని, స్వామిని స్మరించి, క్షమాపణ చెప్పుకుని నాలుగు పండ్లు భుజించి మిగిలినవి సమర్పించి వచ్చేశాడు. ఈ సంఘటన గురించి యజమానికి చెప్పలేదు. ఆ రోజు రాత్రి స్వామివారు వ్యాపారికి కలలో సాక్షాత్కరించి, నువ్వు రోజూ బుట్ట నిండా పండ్లు పంపుతున్నావు. నిజానికి ఈ రోజు మాత్రమే నాలుగు పండ్లు నాకు అందాయి. నా ఆకలి తీరింది అంటూ అంతర్థానమయ్యారు. ఆశ్చర్యపోయిన వ్యాపారి మర్నాడు కూలీని పిలిచి తన స్వప్నాన్ని ప్రస్తావించి నిజం చెప్పు, ఇన్నాళ్లుగా పండ్లన్నీ దేవాలయంలో ఇస్తున్నావా? లేక దుర్వినియోగం చేస్తున్నావా? అని గదమాయించాడు. దాంతో కూలీ ముందురోజు ఏమైందో పూసగుచ్చినట్లు చెప్పాడు. వ్యాపారి విస్మయం చెందాడు. యదార్థం బోధపడింది. పేదలకు ఇచ్చే ఆహారం పరమాత్మకు చేరుతుందనే సత్యాన్ని గ్రహించాడు. నాటి నుంచి కొండకు వెళ్లే పేదల ఆకలి తీరుస్తూ వారి సంతోషంలో భగవంతుణ్ణి దర్శిస్తూ ధన్యుడయ్యాడు. ❑

ఆధ్యాత్మికం

# ఎక్కువగా ఆలోచిస్తుంటే..



ఆలోచించడం, బాధ పడటం మానవ సహజం. కానీ కొంతమంది అతిగా ఆలోచిస్తుం టారు. చిన్నచిన్న వాటికే ఎక్కువ గా ప్రభావితమవు తుంటారు. ఆ సునామీలో కొట్టుకు పోతుంటారు. వాటి నుంచి బయటపడలేక ఒత్తడికి లోనవుతుంటారు. మానసిక సంతులతను దెబ్బతీసే ఈ సమస్యల నుంచి బయటపడటానికి నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు. అవేంటో చూసేద్దామా.

**కారణం తెలుసుకోండి..** అతిగా ఆలోచించడానికి కారణం తెలుసుకోండి. మిమ్మల్ని ఎక్కువగా బాధించే విషయాన్ని పదేపదే గుర్తుచేసుకోడానికి ప్రయత్నించకండి. ఆ విషయంలో మీకు తప్పు చేసిన భావన ఉంటే దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయండి. సరిదిద్దలేనిది అయితే బాధపడినా లాభం లేదని తెలుసుకోండి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడండి.

**మనసు మళ్లించండి..** ఆలోచనలకు తావు లేకుండా మనసును మళ్లించండి. పాటలు వినడం, వంట చేయడం, పెయింటింగ్స్ వేయడం, డ్యాన్స్, సన్నిహితులతో గడపడం, విహారయాత్రలు, మొక్కలను పెంచడం, సామాజిక సేవ, అనాథ లేదా వృద్ధాశ్రమాలు సందర్శించడం వంటివి అతి ఆలోచనల నుంచి విరామాన్ని ఇస్తాయి.

**వ్యాయామాలు :** శ్వాస మీద ధ్యాస ఉంచే వ్యాయామాలు చేయండి. మీ మీద మీరు నియంత్రణ సాధించేందుకు ఇవి సహాయపడతాయి. జిమ్‌కు వెళ్లండి ఫిట్‌నెస్‌మీద దృష్టి పెట్టండి. శారీరక శ్రమ మానసిక సమస్యల నుంచి దూరం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉత్తేజపరుస్తుంది.

**సహాయం చేయండి..** వీలైనంత మేరకు ఇతరులకు సహాయం చేయండి. ధార్మిక, సామాజిక సేవల్లో పాల్గొండి. రోజులో కొంత సమయం దీనికి కేటాయించండి.

ఇతరులకు

ఇతరుల సమస్యలను దగ్గర నుంచి చూసే వీలుంటుంది. కనుక మనం ఎంత ఉన్నతమైన జీవన శైలిని పొందామో అర్థం అవుతుంది. చిన్న చిన్న నిరాశలు దరిచేరకుండా ఉండటానికి ఇది ఉపయోగపడు తుంది. ❑

# బీట్‌రూట్ బజ్జీ

వర్షాకాలంలో బీట్‌రూట్ బజ్జీ ఇలా ఇంట్లోనే తయారు చేసుకుని ఎంచక్కా తినేయండి.

**కావలసినవి :** బీట్‌రూట్-3 (పెద్దవి, పైతొక్క తొలగించి.. గుండ్రటి చక్రాల్లా కట్ చేసుకోవాలి). శనగపిండి-1 కప్పు, ఉప్పు-కారం-సరిపడా, కార్న్ పౌడర్-పావు కప్పు. బేకింగ్ సోడా-కొద్దిగా, నీళ్లు-కావల్సినన్ని, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ.....** ముందుగా ఒక బౌల్‌లో శనగపిండి, కార్న్ పౌడర్, ఉప్పు, కారం, గరం మసాలా, బేకింగ్ సోడా వేసుకోవాలి. కొద్ది కొద్దిగా నీళ్ల పోసుకుంటూ తోపులా చేసుకోవాలి. అందులో బీట్‌రూట్ ముక్కల్నిన ఒకదాని తర్వాత ఒకటి ముంచి.. నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ఈ బజ్జీలను వేడి వేడిగా ఉన్నప్పుడే సాస్ లేదా చట్నీల్లో నంజుకుని తింటే భలే రుచిగా ఉంటాయి. ❑



## జనావాసాల మధ్య గ్యాస్ గొడౌన్‌ను ఉంచవద్దు



ఇచ్ఛాపురం, జూన్ 30, ప్రభాతవార్త

జనావాసాల మధ్య గ్యాస్ గొడౌన్‌ను ఉంచవద్దని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. రథంవీధిలో గ్యాస్ ఏజెన్సీ స్టాక్ పాయింట్ ఉంచడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వేరే ప్రాంతానికి మార్చాలని కోరారు. దీనిపై మాట్లాడిన సివిల్‌డిటి సంతోష్ అక్కడ నుంచి తరలిస్తామని చెప్పారు. 4,5,6 మరియు 11 వార్డులలో ప్రజలకు కొళాయిల తాగునీటి సరఫరా సక్రమంగా అందడం లేదని కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరా, పరపటి మంజులత, ఆశి లీలారాణిలు ప్రశ్నించారు. రోజువిడిచి రోజు నీరు ఇస్తున్నప్పటికి పూర్తిస్థాయిలో నీరు అందడం లేదని చెప్పారు. కొళాయిలకు మోటార్లు బిగించడం వల్ల నీరు అందడం లేదని చెప్పడంతో అదే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని కోరారు. రత్తకన్న మూడు వార్డులపై అలసత్వం వహిస్తున్నారని కౌన్సిలర్ చిడిపోతు జగన్ నిలదీశారు. రోడ్లు, కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎందుకు పనులు చేర్చడం లేదని అన్నారు. పురుషోత్తపురం వార్డులో కాలనీలో రోడ్లు నిర్మించాలని కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ కోరారు. కాలువలపై కవర్‌స్లాబ్‌లు వేయాలని కౌన్సిలర్ ఆశి లీలారాణి కోరారు. వలంటీర్ల నిర్లక్ష్యం వల్ల అమ్మఒడి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ ప్రశ్నించారు. ఈకెవైసీ, ఎన్‌పిసిఐ లింక్ ఉండి అర్హత ఉన్న ప్రతిఒక్కరికి అమ్మఒడి అందేలా చూస్తామని కమిషనర్ రమేష్ చెప్పారు.

## ఈదుపురం పిహెచ్‌సి నిర్మాణ పనులు వేగవంతం చేయండి



ఇచ్ఛాపురం, జూన్ 30, ప్రభాతవార్త

ఈదుపురం రూరల్ పిహెచ్‌సి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జెడ్పీటీసీ కోరారు. ఆమె నిర్మాణంలో ఉన్న పిహెచ్‌సి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వేగంగా నిర్మించి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్వో ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో సమస్యలు పరిష్కారం



ఇచ్ఛాపురం, జూన్ 30, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉంటే పరిష్కారమవుతాయని కమిషనర్ ఎన్.రమేష్ అన్నారు. 23వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బెల్లుపడ కాలనీలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 11 రకాల ధృవపత్రాలు సేవలు ఉచితంగా అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



ఇచ్ఛాపురం, జూన్ 30, ప్రభాతవార్త

చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ అన్నారు. స్థానిక బాలుర జూనియర్ కళాశాలలో ద్విచక్ర వాహనాల వల్ల మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు వ్యసనాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అర్హులైన వారు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చిరంజీవి, మురళీపండా, పొట్నూరు శంకర్, దివాకర్, కృష్ణతేజ, శంకర్, మాధవరావు, నిఖిల్, బుల్లు, ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట పోర్టులో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



సంతబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మించనున్న పోర్టులో స్థానికులకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించా లని శుక్రవారం సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇస్తామని, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలు ఆయా పరిధిలో పెట్టి యువతకు చేయూత నిస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి సర్వసభ్య సమావేశం ద్వారా ధన్యవాదాలు తెలిపారు. మండలం మూలపేట పోర్టులో వీటిని తూచా తప్పకుండా అమలు జరిపించాలని, నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు అవసరమైన శిక్షణ ఇప్పించాలని అందులో కోరారు. మూలపేట పోర్టులో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలునియామకాలు సక్రమంగా జరుపుటకు విశ్వసముద్ర ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంఘాలు యువజన సంఘాలు,మహిళా సంఘాలు,పాత్రికేయ సంఘాలతో కలిపి ఒక నియామక బోర్డు ఏర్పాటు చేసి ఆ బోర్డు ద్వారానే ఉద్యోగ నియమకాలు జరపాలని సర్వసభ్య సమావేశంలో చర్చించి తీర్మానించి చర్యలు చేపట్టవల్సిందిగా కోరారు. తీర్మానం ప్రతిని భావనపాడు సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డి సభలో చదివి వినిపించారు. ఈ తీర్మానంను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలో గంజాయి కలకలం

### పేటలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



నరసన్నపేట, జూన్ 30, ప్రభాతవార్త

జిల్లాలో గంజాయి అలజడి సృష్టించడంతో పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఈ దిశగా జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు నరసన్నపేట పోలీసులు శుక్రవారం నరసన్నపేట పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనుమానం ఉన్న ప్రతి వీధుల్లోనూ, దుఖాణాల్లోనూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రాము ఆధ్వర్యంలో ఎస్సై వై.సింహాచలం తన సిబ్బందితో దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా దేశవానిపేట, పల్లిపేటరోడ్,పాత బస్టాండ్, మార్కెట్, పెద్దపేట, కొత్త బస్టాండ్, తదితర ప్రాంతాల్లో షాపులతో సహా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లుగా గాని వినియోగిస్తున్నట్లుగా గాని సమాచారం తెలిసినట్లయితే తమకు తెలియజేయాలని సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీంతో పాటు నరసన్నపేట నియోజకవర్గంలోని పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల్లో కూడా తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని స్పష్టం చేశారు. అయితే ఈ దాడుల్లో సేకరించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని అన్నారు.

## బస్సు షెల్టర్‌నకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

సోంపేట, జూన్ 30, ప్రభాతవార్త

సోంపేట మండలం గొల్లగండి గ్రామపంచాయతీ సిహెచ్ గొల్లగండి గ్రామంలో బస్‌షెల్టర్‌నకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీటీసీ సభ్యులు మద్దు ఈశ్వరరావు, సర్పంచ్ నాగం భాస్కరరావు, ఇసకలపాలెం ఎంపీటీసీ ప్రతినిధి బైపల్లి తిరుపతి, వైస్‌సర్పంచ్ ఎ ర్ర మాధవరావు, అమర లోకనాథం, పి.మదన్, గండుపల్లి దండాసి, నిట్ట మాధవరావు, తెప్పల సుందర రావు, జి.చంద్రశేఖర్, వలంటీర్లు, తెప్పల సుందరరావు, జి.చంద్రశేఖర్, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త


నేటి నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని జెసిఎస్ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట, నీలంపేట, కురుడు, మహాసాహెబ్‌పేట సచివాలయాల్లో సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 11 రకాల సేవలకు రుసుం లేకుండా ప్రజలకు అందివ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ వందశాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్నసురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, ఎంఎల్‌ఓ తారక్, ఎంపీటీసీ చుక్క లోకనాధం, సర్పంచ్ కోతి చిన్నారావు, దండాసి సింహాచలం, రొక్కం సత్యన్నారాయణ, శివారెడ్డి, ఉపసర్పంచ్ దాసరి శిమ్మయ్య, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## చిన్నవాడు కుటుంబ సభ్యులకు పరామర్శ

కోటబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన ముద్ద చిన్నవాడు మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు పలువురు వైసీపీ నాయకులు శుక్రవారం పరిశీలించి ప్రగాడ సానుభూతి తెలిపారు. వీరిలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, ఎంపీటీసీ చుక్క లోకనాథం, తోట సింహాచలం, దండాసి సింహాచలం, తోట శ్రీరామ్మూర్తి, రొక్కం ఆదిబాబు, తదితరులు ఉన్నారు.

## జలుమూరులో జగనన్నకు చెబుదాం



జలుమూరు, జూన్ 30, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ప్రతి గురువారం లేక శుక్రవారం జరుగుతున్నట్లు ఎంపీడిఓ, ఎమ్మార్వో ఎల్వి అప్పారావు, బి.సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంపై మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ రోజు ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాసరావు, ఎఓ సురేష్, మండల ఇంజనీర్ శ్రీధర్, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, ఎంఇఓ ఎంవిఆర్‌ఎస్ ప్రసాదరావు, ఎపిఓ సోమేష్ పాల్గొన్నారు.

## ఎర్రన్న విద్యా సంకల్పంకు విశేష స్పందన



శ్రీకాకుళం, జూన్ 30, ప్రభాతవార్త

ఎంపీ రామ్మోహన్‌నాయుడు నిర్వహిస్తున్న ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఇప్పటికే దాదాపు 9000కు పైగా రిజిస్ట్రేషన్లు పూర్తయ్యి జూలై 2వ తేదీనపరీక్ష నిర్వహించడానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతన్నాయి. ఈ సందర్భంగా ఎంపి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం విద్యల నిలయంగా మార్చడమే నాన్న ఎర్రన్నాయుడు ప్రగాఢ కోరిక. అందుకు అనుగుణంగా ఆయన ఆశయ సాధన కోసం నేను ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాను. గత నాలుగేళ్లుగా ఎంతో మంది నిరుద్యో గులు పరీక్షల కోసం ఎదురు చూస్తూ మారిన సిలబస్‌కు అనుగుణంగా పుస్తకాలను కొనలేకపోతున్నారని గ్రహించి నాన్న ఆశయ సాధన కొరకు, శ్రీకాకుళం నిరుద్యోగ యువతకు నా వంతు సహాయం అందించాలని ఈ కార్యక్రమాన్ని సంకల్పించినట్లు తెలిపారు. కోటబొమ్మాళిలో జూన్ 10వ తేదీన మొదలు పెట్టిన ఈ కార్యక్రమానికి దాదాపు మొదటి దశలో 5000కు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని అన్నారు. ఐతే ఇంకా ఎంతో మంది యువతీ యువకుల కోరిక మేరకు రిజిస్ట్రేషన్ గడువును 25వతేదీ వరు పొడిగించడం జరిగిం ది. కేవలం చివరి 5 రోజుల్లో దాదాపు 4000 మందికి పైగా రిజిస్ట్రేషన్లు పూర్తి కావడం ప్రజల ఆశేష స్పం దనకు తార్కాణమని ఆయన అన్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో ప్రతి నియోజకవర్గంలో మొదటి మూడు స్థానాలు సాధించిన యువతకు ఒక్కొక్కరికి 10వేలు స్కాలర్‌షిప్ మరియు మొదటి 100 స్థానాలు సాధించిన యువతకు ఉచితంగా పుస్తకాల సెట్‌ను ఈ పరీక్ష ద్వారా ఎంపీ రామ్మోహన్‌నాయుడు అందిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ, గ్రూప్ 1 మరియు 2, పోలీస్ పరీక్షలకు సన్నాహం అవుతున్న నిరుద్యోగ యువత పాల్గొననున్నారు. ఈ పరీక్ష జూలై 2 తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీకాకుళంలోని గురజాడ కళాశాల, ఎస్ఆర్ కళాశాల, శివాని ఇంజనీరింగ్ కళాశాల, వెంకటే శ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. టెక్కలిలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మరియు పలాసలో శ్రీ గురుకుల పాఠశాల, శ్రీ గురుకుల జూనియర్ కాలేజ్, విద్యావాహిని కళాశాల, మదర్‌థెరిసా పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. ఇప్పటికే హాల్ టిక్కెట్లును మెయిల్ ద్వారా, వాట్సాప్ ద్వారా సందేశాలను జిల్లాలో రిజిస్ట్రేషన్‌చేసుకున్న వారందరికీ పంపించారు. ఈ పరీక్షను శ్రీకాకుళంలో దాదాపు 5500 మంది రాస్తుం డగా, టెక్కలిలో 1300 మంది, పలాసలో 1600 మంది రాయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో దాదాపు 1450 మంది నిరుద్యోగ యువత డిఎస్సీ పరీక్షను 2470 మంది పోలీసులకు సంబంధించిన పరీక్షను 5000 మందికి పైగా నిరుద్యోగ యువత గ్రూప్ 1 మరియు గ్రూప్ 2 పరీక్షను రాయనున్నారు.

**పరీక్షకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ**

జూలై 2వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో యువత పెద్దసంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ రామ్మోహన్‌నాయుడు కోరారు. పరీక్షకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా 9030555251, 9347435842 ఫోన్ నెంబర్లుకు తెలియజేయాలని ఆయన అన్నారు. పరీక్షకు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు క్షేమంగా వచ్చి దిగ్విజయంగా పరీక్ష రాసి క్షేమంగా తిరిగి వెళ్లాలని ఆయన ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## ప్రజాసంక్షేమం జగనన్నకే సాధ్యం : తిలక్



నందిగాం, జూన్ 30, ప్రభాతవార్త

ప్రజాసంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై జరిగిన సమావేశంలో తిలక్ మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని వర్గాలకి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే ఈ సురక్ష కార్యక్రమంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుంచి జరగనున్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి ప్రజాప్రతినిధి సహకరించాలని కోరారు. మండలంలో రెండు బృందాలుగా అధికారులు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై.పద్మావతి, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, ఈఓఆర్‌డి రాజారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## మారని తీరు... అదే తంతు

### సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం -సమయపాలన పాటించని సభ్యులు, అధికారులు -కోరం లేక గంటన్నర ఆలస్యంగా ప్రారంభం - ముఖ్యశాఖల అధికారులు గైర్హాజరు -సభ్యులు కాని వారిదే (గన్‌మేన్)లదే హవా



సంతబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తీరు మారలేదు. జరిగిన మూడు సమావేశాలు మాదిరిగానే శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశం అదే తంతుగా కొనసాగింది. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి హాజరయ్యారు. అయితే ఉదయం 10 గంటలకు జరగాల్సిన ఈ సమావేశం కోరం సభ్యులు లేక హాజరు లేక 11.30కు ప్రారంభమైంది. సభ్యులు కానివారు ఎక్కువ మంది సమావేశంలో పాల్గొనడం విశేషం. అలాగే ముఖ్య సేవకులు, అధికారులు ఈ సమావేశానికి రాకపోవడం పరిపాటిగా మారింది. ముందుగా ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అంటే ఎంపీటీసీలు, అధికారులు నిర్లక్ష్య దోరణితో ఉన్నారని, కనీసం సమయపాలన కూడా పాటించడం లేదన్నారు. ఇప్పటికైనా మారి సమావేశ మర్యాదను కాపాడాలని ఆయన కోరారు. దువ్వాడ వాణి కలుగజేసుకుని ఎంత మంది సర్పంచ్‌లు వచ్చారు చేతులెత్తండని అడిగారు. అలాగే ఎంపీటీసీలు ఎంత మంది వచ్చారని ఆమె సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కార వేదిక అయిన ఈ సమావేశానికి గైర్హాజరైతే రేపు మీరు ప్రజలకు ఏమిటి సమాధానం చెబుతారని ఆమె అన్నారు. పంచాయతీలో సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ప్రజలతో సంబంధాలు తెగిపోయాయని సంక్షేమ పథకాల అమలులో మా పాత్ర ఏమి లేదని అందుకే ప్రజలు మమ్మల్ని పట్టించుకోవడం లేదని అందుకే ప్రజలు మమ్మల్ని పట్టించుకోవడం లేదని భావనపాడుసర్పంచ్ బుడ్డా మోహన్‌రెడ్డి, వడ్డివాడ సర్పంచ్ గూట్ల మల్లేసు, దువ్వాడ వాణి దృష్టికి తీసుకు వచ్చారు. జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో నేరుగా ప్రజలకే అందిస్తుంది. గత హయాంలో కార్యకర్తల చెంతకు వెళ్లిన పథకాలు మన ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు అందుతున్నాయి. అదే వారికి మనకి తేడా. రానున్న 30 ఏళ్ల జగనన్న సీఎంగా ఉంటారని దువ్వాడ వాణి సభ్యులకు సమాధానం ఇచ్చారు. అనంతరం మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు మాట్లాడుతూ ఈ సమావేశంలో సభ్యులు కాని వారు పాల్గొనడం తప్పు అయితే వారే ఎక్కువ మంది మాట్లాడితే ఇది సభా మర్యాద కాదని దీనిని అధికారులు నిరోధించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖపై చర్చ జరుగుతుండగా ప్రతి పంచాయతీలో చాలా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఏఈ నర్సింగరావు ఏ పని చేయడం లేదు మాకొద్దు అంటూ ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశంలో కేకలు వేశారు. సక్రమంగా ఉన్నవాటికి కూడా బిల్లులు పెట్టడం లేదని ఇలాంటి అధికారి మనకు అవసరమా అంటూ దువ్వాడ వాణి దృష్టికి తెచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమం అనంతరం హౌసింగ్‌పై రివ్యూ సమావేశం పెడతాను. అప్పటిలోగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపో అంటూ ఆమె హెచ్చరించారు. అనంతరం రెవెన్యూశాఖపై చర్చ జరుగుతుండగా బోరుభద్ర, దండుగోపాలపురం హెచ్‌ఎన్‌పేట పంచాయతీలలో భూసమస్యలు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయని పలువురు సభ్యులు వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, చింతాడ చిన్నారావు, సర్పంచ్ మార్పు అశోక్, తహశీల్దార్ చలమయ్యను ప్రశ్నించారు. దీనిపై దువ్వాడ వాణి కలుగజేసుకుని తహశీల్దార్ మీరు ఈ సమస్య సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. సత్వరమే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆమె అన్నారు. సమయం ఎక్కువ కావడంతో కొన్ని శాఖలు తప్ప మిగతా శాఖలపై చర్చ జరగలేదు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి గోవింద్, ఎంపీడీఓ ప్రేమలీల, తహశీల్దార్ చలమయ్య, ఎంఈఓ చిన్నవాడు, నౌపడ, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర వైద్యాధికారులు డాక్టర్ నందిని, సుధీర్, సంధ్యారాణి, అవని, ఏఓ శ్రీలక్ష్మి, ఐసిడిఎస్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీరంగం వీరాస్వామి, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సెంట్రల్ నూతన అధ్యక్షులుగా పొన్నాడ



ఆముదాలవలస, జూన్ 30, ప్రభాతవార్త

శ్రీకాకుళం లయన్స్ క్లబ్ సెంట్రల్ నూతన అధ్యక్షులుగా రాగోలుకు చెందిన పొన్నాడ రవికుమార్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం జరిగింది. క్లబ్ మెంబర్ నటకుల మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ పరిచయ కార్యక్రమంలో కార్యదర్శిగా టెక్కం రామ్‌గోపాల్, కోశాధికారిగా శిల్ల మణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, అన్నదాన కార్యక్రమాలు, నిరుపేదలకు విద్యార్థులకు చేయూత, ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోనే అత్యున్నత సేవా క్లబ్‌గా నిలపడానికి కృషి చేస్తానని అన్నారు. లయన్స్‌క్లబ్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు సభ్యులు సహకరించాలని కోరారు. 52 వారాల పాటు 100 కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.విష్ణుమూర్తి, ఎం.కె.మిశ్రో, కోట నాగేంద్ర భూపతినాయుడు, డాక్టర్ బడాన ఈశ్వరరావు, గొద్దు రామకృష్ణ, జోగి భారతి, డబ్బీరు వాసు, కిల్లి అప్పారావు, సభ్యులు సీపాన రమేష్‌కుమార్, భగవత్ సింగ్, కృష్ణకాంత్, దీర్ఘాసి తిరుమలరావు, వరుణ్, సునీల్, రామ్మోహన్ పట్నాయక్, నటుకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యునిగా అనిల్ శర్మ



పలస, జూన్ 30, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిన పలాస మున్సిపాలిటీకి చెందిన ధర్మపురి అనిల్‌శర్మకు పలాస తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన కింజరాపు రామ్మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష. అనంతరం మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా తనను టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యునిగా నియమించిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు అందుకు కారకులైన ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు, గౌతు శిరీషాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త 25



## గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

మెళియాపుట్టి, జూన్ 30, ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలోని పెద్దలక్ష్మీపురం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ సక్రమంగా పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో రెండుసార్లు గుడ్లు ఇస్తున్నారని పూర్తిగా పండ్లు ఇవ్వడం లేదని పిల్లలు తెలియజేశారు. ఇటీవల తహశీల్దార్ తనిఖీ చేసిన నేపథ్యంలో మూడు రోజుల అరటి పండు ఇస్తున్నారని తెలిపారు. మెనూ బోర్డు కూడా లేదని వంటశాల ఈగలు, దోమలతో అధ్వాన్నంగా ఉన్నట్లు గుర్తించారు. త్రాగునీటి ట్యాంకు సైతం పూర్తిగా పరిశుభ్రంగా లేదని ఆయా నీటి శాంపిల్ తీసుకున్నారు. అదే విధంగా మరుగుదొడ్లుకు తలుపులు లేవు. అస్సలు పరిశుభ్రత పాటించడం లేదని వార్డెన్ జన్ని రామారావు, హెచ్‌ఎం దుర్గాప్రసాద్‌లను సస్పెండ్ చేస్తామని తెలిపారు. బియ్యం నాశిరకంగా ఉంది. పూర్తిగా ఉప్మా రూపంలో ఉన్న అన్నాన్ని పిల్లలకు పెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న పోషక పదార్థాలు అన్నింటిని కూడా పక్కదారి పట్టిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ గుర్తించారు.

## మోడల్‌స్కూల్‌లో ప్రశాంతంగా మిగులు సీట్ల ప్రవేశ పరీక్షలు

పాతపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతులకు సంబంధించి మిగులు సీట్లు భర్తీకి శుక్రవారం ప్రవేశ పరీక్షలు ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రవేశపరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి మెరిట్ లిస్ట్ ఆధారంగా సీట్లు భర్తీ జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు సత్కరించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరులో సామూహిక బీజామృతంతో విత్తనశుద్ధి

కొత్తూరు, జూన్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులో మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యలో సామూహిక బీజామృతంతో విత్తనశుద్ధి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ విత్తనశుద్ధి వలన చీడపీడలకు చెక్ పెట్టవచ్చని రైతులకు తెలిపారు. ప్రధాన పంటకు ఎటువంటి తెగుళ్లు, పురుగులు రాకుండా ఉండాలంటే తప్పకుండా బీజామృతంతో విత్తనశుద్ధి చేయాలన్నారు. కావున ప్రతి ఒక్క రైతు విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. అలాగే బీజామృతం తయారీకి కేవలం పది రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందన్నారు. దీని ద్వారా కొన్ని చీడపీడలు తరిమి కొట్టవచ్చని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు రవణమ్మ, శ్రీలత, మాధవిలతో పాటు రైతులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత

కంచిలి, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎంపీపీ పైల దేవదాసురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ దేవదాసురెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి విద్యకు అనేక సంస్కరణలు చేసి ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ఎన్నో మార్పులు చేసి ఉన్నతమైన విద్యను విద్యార్థులకు అన్ని వసతులతో అందిస్తున్నారని అన్నారు. అనంతరం ఎంఈఓ2గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.చిట్టిబాబును అందరికీ పరిచయం చేశారు. కార్యక్రమంలో ఎంఇఓ ఎస్.శివరాంప్రసాద్, హెచ్‌ఎంలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఆదర్శ పాఠశాలకు రావాలి

కంచిలి, జూన్ 30, ప్రభాతవార్త

మండలం ఎంఎస్‌పల్లి ఆదర్శపాఠశాలలో 2023-24 ఆరవ తరగతి ప్రవేశంకు అర్హత పొందిన విద్యార్థులు ఒరిజినల్‌సర్టిఫికేట్లుతో రావాలని ప్రిన్సిపాల్ కోరారు. సెలక్షన్ కాబడిన విద్యార్థుల లిస్టు నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని, విద్యార్థులు పరిశీలించి విద్యార్థి, తల్లిదండ్రుల ఒరిజినల్ ఆధార్‌కార్డులు, స్టడీ సర్టిఫికేట్, ఒరిజినల్ టీసీ మూడు రోజుల్లో అనగా 4వ తేదీన మంగళవారం సాయంత్రం 4 గంటల్లోపు పాఠశాలకు వచ్చి అందజేయాల్సిందిగా కోరారు. 4వ తేదీ లోపు రాకపోతే విద్యార్థి అడ్మిషన్ రద్దు చేసినట్లుగా భావించడం జరుగుతుందని అన్నారు.

## ప్రజలకు మంచి సేవలందించాలి

కంచిలి, జూన్ 30, ప్రభాతవార్త

సచివాలయాల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం మకరాంపురం, జాడుపూడి సచివాలయంలను పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం పనులు పురోగతిపై సమీక్ష జరిపారు. ప్రతి గ్రామ సచివాలయాల్లో సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వీలైనన్ని ఎక్కువ ప్రజాసేవలు అందించాలని ఈ సేవలన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులై ఉండి కూడా అనర్హులైన ప్రజలకు లబ్ధి పొందేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

## రాష్ట్రాభివృద్ధి విద్యతోనే సాధ్యం

కవిటి, జూన్ 30, ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి విద్యతోనే సాధ్యమంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలస్తూ అదే బాటలో పయనిస్తున్నారని ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. శుక్రవారం అమ్మఒడి కార్యక్రమాన్ని రాజపురంపంచాయతీ పరిధిలో ప్రారంభోత్సవం చేయగా ఇందులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం ముఖ్యమంత్రి జగనన్నకు రెండు కళ్లు అంటూ ప్రతి పేద విద్యార్థి కూడా ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే ధ్యేయంగా జగనన్న పని చేస్తున్నారని ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ సనపల కృష్ణారావు, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, ఎంపీడీఓ సూర్యనారాయణ, ఎంఇఓ ధనుంజయ మజ్జి, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టించాలి

కవిటి, జూన్ 30, ప్రభాతవార్త

చెత్త నుంచి సంపద సృష్టించాలంటూ టెక్కలి బిఎల్‌పిఓ ఐ.వి.రమణ అన్నారు. శుక్రవారం కవిటి మేజర్ పంచాయతీలో ఉన్న చెత్తనుంచి సంపద కార్యాలయాన్ని స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు సమక్షంలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఐవి రమణ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌డిఓ శివాజీ, ఈఓ వీరభద్రస్వామి, స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూన్ 30, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలం తర్లిపేట పంచాయతీ నారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధికారులతో కలిసి గడపగడపకు వెళ్లి వారికి ఈ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిని వివరించారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కొని పథకాలు అమలు చేశారన్నారు. అలాగే గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, టెక్కలి మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, కవిటి రామరాజు, బొడ్డు అప్పన్న, పూజారి సత్యం, వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## జూలై 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష : మంత్రి డాక్టర్ సీదిరి



పలస, జూన్ 30, ప్రభాతవార్త

జూలై 1నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొదలు కొబోతున్న జగనన్న సురక్ష కార్యక్రమంకి సంబంధించి పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జగనన్న సురక్ష అంటే మనందరికీ ఇదివరకే తెలుసునని, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో జగన్మోహన్‌రెడ్డి ఆశయం మేరకు ప్రజలందరికీ కూడా రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా, కుల, వర్గాలకు అతీతంగా సంతృప్తి పరిచే విధంగా అన్ని రకాల సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని, దేశంలో మరెక్కడా కూడా ఇటువంటి పరిస్థితి లేదని, ఇన్ని సంక్షేమ పథకాలు కూడా ఎక్కడ లేవని, ఎక్కడ ఒక రూపాయి అవినీతి లేకుండా ఒక రూపాయి లంచం లేకుండా ప్రజలకు నేరుగా లబ్ధి జరగడం అనేది దేశంలో మరెక్కడ లేదని ఇది ఒక ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో మాత్రమే జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని జగనన్న సురక్ష కార్యక్రమంలో ఈ సమస్యలన్నింటిని పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.

01-07Pg10exHMNWJQEG:Layout 1 7/1/23 12:13 AM Page 1



# రెండో టెస్టులో ఇంగ్లండ్ 325 పరుగులకు ఆలౌట్



## యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియాదే పైచేయి

**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండోటెస్టులో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్‌స్కోరు 278/4స్కోరుతో మూడోరోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ మరో 47 పరుగులు మాత్రమే జతచేసి మిగతా ఆరువికెట్లను కోల్పోయింది. దీనితో ఆసీస్‌కు 91 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించినట్లయింది. ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో బెన్‌డకెట్ 98 పరుగులుచేసి రెండు పరుగుల తేడాతోసెంచరీ మిస్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ 50, జాక్‌క్రాలీ 48, ఓలిపోప్ 42 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్‌స్టార్క్ మూడు వికెట్లుతీస్తే ట్రావిస్‌హెడ్ హాజిల్‌వుడ్ చెరొక రెండు వికెట్లు తీసారు. పాట్ కమిన్స్, నాథన్‌లియోన్, కామెరాన్ గ్రీన్ తలోవికెట్ సాధించారు.

రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా లంచ్ విరామానికి ఆరు ఓవర్లలో వికెట్ నష్టపో కుండా 12 పరుగులుచేసింది. ఆసీస్‌ప్రధాన స్పిన్నర్ నాథన్ లియోన్ సేవలను కోల్పోయినా ట్రెవిస్ హెడ్‌సహా పేస్‌బౌలర్లు ఇంగ్లండ్‌ను ఆలౌట్‌చేయడంలో కీలకంగా వ్యవహరించారు. మూడోరోజు ఆటముగిసేసరికి ఆస్ట్రేలియా 176 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.




## విదేశీ ఆటగాళ్లకు పంజాబ్‌కింగ్స్ గుడ్‌బై

**మొహాలి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో పంజాబ్‌కింగ్‌స దారుణంగా విఫలం కావడంతో వచ్చే సీజన్‌కోసం ఇప్పటినుంచే ప్రక్షాళన ప్రారంభించింది. 14 మ్యాచ్‌లో ఆరుమాత్రమేగెలిచిన పంజాబ్ కనీసం ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటికి చేరింది. కెప్టెన్‌శిఖర్‌ధావన్ గాయంతో కొన్ని మ్యాచ్లకు దూరం కావడం స్టార్ బ్యాటర్ల వైఫల్యం పంజాబ్‌కింగ్స్‌ను దెబ్బతీసింది. 16 ఏళ్లుగా ఆడుతున్న పంజాబ్ ఒకే ఒక్కసారి ఫైనల్‌కు చేరింది. తర్వాతపేరు మార్చినా కొత్తకోచ్‌లను తెచ్చినా కెప్టెన్లను మార్చినా ఫలితం రాలేదు. రానున్న ఐపిఎల్ సీజన్‌కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నది. జట్టు వర్గాల కథనం ప్రకారం వచ్చేసీజన్ మినీ వేలంలో 18.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన శామ్‌కరన్‌ను వదులుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆతనితోపాటు నాథన్ ఎల్లిస్, మాథ్యూషార్ట్ వంటి విదేశీ ఆటగాళ్లను వదిలేయాలని చూస్తోంది. డిసెంబరులో ఐపిఎల్ 2024 మినీవేలం జరగనుండగా జట్టుకుభారంగా మారిన ఆటగాళ్లను పంజాబ్‌సిద్ధంచేసింది. భారీ ధరకు కొనుగోలుచేసిన శామ్‌కరన్ దారుణంగా విఫలం అయ్యాడు. ధావన్ స్థానంలో జట్టును నడిపించడంలోకూడా శామ్‌కరణ్ తడబడ్డాడు. మాథ్యూషార్ట్ ఆరుమ్యాచ్‌లకు 117 పరుగులేచేసి విఫలం కాగా నాథన్ ఎల్లిస్ 10 మ్యాచ్‌ల్లో 13 వికెట్లే తీసాడు. ఈ వైఫల్యం నేపథ్యంలో ఈ ముగ్గురు ఆటగాళ్లను వదులుకునేందుకు పంజాబ్‌సిద్ధం అవుతోంది.

## ఔను.. పది వేలమందితో శృంగారం నిజమే..!

### ఫ్రాన్స్ ఫుట్‌బాల్ ఆటగాడు బెంజమిన్ మెండీ



**పారిస్:** ఫ్రెంచ్ ఫుట్‌బాల్‌ప్లేయర్ బెంజమిన్ మెండీ కేసులో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 24 ఏళ్ల యువతిని సెయింట్ ఆడ్రూలోని తన మాన్షన్‌లోని లాకర్‌రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు రావడంతో మెండీని అదుపులోకితీసుకుని కేసునమోదుచేసారు. ఈకేసు అప్పటినుంచి పలుదఫాలుగా చెస్టర్‌టౌన్‌కోర్టులో విచారణకు వస్తూనే ఉంది. ఈకేసు విచారణలో బాధితురాలు బెంజమిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను రికార్డుచేసిన టేప్‌ను కోర్టుకు అందించింది. ఆ టేప్‌లో బెంజిమిన్ బాధితురాలితో ఇదేమీ కొత్తకాదు నేను పదివేలమంది మహిళలతో శృంగారంచేసానని చెప్పాడు. ఇదే విషయమై జడ్జి బెంజమిన్‌ను ప్రశ్నించాడు. బాధితురాలిపై లైంగికచర్య నిజమేనని, 29 ఏళ్ల మహిళ నాపై దాడిచేసేందుకు యత్నిస్తే ఆమెపై కూడా లైంగిక దాడిచేసానని అన్నాడు. తాను పదివేలమంది మహిళలతో శృంగారంచేసినట్లు మేజిస్ట్రేట్ ముందుకూడా అంగీకరించాడు. నిజానిజాలు తేల్చేందుకు ఆరుగురు మహిళలు, ఆరుగురు పురుషులతో ఏర్పాటయిన జ్యూరీని వీలైనంత సత్వరమే నివేదిక ఇవ్వాలని ఇవిచారణ జడ్జి ఆదేశించారు. 2017నుంచి 2019వరకూ ఫ్రాన్స్ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అంతేకాకుండా 2018లో ఫిఫా వరల్డ్‌కప్ గెలిచిన ఫ్రాన్స్ జట్టులో ఆతడు సభ్యుడిగా ఉన్నాడని అన్నాడు.

### ఆసియా ఛాంపియన్‌షిప్

## భారత్ కబడ్డీ జట్టుదే



**న్యూఢిల్లీ:** ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2023 టైటిల్‌ను భారత్ సాధించింది దక్షిణ కొరియాలోని బుసాన్ వేదికగా శుక్రవారం ఇరాన్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ 42-32 తేడాతో ఓడించింది. భారత్‌కు ఆసియా కప్ టైటిల్ రావడం ఇది ఎనిమిదోసారి. జూన్ 27న ప్రారంభం అయిన టోర్నీలో మూడురోజులపాటు ఆరుమ్యాచ్‌లు జరిగాయి. టాప్2లో నిలిచిన భారత్ ఇరాన్‌లు ఫైనల్‌లో పోటీపడ్డాయి.

భారత్ కెప్టెన్ పవన్ షెహ్రావత్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. ఇక ఈ మ్యాచ్ తొలి ఐదునిమిషాలు వెనకబడిన టీమిండియా తర్వాత సత్తాచూపించింది. పదోనిమిషంలో పవన్ ఇనాందార్ సక్సెస్‌ఫుల్‌రైడ్‌లతో మ్యాచ్‌భారత్‌వైపు మళ్లింది. అప్పటినుంచి టీమిండియా చెలరేగిపోయింది. ఫస్టాఫ్ ముగిసేసరికే భారత్ 23-11 ఆధిక్యంతో ఉంది. తర్వాత పోరు హోరాహోరీగా సాగింది. ఓదశలో పాయింట్లు 38-31కి చేరాయి. అయితే మళ్లీ భారత్ పుంజుకుని 43-32 తేడాతో మ్యాచ్‌ను కైవసంచేసుకుని ఆసియన్ ఛాంపియన్ షిప్ టైటిల్‌నుదక్కించుకుంది. ఇకభారత కబడ్డీ జట్టుకు తదుపరి ఆసియాగేమ్స్ కీలకంగా ఉంది. సెప్టెంబరు 23నుంచి చైనాలోని హాంగ్‌జవు వేదికగా ఆసియా గేమ్స్ స్పోర్ట్స్ ఈవెంట్ జరగనుంది.





## సొంతగడ్డపై సిరీస్‌కు విండీస్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** సొంతగడ్డపై టీమిండియాతో రెండుటెస్టుల సిరీస్‌కోసం ఆడే జట్టును క్రికెట్ వెస్టిండీస్‌బోర్డు ప్రకటించింది వెటరన్ బ్యాటర్ క్రెగ్ బ్రాత్‌వైట్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసిన విండీస్‌బోర్డు మొత్తంయువ ఆటగాళ్లకే అవకాశం కల్పించింది. జులై 9నాటికి తొలిటెస్టు జరిగే డొమినికాకు విండీస్‌జట్టు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం వెస్టిండీస్ ఐసిసి వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో ఆడుతుండటంతో సీనియర్ ఆటగాళ్లంతా ఈ టెస్ట్ సిరీస్‌కు దూరం అయ్యారు. జాసన్ హోల్డర్ అల్జారీ జోసెఫ్, కేల్ మేయర్స్ స్థానంలో కొత్త ఆటగాళ్లు కావెమ్ హోడ్గే, ఆలిక్ అతానాజ్, జైయిర్ మెక్ ఆలిస్టర్‌లు ఛాన్స్ అందుకున్నారు. అయితే వెస్టిండీస్‌పర్యటన ఏమాత్రం మేలుచేయదని, వ్యక్తిగత ప్రదర్శనలు, సెంచరీలుచేయడం మినహా ఈ పర్యటన ఎందుకూ పనికిరాదన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. సీనియర్లకు బదులు యువకులను పంపించి టీమిండియా వన్డేప్రపంచకప్‌పై ఫోకస్‌పెంచాలని సునీల్ గవాస్కర్ వంటివారు సూచించారు. కాగా వెస్టిండీస్ టీమ్‌లో కెప్టెన్‌గా క్రెగ్ బ్రాత్‌వైట్, ఆలిక్ అతానాజ్, బ్లాక్‌వుడ్, బోనెర్, టాగెనరైన్, చంద్రపాల్, రహ్‌కీమ్‌చంద్రపాల్, జాషువా సిల్వా, గాబ్రియల్, కావెమ్ హోడ్గే అకీమ్ జోర్డాన్, జైయర్, కిర్క్ మెకెన్జీ, మిండ్లే, ఆండర్సన్ ఫిలిప్ రీఫెర్ కీమర్‌రోచ్, జయదేవ్ సీల్స్ వారికన్ తదితరులు ఉంటారని వెల్లడించింది.

## పాక్ యువ స్నూకర్ ప్లేయర్ ఆత్మహత్య

**ఇస్లామాబాద్:** మానసిక ఒత్తిడికి లోనయిన పాకిస్తాన్ యువ స్నూకర్ ప్లేయర్ మజీద్ ఆలీ(28) ఆత్మహత్యచేసుకుని మృతిచెందాడు. పాక్‌లోని పంజాబ్‌లోని తన స్వస్థలం సాముంద్రిలో బలవన్మరణానికి పాల్పడినట్లు ఆతడి కుటుంబసభ్యులు వెల్లడించారు. ప్రొఫెషనల్ స్నూకర్‌గా మారినప్పటినుంచే ఆతడు మానసికంగా ఇబ్బంది పడ్డాడని మజీద్ ఆలీ సోదరుడు ఉమర్ తెలిపారు. ఆతడు ఇలాచేస్తాడని ఊహించలేదని మాకుటుంబానికి ఇదొక భయంకరమైన విషాదంగా చెప్పాడు.

# నేటి నుంచే అమల్లోకి కొత్త రూల్స్

**ముంబై, జూన్ 30:** జులై నెల మొదటి తారీఖు నుంచి అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ముందుగా ప్రతీ నెల మాదిరిగా దేశంలోని చమురు కంపెనీలు నెల ప్రారంభం రోజున ఎల్‌పిజిగ్యాస్ సిలిండర్ల ధరలను ప్రకటించనున్నాయి. గత నెలలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ల ధరను కంపెనీలు రూ.83.50 మేర తగ్గించగా, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పులు లేకుండా స్థిరంగా కొనసాగించాయి. అలాగే సిఎన్‌సి-పిఎన్‌జి ధరల్లో మార్పులు ఉండవచ్చని తెలుస్తోంది. జులై 2023లో బ్యాంకు సెలవుల జాబితాను ఇప్పటికే ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాల్లోని బ్యాంకులు మొత్తంగా 15 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. స్థానిక పండుగలకు అనుగుణంగా సెలవుల్లో కొన్ని మార్పులు ఉంటాయి. అందువల్ల బ్యాంకుకు సంబంధించి ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవడం మంచిది. ఈ నెలలో ముఖ్యంగా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల్సిన పని ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్. ఎందుకంటే ఇందుకోసం జులై 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఇప్పటి వరకు ఐటిఆర్ దాఖలు చేయకపోతే దానిని గడువులోగా పూర్తి చేయండి. విఫలమైన పక్షంలో పెనాల్టీతో పన్నును చెల్లించాల్సి ఉంటుంది. నేటి నుంచి దేశంలో నాణ్యతలేని పాదరక్షల తయారీ, విక్రయాలను కేంద్రప్రభుత్వం నిషేధించింది. ఈ క్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఒ) అమలు చేయాలని పాదరక్షల యూనిట్లను ప్రభుత్వం ఆదేశించింది. దీని కింద పాదరక్షల కంపెనీలకు క్యూసిఒ తప్పనిసరి చేయబడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా తాజా మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇకపై కంపెనీలు ఈ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చెప్పులు, బూట్లు వంటివి తయారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం 27 పాదరక్షల ఉత్పత్తులను క్యూసిఒ పరిధిలో ప్రవేశపెట్టారు.





## బాహుబలిగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు..

**ముంబై, జూన్ 30:** భారత దేశంలో దిగ్గజ బ్యాంకుగా కొనసాగుతున్న ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు. హెచ్‌డిఎఫ్‌సి-హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కలయికతో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద బ్యాంకుగా అవతరిస్తోంది. విలీనం పూర్తైన తర్వాత స్వదేశీ కంపెనీ మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని అత్యంత విలువైన బ్యాంకుల్లో ర్యాంక్‌ను పొందుతుంది. అమెరికా, చైనాలకు చెందిన బ్యాంకుల సరసన నిలిచి కొత్త చరిత్ర సృష్టించింది. 172 బిలియన్ డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌తో జెపి మోర్గాన్, కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా, బ్యాంకు ఆఫ్ అమెరికా తర్వాత నిలిచింది. హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్ప్‌ను తాజా చర్యతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ తనలో విలీనం చేసుకుంటోంది. ఇది అధికారికంగా జులై 1, 2023 అంటే నేటి నుంచే అమల్లోకి వస్తోంది. అంటే నేటి నుంచి రెండూ కలిపి ఒక్కటే కంపెనీగా కొనసాగను న్నాయి. రెండు కంపెనీలు కలిసిన తర్వాత ఏర్పడే కొత్త హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంటిటీకి దాదాపు కోటి 20 లక్షల మంది కస్టమర్లు ఉండనున్నారు. ఇది మొత్తం జర్మనీ జనాభా కంటే ఎక్కువని తెలుస్తోంది. దీంతో బ్రాంచ్





నెట్‌వర్క్ సంఖ్య 8,300కి, ఉద్యోగుల సంఖ్య 1,77,000 కంటే ఎక్కువకు చేరుకోనుంది. ప్రస్తుతం విలీనం వల్ల బ్యాంకు కస్టమర్ల సంఖ్య పెరగవచ్చని తెలుస్తోంది. ఈ కలయిక సమీప భవిష్యత్తులో బ్యాంకు స్టాక్ పెరుగుదలకు దారితీయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాబోయే నాలుగేళ్లలో శాఖలను రెట్టింపు చేయడం ద్వారా 18-20 శాతం వృద్ధిని సాధించాలని ప్రైవేట్ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్‌డిఎఫ్‌సి వంటి విజయవంతమైన ప్రైవేట్ బ్యాంకులు దేశంలో బ్యాంకుల జాతీయీకరణ వెనక తప్పును నిరూపించాయి. ప్రస్తుతం ప్రైవేటీకరణపై ప్రభుత్వం కాస్త నిదానంగా వ్యవహరిస్తోంది.

## మహారాష్ట్రలో 'గొగోరో' భారీ పెట్టుబడులు

**ముంబై, జూన్ 30:** మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ కంపెనీ 'గొగోరో' భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ ఒప్పందంలో భాగంగా బ్యాటరీ స్వాప్ స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు 'అల్ట్రా మెగా ప్రాజెక్ట్' ప్రారంభించనుంది. దీని కోసం దాదాపు 1.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలిసింది. అల్ట్రా మెగా ప్రాజెక్ట్‌లో భాగంగా కంపెనీ ఈ యేడాది చివరి నాటికి రాష్ట్రంలో ఓపెన్ అండ్ యాక్సెస్ చేయగల బ్యాటరీ మార్పిడి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. దీనికి మహారాష్ట్ర రాష్ట్ర మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది.





దేశంలో ఎలక్ట్రిక్ వాహన వినియోగంలో రాష్ట్రం అగ్రగామిగా కావాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీని ద్వారా దాదాపు 10వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా ఎలక్ట్రిక్ వెహికల్స్ రిమూవబుల్ బ్యాటరీ కలిగి ఉన్నాయి. కావున ఛార్జింగ్ సమయాన్ని ఆదా చేయడానికి స్వాపబుల్ స్మార్ట్ బ్యాటరీ స్టేషన్‌లు చాలా సహాయ పడతాయి. ఇది ఎలక్ట్రిక్ వాహన వినియోగాన్ని పెంచడంలో కూడా సహాయపడే అవకాశం ఉందని భావిస్తున్నాయి. తైవాన్‌లో మల్టిపుల్ వెహికల్ తయారీదారులకు మద్దతు ఇచ్చే ఓపెన్ బ్యాటరీ స్వాపింగ్ నెట్‌వర్క్‌ను గొగోరో విజయవంతంగా అమలుచేసింది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలిపి భారతదేశంలో కూడా తన ఉనికిని చాటుకోనుంది.

## ఆన్‌లైన్ షాపింగ్‌లో నంబర్ వన్ బెంగళూరు

**బెంగళూరు, జూన్ 30:** భారత్‌లో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య బాగా పెరిగింది. అయితే మన ఐటి హబ్ బెంగళూరు వాసులు దీనిలో ముందున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ఫ్లాట్‌ఫాం అమెజాన్‌లో అత్యధిక సమయం గడిపే నగరాల జాబితాలో బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఆన్‌లైన్ షాపింగ్‌లో సైబర్ మీడియా రీసెర్చ్ ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే బెంగళూరు వాసులే అమెజాన్‌లో అధిక సమయం వెచ్చిస్తున్నారని పేర్కొంది. ఈ నగర ప్రజలు సగటున వారానికి నాలుగు గంటల రెండు నిమిషాలు దీనికి కేటాయిస్తున్నారని తన పరిశోధన ద్వారా వెల్లడించింది. ఇక ద్వితీయ శ్రేణి నగరాల విషయానికి వస్తే గౌహతి, కోయంబత్తూర్, లఖ్‌నవు నగరవాసులు కూడా ఆన్‌లైన్ షాపింగ్‌కు అధిక సమయం వెచ్చిస్తున్నారు. వీరు సగటున రెండు గంటల 25 నిమిషాలు గడుపుతున్నారు. ఈ సమయంలో వారు తమ ఆదాయంలో 16శాతం వరకు ఇక్కడ ఖర్చు చేస్తున్నట్లు తేలింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, టాటా, రిలయన్స్ ఫ్లాట్‌ఫాంలు ఆన్‌లైన్ షాపింగ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇక ఎక్కువ సంఖ్యలో వినియోగదారులను పెంచు కోవడంలో అమెజాన్ ముందంజలో ఉన్న




ట్లు ఒక నివేదిక వెల్లడించింది. తర్వాత స్థానంలో ఫ్లిప్‌కార్ట్ నిలిచింది. మహిళా వ్యాపారవేత్తలతో

## వాణిజ్యం

సహా ఇతరులూ ఇ-కామర్స్ సైట్లు, యాప్స్‌లో యేడాదికి సుమారు 149 గంటలు వెచ్చిస్తున్నట్లు తెలిపింది. వీరిలో 29శాతం మంది ఆన్‌లైన్‌లో రూ.15వేల నుంచి 20వేల ధరల శ్రేణిలో స్మార్ట్‌ఫోన్‌లు కొనుగోలు చేస్తున్నారు. టైర్-2 నగరాల్లోని ప్రజలు గత ఆరు నెలల్లో సగటున రూ.20,100 ఆన్‌లైన్ షాపింగ్‌కే ఖర్చు చేస్తుంటే, టైర్-1 నగరాల్లోని కొనుగోలుదారులు రూ.21,700 ఖర్చు చేస్తున్నారు. ఇక ఉత్పత్తుల విషయానికి వస్తే, దుస్తులు, యాక్సెసరీస్‌ను ఎక్కువ మంది ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ మూడో స్థానంలో నిలిచాయి. ఇక ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో స్మార్ట్‌ఫోన్లు, హెడ్‌ఫోన్లు, స్మార్ట్ బ్యాండ్స్ ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. విద్యుత్తు ఉపకరణాలు ఎక్కువగా కొంటున్న నగరాల్లో నాగ్‌పూర్ మొదటి స్థానంలో ఉంది.

## ట్విట్టర్‌కు రూ.50 లక్షల జరిమానా

**బెంగళూరు, జూన్ 30:** కర్ణాటక హైకోర్టులో ట్విట్టర్ సంస్థకు షాక్ తగిలింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ట్విట్టర్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది.



కొన్ని ఖాతాలను నిలిపివేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ ట్విట్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ కొట్టివేసింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా సోషల్ మీడియా సంస్థ కోర్టును ఆశ్రయించిందని న్యాయమూర్తి కృష్ణ దీక్షిత్ అన్నారు. ఇందుకు ట్విట్టర్‌పై రూ.50 లక్షలు విధించారు. 45 రోజుల్లోగా కర్ణాటక లీగల్ సెల్ సర్వీసెస్‌కు ఈ మొత్తం చెల్లించాలని కోర్టు ట్విట్టర్‌ను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎటువంటి వివరణను ట్విట్టర్ సంస్థ ఇవ్వలేదని న్యాయమూర్తి దీక్షిత్ తెలిపారు. తన తీర్పులో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సమర్థించారు. ట్వీట్లను, అకౌంట్లను బ్లాక్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 ప్రకారం భారత పౌరులకు లభించే భావప్రకటనా స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను ఓ విదేశీ కంపెనీ అయిన ట్విట్టర్ క్లెయిమ్ చేయలేదని కోర్టు సూచించింది.

## సరికొత్త గరిష్టాలకు సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, జూన్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలమైన సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు ఇందుకు దోహదం చేశాయి. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ కూడా 19,200 పాయింట్ల మార్కుకు కాస్త దూరంలో ఉంది. ఉదయం 64,068.44 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి 803పాయింట్లు పుంజుకొని 64,718.56 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 216.95 పాయింట్లు పెరిగి 19,189.05 పాయింట్ల వద్ద నిలిచింది. ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు టాప్ గెయినర్లు గా నిలిచాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.04గా ఉంది. మెరుగైన అమెరికా డేటా వృద్ధి భయాలను తగ్గించింది. ఓ విధంగా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో ఆసియా మార్కెట్లు సహా దేశీయ మార్కెట్లు పుంజుకున్నాయి. చాలా రోజుల తర్వాత ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియా ఫోర్జ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ శుక్రవారంతో ముగిసింది. రూ.567 కోట్లు నిధులు సమీకరించే ఉద్దేశంతో జూన్ 26న సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చిన ఈ ఐపిఒకు అనూహ్య స్పందన వచ్చింది. 46 లక్షల షేర్లు అందుబాటులో ఉంచగా, ఏకంగా 95 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.